
బెంగాల్ ల్యాంప్స్
జి.ఎస్. పరశురామ్ & కో.,
హైదరాబాద్-4 A.P.

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 25 సంచిక 244 | విజయవాడ 21—12—75 ఆదివారం | 8 పేజీలు 25 పైసలు

704727

మీకో పుస్తకం ఉచితం!
ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో అందంగా ముద్రించబడిన జీవమార్గం అనే పుస్తకం మీరు ఉచితంగా కావాలనుకొంటే మీ చిరునామా మాకు తెల్పండి పోస్టు ఖర్చులు మేమే భరించి మీకా అందమైన పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము
ఫార్ కార్నర్స్. పోను బాక్స్ 315
విజయవాడ 2 -Far Corners

భారత్‌పై ప్రపంచ ప్రతీపశక్తుల కుట్రలు

మాస్కో, డిసెంబరు 20: భారత విధానం పటిష్టం చేస్తోంది. అందుకే

పురోగమనం పటిష్టమవుతున్న భారత్‌ను పక్కకు ఈడ్చేందుకు ప్రపంచ అభివృద్ధి నిరోధకులు యత్నిస్తున్నారని ప్రావ్దా విమర్శించింది.

పశ్చిమ దేశాల పత్రికలు, రేడియో, టెలివిజన్‌లు భారత వ్యతిరేక ప్రచారాన్ని అంతూ దరీలేకుండా సాగిస్తున్నాయి. ప్రాతిపదిక మార్పుల్ని అర్థంచేసుకోలేని అకారాన్ని కెత్తుతున్నారు అని ప్రావ్దా వ్యాఖ్యాత [illegible] నిన్న రాశారు.

భారతదేశంపై ఇలాంటిదాడులే పెకింగ్ నుండి కూడా వస్తున్నాయి. "భారతదేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించిన వెంటనే పెకింగ్ దిన పత్రిక జెన్మిన్ జిపావో భారత నాయకత్వంపై తీవ్రంగా దాడి చేసింది. ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అత్యవసర పరిస్థితి భారత రాజ్యాంగానికి పూర్తిగా అనుగుణమైనదన్న విషయాన్ని సామ్రాజ్యవాద ప్రచారకులు, మావోయిస్టు ప్రచారకులు జంటగా విస్మరించారు. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నట్లు పదే పదే చెప్తున్నారు.

అతి పెద్ద అలీన దేశమైన భారత్‌కు అంతర్జాతీయ వివాదాల వేదికలో గణనీయమైన స్థానం ఉంది ప్రగతిశీల ధోరణులను భారతదేశం తాను ఎంచుకున్న మార్గంలో పయనించకుండా పక్కకు లాగేందుకు ప్రపంచ అభివృద్ధి నిరోధకులు యత్నిస్తున్నారు" అని విమర్శించారు.

లారీ ప్రమాదంలో ఇద్దరు మృతి

హైదరాబాద్, డిసెంబరు 19: తూర్పుగోదావరిజిల్లాలోని జిల్లకల్వవద్ద ఒక లారీ ప్రమాదవశాత్తు కాల్వలోకి దూకిన ప్రమాదంలో ఇద్దరు మరణించారు.

ఈదుర్ఘటన గతమంగళవారం జరిగింది.

"బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఇప్పుడు సైనికులు లేకపోవచ్చు"

భుట్టో ప్రకటన

కొలంబో, డిసెంబరు 19: బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఇప్పుడు సైనిక కేంద్రీకరణ వుండకపోవచ్చునని పాక్ ప్రధాని భుట్టో నేడు చెప్పారు.

"ఒక సమయంలో సైనిక కేంద్రీకరణ జరిగివుండవచ్చును. ఆ పద్ధతిలో ఇప్పుడు అక్కడ సైన్యాలు వుండకపోవచ్చును. తర్వాత జరిగిన పరిణామాల కారణంగా ఆ మార్పు జరిగి వుండవచ్చును" అని భుట్టో పత్రికా గోష్ఠిలో ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

తరువాత జరిగిన పరిణామాలు అంటే ఏమిటో భుట్టో వివరించలేదు.

పోర్చుగల్ వామపక్ష సైనికాధిపతుల హోదాల తగ్గింపు

లిస్బన్, డిసెంబరు 20: పోర్చుగల్ సైన్యంలో వామపక్షాల ప్రతినిధులుగా నిలిచిన కీలకమైన ఇద్దరు సైన్యాధిపతుల హోదాలను సర్కారు తగ్గించిన విషయం వెల్లడయింది.

రద్దుచేయబడిన భద్రతా దళాల (కాప్‌కాన్) అధిపతి ఒటెలో సరైవా కార్వాలో మేజర్ పదవికి తగ్గించారు. సైన్యానికి జనరల్‌గా ప్రమోట్ కావలసిన కార్లోస్ ఫాబియో పదవిని లెఫ్టినెంట్ కల్నల్ స్థాయికి కుదించారు.

లిస్బన్‌లో నవంబరు మాసాంతం కల్లోలిత ఘటనల అనంతరం 27వ తేదీన విప్లవ మండలి చేసిన తీర్మానంలో ఈ నిర్ణయాలున్నాయి. తీర్మానం నిన్న విడుదల చేయబడింది.

గోదావరి ఒప్పందంపట్ల ముఖ్యమంత్రి సంతృప్తి

హైదరాబాద్, డిసెంబరు 20: గోదావరిజలాల పంపిణీపై నిన్న ఐదుగురు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కుదిరిన ఒప్పందం పట్ల ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సంతృప్తిని వెల్లడించారు.

ఢిల్లీనుండి తిరిగివచ్చిన అనంతరం నేడు విలేకరులతో మాట్లాడుతూ ఈ ఒప్పందం ప్రకారం ఆయా రాష్ట్రాలకు కేటాయించిన జలాలను వినియోగించుకునేందుకు 20 లేక అంతకంటె ఎక్కువ సంవత్సరాలు పడుతుందని చెప్పారు. తమ వాటాను వినియోగించుకోవడానికి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా ఆంధ్రప్రదేశ్‌లలో ప్రాజెక్టుల నిర్మాణానికి రు. 8 వేల కోట్లు ఖర్చుచేయవలసి వుంటుందని చెప్పారు.

తొలిగా అయిదురాష్ట్రాల ప్రతినిధులు ఒప్పందాన్ని గోదావరిజలాల ట్రిబ్యునల్ ముందు వుంచుతారని చెప్పారు.

కృష్ణాజలాల వివాదానికి సంబంధించి ట్రిబ్యునల్ ఇప్పటికే తన అవార్డును ప్రకటించిందని కొన్ని అంశాలపై రాష్ట్రాలు వివరణలు కోరాయని అన్నారు. రాష్ట్రాలు కోరిన వివరణలపై ట్రిబ్యునల్ ఇచ్చే జనవరి నాటికి తన అభిప్రాయాలను తెలియచేయగలదని అన్నారు.

రాష్ట్ర గవర్నర్ నియామకంపై నిర్ణయం జరుగలేదు

రాష్ట్రానికి గవర్నరును నియమించే విషయంపై ఇంకా నిర్ణయం జరుగలేదని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర గవర్నరుగా శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఎప్పుడు రానున్నారని విలేకరులు ప్రశ్నించగా ఆయన పై విధంగా తెలిపారు.

రామగుండంలో సబ్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్

హైదరాబాద్, డిసెంబరు 20: అదిలాబాద్ జిల్లాలోని రామగుండంలో ఒక సబ్ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిఆఫీసు అతిత్వరలోనే ప్రారంభించబడుతున్నట్లు కార్మికమంత్రి శ్రీ అంజయ్య తెలిపారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక యూనివర్శిటీ స్నాతకోత్సవం వాయిదా

హైదరాబాద్, డిసెంబరు 20: 1976 జనవరి 12న జరగాల్సి వున్న జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక యూనివర్శిటీ రెండవ స్నాతకోత్సవం తిరిగి వాయిదా పడింది.

సవరించబడిన తేదీ త్వరలో ప్రకటించబడుతుందని పత్రికా ప్రకటన తెలుపుతోంది.

చావన్ పునరాగమనం

బొంబాయి, డిసెంబరు 20: పారిస్ అంతర్జాతీయ ఆర్థిక సహకార మహాసభలో పాల్గొన్న విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చావన్ నేటి మధ్యాహ్నం బొంబాయి చేరుకున్నారు.

మహారాష్ట్ర ఆర్థికశాఖమంత్రి శ్రీ ఎం. డి. చౌదరి ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం పలికారు. శ్రీ చావన్ బొంబాయిలో రెండురోజులపాటు ఉంటారు.

బ్యాంకులను మోసగించి 5 లక్షలు కాజేసిన ఆగంతకుడు : విజయనగరంలో

(విశాలాంధ్ర విలేకరి)

విజయనగరం, డిసెంబరు 20: విజయనగరంలోని నాలుగు బ్యాంకులలో ఒక వ్యక్తి తప్పుడు డ్రాఫ్టులు చూపించి దాదాపు రు. 5.30 లక్షలు గత నెల కాజేశాడు.

ఇక్కడి ఆంధ్రా, సిండికేట్, ఇండియన్, కెనరా బ్యాంకులతో విజయనగరం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు ఎకౌంట్లున్నాయి. అనకాపల్లిలోని ఈ బ్యాంకు బ్రాంచినుండి వచ్చినట్లు డ్రాఫ్టులలో సూచించబడింది. అందుచేత పై నాలుగు బ్యాంకుల బ్రాంచిలు యీ డ్రాఫ్టులను స్వీకరించి డబ్బిచ్చాయి.

ఈ నెల విజయనగరం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌కు ఈ నాలుగు బ్యాంకులూ యీ నెల జమాఖర్చుల ప్రకటనలు సమర్పించడంతో మోసం బయటపడింది.

వెంటనే విషయాన్ని నంబరు టు పోలీసు స్టేషన్‌కు రిపోర్టు చేశారు. సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బాలక్రిష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థికరంగంలో 'పెద్ద ముందంజ'కు అవకాశం

రాష్ట్రపతి ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 20: "ఆర్థికరంగంలో పెద్ద ముందంజ"కు భౌతిక పరిస్థితులు ఎంతో అనుకూలంగా ఉన్నాయని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడిక్కడ అన్నారు.

"ద్రవ్యోల్బణంపై జయప్రదమైన పోరాటం వ్యవసాయ రంగంలో ఆశావహమైన సూచనలు, ఉచితమైన ఆర్థిక క్రమశిక్షణ ఉండాలని సర్వత్రా గుర్తింపు వచ్చాయి. వీటన్నిటినీ చూస్తే దేశం ఇప్పుడు సత్వర సామాజికార్థిక పురోగమన ప్రాంగణంలో ఉందని నాకు అనిపిస్తోంది" అన్నారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ అండ్ ఫైనాన్స్‌నీకి 34వవార్షికోత్సవసందర్భంగా 20 అంశాల కార్యక్రమంపై సెమినార్‌ను ఆయన ప్రారంభోత్సవం చేశారు.

మొత్తంమీదచూస్తే ఈ ఏడాది జాతీయాదాయం 5 నుండి 6 శాతం పెరగల్సి ఉంది దీంతోపాటు వార్షిక అభివృద్ధి రేటు 5.5 శాతం అయ్యేందుకు కృషి సాగించాలి. గత నాలుగేళ్ళ కంటె త్వరితగతిని వ్యవసాయ రంగం పురోగమించటం సాధ్యమే. దిగుమతుల ధరలు పెరిగిన దృష్ట్యా ఎగుమతుల ఆదాయాన్ని మనం పెంచుకోవాలి. అని రాష్ట్రపతి అన్నారు.

1,87,735 గ్రాముల బంగారం ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20: నవంబరునెలలో భారత్ గోల్డ్‌మైన్స్ లిమిటెడ్ 1,87,735 గ్రాముల బంగారాన్ని ఉత్పత్తిచేసింది. ఈనెలలో ఉత్పత్తి లక్ష్యం పెట్టుకొన్న 1 52 103 గ్రాములకు మించి 35, 68 గ్రాములు అదనంగా ఉత్పత్తి చేసింది.

ఎక్కువ టన్నుల మిశ్రమలోహాన్ని మరపట్టడంవల్ల ఇది సాధ్యపడింది.

దేవరకొండ, తణుకు తాలూకాల్లో సైకిల్ ర్యాలీ

తణుకు, డిసెంబరు 20: భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భముగా, 'తణుకు తాలూకా యువజన సమాఖ్య' ఆధ్వర్యాన 25 మంది దళంతో తాలూకా వ్యాప్తంగా సైకిల్ ర్యాలీ ఈనెల 17 నుండి 18 వరకు రెండు రోజులపాటు నిర్వహించబడినది. 17వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు తణుకునుండి బయలుదేరిన యీ 'సైకిల్ ర్యాలీ దళం' వేల్పూరు మీదుగా 'అత్తిలి' సెంటరు, వరిగేడు మీదుగా 'దువ్వ' సెంటర్లు కలుపుకొంటూ, "తేతలి" మీదుగా రాత్రి 8-30 గం॥లకు వేలివెన్ను చేరుకొనగా పార్టీ శాఖ కార్యదర్శి, శ్రీ వాకలపూడి రాఘవులుగారి యింట్లో భోజన సౌకర్యాలు చేయబడినవి.

18వ తేదీ ఉ॥ 8 గం॥లకు వేలివెన్నులో బయలుదేరిన "సైకిల్ దళం" కాకరు, [illegible], పెరవలి మీదుగా మార్టేరు, [illegible] సెంటర్లు కలుపుకొంటూ రాత్రి 8-0 గం॥లకు ఇరగవరంమీదుగా తణుకు చేరుకున్నది. మార్టేరు పార్టీ శాఖ చే

(మిగతా 2 వ పేజీలో]

దేవరకొండ తాలూకాలో

దేవరకొండ డిసెంబర్ 20: దేవరకొండ తాలూకా యువజన, విద్యార్థి సమాఖ్యల నాయకత్వాన వంద మంది యువకులు పార్టీ స్వర్ణోత్సవం సందర్భంగా 140 గ్రామాలలో ప్రచారోద్యమాన్ని కొనసాగించడానికి నేడిక్కడనుండి మూడు దళాలుగా బయలుదేరారు.

దేవరకొండ సమితి ప్రాంతంలో ప్రచారానికి బయలుదేరిన 30 మందిగల దళానికి తాలూకా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి. శేఖరరెడ్డి, దేవరకొండ ప్రాంతానికి బయలుదేరిన 30 మంది దళానికి యువజన నాయకులు శ్రీ టి. వెంకటరెడ్డి శ్రీ పి. గోవర్ధన్ నాయకత్వం వహిస్తున్నారు.

ఈ రెండు దళాల సభ్యులు సైకిళ్ళపై బయలుదేరారు. శాసన సభ్యులు శ్రీ బి. రామశర్మ సైకిల్ ప్రదర్శనల దళాల నుద్దేశించి ప్రారంభోపన్యాసం చేశారు.

చింతపల్లి ప్రాంతంలో ప్రచారానికి పాదయాత్రతో బయల్దేరిన 40 మందిగల దళానికి తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పి. లక్ష్మారెడ్డి నాయకత్వం వహించారు.

పడమటి గౌరారం నుండి ప్రారంభమైన ఈ దళాన్ని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. నారాయణరావు ప్రారంభించారు.

ఈ దళాలన్నీ తాలూకా మూడు ప్రాంతాలలో పర్యటించి 24వ తేదీ దేవరకొండకు చేరుకుంటాయి.

అలియాబాద్‌లో బహిరంగసభ

హైదరాబాద్, డిసెంబరు 20: పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రచారానికి నిన్నరాత్రి అలియాబాదులో నగర కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది.

అలియాబాద్ పార్టీ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర, కార్యవర్గ సభ్యులు శ్రీ జె. ప్రతాపరెడ్డి, నగర యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎన్. వెంకటేశ్వరులు ప్రసంగించారు.

నగరపార్టీ, స్వర్ణోత్సవాల సందర్భంగా 20 బహిరంగసభలు జరపాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ సభ జరిగింది.

ప్రజా నాట్యమండలి బృందం పాటలతో సభ ముగిసింది.

కమ్యూనిస్టు నాయకుల స్వర్ణోత్సవాల కార్యక్రమం

హైదరాబాదు డిసెంబర్ 20: భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఈ నెల 21 నుండి 28వ తేదీ వరకు వివిధ కేంద్రాల్లో కమ్యూనిస్టు నాయకుల పర్యటన వివరాలిలా వున్నాయి.

శ్రీ ఇంద్రజిత్ గుప్తా 25 భువనగిరి, 26 హైదరాబాద్.

శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ 24 దేవరకొండ, 26 హైదరాబాద్.

శ్రీ రావి నారాయణరెడ్డి: 25 భువనగిరి, 26 హైదరాబాద్.

శ్రీ కె. ఎల్. మహేంద్ర: 24 సిర్‌పూర్ కాగజ్‌నగర్, 25 నాగర్ కర్నూల్.

శ్రీ గిరిప్రసాద్ (20 మధిర 21 ఖమ్మం. 23 తాడేపల్లిగూడెం 25 పాల్వంచ, 26 ఇల్లెందు.

శ్రీ వై. వి. కృష్ణారావు 23న కృష్ణా జిల్లాలో పర్యటిస్తారు 25 భీమవరం, 26 రాజమండ్రి

శ్రీ ఎం. వి. విన్, కపర్ది 23 తాడేపల్లి గూడెం, 24 చింతలపూడి 23 ఏలూరు.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ 21 గుజ్జనగూర్ల (గుంటూరు) 22 మంగళగిరి, 2 నూతక్కి, 26 విజయవాడ.

శ్రీ గుజ్జుల యలమందారెడ్డి 21 సింగరాయకొండ (ప్రకాశంజిల్లా, 22 పోలవరం (ప॥గో॥జిల్లా) 23 ఇబ్రహీంపట్నం (కృష్ణా జిల్లా) 24 మార్కాపురం. 25 కొనకనమిట్ల మునగపాడు, [illegible], మర్రిపూడి చినారికట్ల, పెదారికట్ల 26 ఒంగోలు, 27 కనిగిరి 2 పొదిలి, 28 దర్శి.

శ్రీ దాసరి నాగభూషణరావు 21 [illegible]. 22 తెనాలి 23 నర్సాపురం, 24 గుడివాడ, 25 జగ్గయ్యపేట (నందిగామ తాలూకా) 25 గుంటూరు.

శ్రీ వంకా సత్యనారాయణ: 23 తణుకు, 24 కొవ్వూరు, 25 ఏలూరు

అర్జెంటైనాలో సైనిక పితూరీదార్ల కుట్ర భగ్నం

ప్రభుత్వాన్ని కూలదోసేందుకు సైన్యాధిపతి నిరాకరణ

బ్యూనస్ఎయిర్స్ డిసెంబర్ 20: అర్జెంటైనా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు సైన్యాధిపతి నిరాకరించడంతో వైమానిక దళాధికారుల కుట్ర భగ్నమయింది.

అధ్యక్ష పదవినుండి శ్రీమతి ఇజబెల్ పెరాన్‌ను తొలగించి సైనిక ప్రభుత్వం ఏర్పరచి తామే అధ్యక్షుడుగా ఉండాలని పితూరీదారు చేసిన విజ్ఞప్తిని జార్జి రఫాయెల్ విడెలా నిరాకరించారు.

ఆయన గురువారం కారకాస్ (వెనిజులా)లో ఉన్నప్పుడు ఇక్కడి విమానాశ్రయంలో విమానదళ కమాండర్ హెక్టర్ ఫాటియోను అధీనంలో ఉంచి ఏడు గంటల తర్వాత వదిలారు. ఫాటియోను తొలగించాలన్నది వారి డిమాండ్.

తిరుగుబాటు సైనికాధిపతి నిరాకరించిన తర్వాతకూడా పితూరీదారు చేజిక్కించుకున్న విమానాలు ప్రభుత్వ భవనంపై ఎగిరాయి. నగర మధ్యలో నూ, వైమానిక దళ కేంద్ర కార్యాలయం పైనా విమానాలు తిరిగాయి. ప్రభుత్వాన్ని పడదోయటం తిరుగులేని నిర్ణయమని పితూరీదార్ల ముఠా ప్రకటించింది. నిన్నటికి వీరిచేతిలో మూడు గారిసనీలున్నాయని రాయిటర్ కథనం.

కమాండర్ ఫాటియోను ప్రభుత్వం తొలగించిన తర్వాత 'అనిశ్చితదినం' అంతమయింది అని దేశీయాంగమంత్రి రొబ్లెడో దేశప్రజల నుద్దేశించి ఒక రేడియో ప్రసంగంలో చెప్పారు.

శ్రీమతి పెరాన్‌పై ఒత్తిడి

బ్యూనస్ఎయిర్స్, డిసెంబరు 20: అర్జెంటైనా అధ్యక్షులు శ్రీమతి ఇజబెల్ పెరాన్ గద్దెదిగాలన్న ఒత్తిడి పెరుగుతుందని అమెరికా వార్తాసంస్థ ఎ. పి. కథనం.

అధ్యక్షపదవిని వదలకపోతే విమానదళంలో పితూరీ విస్తరిస్తుందని త్రివిధ దళాధిపతులు ఆమెకు చెప్పినట్లు ఒక వార్త. అయితే దీనికి ధృవీకరణలేదు.

సైన్యాధిపతి విడెలా అధికారాన్ని చేపట్టాలని పితూరీదార్లు డిమాండ్ చేస్తూనే ఉన్నారు అయితే పితూరీలు చేసేందుకు నిరాకరిస్తూ దేశంలోని సైనిక దళాలకు విడెలా ఒక కేబుల్ పంపారు. సంక్షోభాన్ని నివారించేందుకు "రాజ్యాంగ యుతమయిన సంస్థల సత్వరమే దేశభక్తి యుతమయిన సమాధానాలు" కావాలని త్రివిధ దళాధిపతులు కోరుతున్నట్లు చెప్పారు.

జాతీయ బ్యాంకుల మధ్య సహకారం అవసరం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 20: ప్రభుత్వరంగ బ్యాంకులమధ్య పరస్పర సహకారం, కార్యకలాపాలమధ్య సమన్వయం వుండాలని అప్పుడే ప్రజలకు ఇతోధికంగా సేవచేయగలుగుతాయని అఖిలభారత బ్యాంకు అధికారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యల్. వి. సుబ్రహ్మణ్యం అన్నారు.

నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లావాదేవీ ఒకటో రెండు బ్యాంకులకు మాత్రమే గుత్తాధికారం యివ్వడంవల్ల ఆ బ్యాంకుల మధ్య పోటీ [illegible] అనవసరమైన కాలహరణం జరుగుతున్నదని చెప్పారు.

బ్యాంకులలోవున్న ట్రేడ్ యూనియన్లు, నిర్మాణ పటిమగల ప్రజాసంఘాలు, వారి ప్రతినిధులు చర్చలు జరుపుతూ నిర్వహించినట్లయితే ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలు నిర్మాణాత్మకంగా చర్చించి పరిష్కరించుకోవటం సాధ్యమౌతుందని ఆయనన్నారు.

ప్రజలకు మరింత సేవచేసే విధంగా ఎలాంటి సూచనలు వచ్చినా, నిర్ణయాలు చేసినా వాటిని సంపూర్తిగా అమలుజరపడానికి తమ సంఘం ముందుకొచ్చి సహకరించగలదని ఆయన చెప్పారు.

చేనేత వస్త్రాలపై 20 శాతం రిబేటు: జనవరి 31 వరకు అమలు: ముఖ్యమంత్రి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, డిసెంబరు 20: చేనేత వస్త్రాలపై యీ రోజునుండి జనవరి 31వ తేదీవరకు 20 శాతం ప్రత్యేక రిబేటు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి నేడిక్కడ ప్రకటించారు.

ముఖ్యమంత్రి ఢిల్లీనుండి తిరిగివచ్చిన తరువాత యీ రోజు సచివాలయంలో మాట్లాడుతూ పై విషయం వెల్లడించారు.

కేంద్రప్రభుత్వం ప్రత్యేక రిబేటుకింద 10 శాతం ప్రకటించిన మొత్తానికి రాష్ట్ర ప్రభుత్వం మరో 10 శాతం ప్రకటించిందని శ్రీ వెంగళరావు తెలిపారు.

ఇప్పటికి రాష్ట్రంలో మొత్తం రు. 6 కోట్ల విలువగల చేనేత వస్త్రాల నిల్వలు వున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో రు. 2 లక్షలు కేంద్ర ప్రభుత్వం, రు 2 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం రిబేటు క్రింద భరించుకోవలసి వస్తుందని చెప్పారు.

వినిమయదారునికి సహాయపడేవుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక రిబేటును ప్రకటించిందని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ ప్రత్యేక రిబేటు సౌకర్యం వినిమోగదారునికి అందకుండా దగాచేసే సొసైటీలపై ప్రభుత్వం శిక్షణా విధించడానికి చర్య తీసుకుంటుందని శ్రీ వెంగళరావు హెచ్చరించారు.

వినిమయదారులంతా ఈ సదవకాశాన్ని వుపయోగించుకోవలసిందిగా హైకోప్యాటిక్స్ ఛైర్మన్ శ్రీ శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. ప్రకటించిన ప్రత్యేక రిబేటువల్ల చేనేత వస్త్రాలు వుత్పత్తి రేటుకే లభ్యమవుతాయని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ బెల్లం-చెఱకు ఉత్పత్తిదారుల మహాసభ,
మంగళగిరి — గుంటూరు జిల్లా
ది 22-12-75 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు
కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి ఆవరణలో
ఆర్థిక శాఖ మంత్రి
గౌ॥ శ్రీ పిడతల రంగారెడ్డిగారు
మహాసభను ప్రారంభించెదరు. ఇట్లు
వేలాదిగా రైతులు పాల్గొన ప్రార్థన. ఆహ్వాన సంఘం.

సోవియట్ చలనచిత్రోత్సవ వారోత్సవం
నెల్లూరు - అనితా థియేటర్‌లో
డిసెంబరు 20 నుండి 26 వరకు
రోజుకో చిత్రం! రోజూ 3 ఆటలు
★
21—12—75 ఆదివారం 4 ఆటలు — ది గ్రేట్ బాటిల్ [కలర్]
22—12—75 సోమవారం 3 ఆటలు — ఎట్ డాన్ ఇట్స్ క్వయిట్ హియర్ [కలర్]
23—12—75 మంగళవారం 3 ఆటలు — క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్
24—12—75 బుధవారం 3 ఆటలు — సి ఇన్ ఫ్లేమ్స్ [కలర్]
25—12—75 గురువారం క్రిస్టమస్ 4 ఆటలు — లిబరేషన్ [కలర్]
26—12—75 శుక్రవారం 3 ఆటలు — ఫార్ ఇన్ ది వెస్ట్

విశాలాంధ్ర కార్యాలయంలో
భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవసభ
భారత కమ్యూనిస్టుపార్టీ 50 వ వార్షికోత్సవ సందర్భంగా చంద్రం బిల్డింగ్స్ (విశాలాంధ్ర) ఆవరణలో 21—12—75 ఆదివారం
ఉదయం 9 గంటలకు స్వర్ణోత్సవ సభ జరుగుతుంది.
ఉపన్యాసకులు: శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ
(ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి)
శ్రీ వై. వి. కృష్ణారావు (విశాలాంధ్ర పత్రికా సమితి అధ్యక్షులు)
శ్రీ దాసరి నాగభూషణరావు
(ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు)
ఈ స్వర్ణోత్సవ సభల సందర్భంగా విశాలాంధ్ర సంస్థలలో దీర్ఘకాలం సేవ చేసినవారికి, మృతవీరుల కుటుంబాలకు సన్మానం జరుగును


క్రిస్టమస్ కానుక!
ఇంతగొప్పగా మరొకరు కాదు తిరిగి శివాజీగణేశన్ నటించమన్నా నటించలేడు! నిజమా? చూడండి!
డిశంబర్ 25 విడుదల! ఉదయంఆటతో
పెద్దమనిషి
నిర్మాత MA రెడ్డి శ్రీశైలిఫిలింస్



విశాలాంధ్ర

1975 డిసెంబరు 21 ఆదివారం

గోదావరి జలాల వినియోగంపై అంతర్రాష్ట్రీయ ఒప్పందం ఖరారు

చిరకాలంగా గోదావరి నదీ జలాల వినియోగంపై నానుతూ వచ్చిన వివాదం శుక్రవారంనాడు ఢిల్లీలో ఖరారైన ఒప్పందంతో ఎట్టకేలకు పరస్పర ప్రయోజనకరంగా పరిష్కారమైంది.

గత రెండు, మూడు నెలలుగా ఈ వివాదానికి సంబంధించి ఆసక్తిగల వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు విడివిడిగా జరిపిన సంప్రదింపులు, కుదిరిన ఒప్పందాలు, అవి సృష్టించిన సుహృద్భావ వాతావరణం చివరికి మొన్నటి అంతర్రాష్ట్రీయ ఒప్పందానికి ప్రాతిపదికను సిద్ధం చేశాయి. ఇందుకు ఢిల్లీ ఒప్పందంపై సంతకాలు చేసిన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు అభినందనీయులు.

ప్రకృతి వరప్రసాదంగా ఆయా రాష్ట్రాల అభివృద్ధికి వినియోగపడవలసిన నదీ జలాలు ఎడతెరిపి లేని వివాదాల మూలంగా ఎవరికీ ఉపయోగపడకుండా వృధాపోయాయి. చర్చలు, తాత్కాలిక ఒప్పందాలు, తిరిగి కొత్త సమస్యలు, ట్రిబ్యునళ్ళు, వాటి తీర్పులు, అందుపై వివరణలు, సవరణలు-యిలా ఈ వివాదాలు రావణాసురిడి కాష్టంలా రాజుకొంటూ అనవసరమూ, పరస్పర నష్టదాయకమూనైన ఆందోళనలకు, ఉద్రిక్తతలకు కారణంగా వుంటూ వచ్చాయి. ఈ పరిస్థితివల్ల బాగుపడి బావుకొన్నవారూ లేరు. గోదావరి, కృష్ణా, నర్మదా, కావేరీ జలాల వినియోగంపై చెలరేగిన వివాదాలే దీనికి నిదర్శనం.

ఈ బాధాకరమైన అనుభవం పూర్వరంగంలో తమలో తాము చర్చించుకొని పరస్పర లాభదాయకంగా వుండే పద్ధతిని అంగీకారానికి రావడం మార్గదర్శకమైన పరిష్కారం అనడంలో సందేహంలేదు. అందుకే గోదావరి జలాలపై కుదిరిన ఒప్పందాన్ని "చారిత్రాత్మక"మైన ఘటనగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం పేర్కొనడం అత్యుక్తి కాదు.

గోదావరి జలాలపై మహారాష్ట్రతో కుదిరిన ఒప్పందం వల్ల పూర్వపు ఉమ్మడి హైదరాబాద్ రాష్ట్రంలోని భాగమైన ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా జిల్లాల్లో పోచంపాడు ప్రాజెక్టుద్వారా యిదివరకుద్దేశించిన దానికంటే అదనంగా యిరిగేషన్ సౌకర్యాల కల్పనకు అవకాశాలేర్పడ్డాయి. కొద్దిపాటి అదనపువ్యయంతో పోచంపాడు నీటిని వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు అందచేయవచ్చు. అలాగే శ్రీకాకుళంలో ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలకు నాగావళి జలాలు లభింప చేసేందుకు అవకాశం వుంటుంది. రాజధానిలో మంచినీటి అవసరాలకు, నిజాంసాగర్‌లో పూడిక సమస్యను నివారించడానికి సింగూర్ వద్ద రిజర్వాయర్ నిర్మాణానికి కర్నాటకతో జరిగిన ఒప్పందంలో ఏర్పాటు పొందుపరచబడింది.

వివిధ రాష్ట్రాలతో కుదిరిన ఈ ఒప్పందం వల్ల మన రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలను సవివరంగా ప్రజలకు తెలియచెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం ప్రకటించడం అవసరం. అప్పుడే యితరేతర ఉద్దేశాలతో ఈ సమస్యపై అపోహలు కల్పించేవారి ఆట కట్టించడం సుసాధ్యం.

ఈ ఒప్పందంవల్ల కొత్త ప్రాజెక్టులను చేబట్టడానికి ఏర్పడిన అవకాశాలను సాధ్యమైనంత త్వరగా అభివృద్ధి ప్రయోజనాలకుపయోగపడేట్లు కార్యక్రమం అమలుజరపడం తక్షణ కర్తవ్యం. దీనికి కావలసిన ఆర్థిక వనరులను సమీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర కృషి చేయాలి. ఈ బృహత్కార్యం కేవలం అంతరంగిక వనరుల సేకరణవల్లనే జరిగేది కాదు. ఈ విషయంలో కేంద్రంనుండి అదనపు ప్రత్యేక సహాయానికై ప్రయత్నాలు చేయాలి. ఇరిగేషన్, విద్యుత్ పథకాల నిర్మాణంలో మన గతానుభవాన్నిబట్టి తిరిగి నిధుల కొరత అవరోధంగా తయారవక ముందే జాగ్రత్త వహించడం శ్రేయస్కరం.

రాజధాని సమీపంలో మరొక మనోజ్ఞమైన యాత్రా కేంద్రం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 18

రాజధాని శివార్లలో సికింద్రాబాదుకు ఎనిమిది మైళ్ళ దూరంలో కరీంనగర్‌కు వెళ్ళే ప్రధాన రహదారి మార్గంలో షామీర్‌పేట ప్రక్కనేవుంది జవహర్ సరస్సు. దాదాపు మూడున్నర కిలోమీటర్ల విస్తీర్ణంలో నెలకొన్న ఈ సరస్సు కేంద్రంగా విశ్రాంతి దినాలలో విహార యాత్రాస్థలంగా అభివృద్ధి పరచడానికి ఈరోజు ఆ కేంద్రం సమీపంలో చెట్ల క్రింద ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.

సరస్సు పక్కగా సాగిపోయే హైవే [illegible] దగ్గరగా నిలబడి రోడ్డుకు రెండో ఎక్కువలోయలు ఎత్తువలాలు చిన్న గుట్టలు మధ్యలో సరస్సు నుండి కాల్వగా చీలి సాగిపోతున్న నీరు ఒక మనోహరమైన సహజ వాతావరణం అక్కడే ఏర్పడి వుంది. చెరువుకు అటుపక్క 40 ఎకరాలు ఇటు పక్క వేల ఎకరాలు ఫారెస్టు భూములు చక్కగా అల్లుకొని దూరంగా కనబడుతున్నాయి. చెరువుచుట్టూరా చిన్న పెద్ద నల్లరాళ్ళ గుట్టలు ఒక విశిష్టమైన అందాన్ని సంతరించి పెట్టాయి.

ఇక్కడ విహారయాత్ర కేంద్రాన్ని చిన్నస్థాయిలో అభివృద్ధిపరచడానికి దాదాపు 10 సంవత్సరాలక్రితం ఒక ప్రయత్నం జరిగింది. కొద్దిగా చెట్లు, చేపలు పెంచారుగాని అది పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది.

సికింద్రాబాద్‌లో సైనికులు హెచ్చుగా వుండే ప్రాంతానికి ఈ స్థలం సమీపంలోనే వుంది కాబట్టి అక్కడేమి వసతులు లేకపోయినా అనేకులు ఇక్కడికి వచ్చి అక్కడ సెలవురోజుల సమయం గడుపుతున్నారు వన భోజనాలలాంటివి జరుపుకొంటున్నారు.

షమీర్‌పేట సరస్సుకు సమీపంలో పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షన్ బంగళా ఆవరణలో చెట్ల క్రింద సమావేశంలో [illegible] శ్రీ వెంకట్రామరెడ్డి, [illegible] పర్యటన శాఖ మంత్రి శ్రీ దేవానందరావు, మత్స్య శాఖ మంత్రి శ్రీ మునిస్వామి పట్టణాభివృద్ధి సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి అటవీ శాఖ ప్రధాన కన్సర్వేటరు శ్రీ పి. ఎస్. రావు జిల్లా కలెక్టరు శ్రీ రాఘవేంద్రరావు, ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ నర్సింగరావు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ భోజరెడ్డి యింకా వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

ఈ స్థలం ప్రధానమార్గంలో వుండటంవల్ల టూరిజం శాఖ తప్పనిసరిగా ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి శ్రీ దేవానందరావు హామీ ఇచ్చారు. మూడు దశల్లో విస్తృత పథకాన్ని అమలు జరుస్తామని, వచ్చే రెండేళ్ళలో అభివృద్ధి చేస్తామని ఆయన మాట ఇచ్చారు. దీనికోసం నిధులు కేటాయించాల్సిందిగా కేంద్రాన్ని కోరతామన్నారు.

ఫారెస్టు ప్రధాన కన్సర్వేటర్ శ్రీ రావు మాట్లాడుతూ 1976 నాటికి లేళ్ళ పార్కును ఇక్కడ అభివృద్ధి చేస్తామన్నారు. ముందు సర్వే జరిపించి పథకాలు రూపొందించాలని అందరూ అంగీకరించారు. నగరాన్ని సౌందర్యమొనర్చే కార్యక్రమాల్లోభాగం కాబట్టి తాము సహాయం చేస్తామని శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి హామీ ఇచ్చారు.

33 అడుగుల లోతువున్న సరస్సులో చేపపిల్లల్ని పెంచే పథకానికికూడా ఆలోచిస్తామన్నారు.

ఎస్.ఎస్.ఎల్.ఎ.యూనిటా నాయకులకు అమెరికా ధనం

అంగోలా స్వాతంత్ర్యాన్ని హరించేందుకై

న్యూయార్క్, డిసెంబరు 19

అంగోలాలోని ఎఫ్. ఎన్. ఎల్. ఎ. యూనిటా ముఠాలకు ఆర్థిక సహాయం చేయటానికి సి. ఐ. ఎ. కి గత జనవరిలో అధికారం ఇవ్వబడినట్లు అమెరికా గూఢచారి వర్గాల రిపోర్టుల నుండి ఉల్లేఖిస్తూ, న్యూయార్క్ టైమ్స్ వ్రాసింది.

ఎం. పి. యల్. ఎ. కి సోవియట్ యూనియన్ సహాయాన్ని హెచ్చించడానికి రెండు నెలలముందే అంగోలాలోని ముఠాలకు ఆర్థిక సహాయం చెయ్యాలని ఫోర్డ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆ పత్రిక తెలిపింది.

అంగోలాలో పెద్దయెత్తున సి. ఐ. ఎ. జోక్యాన్ని హెచ్చించేందుకు అనుమతించవలసిందిగా, రెండు నెలలముందే ప్రభుత్వ కమిటీ ఎదుట సి. ఐ. ఎ. డైరెక్టరు విలియం కోల్బే కోరాడు.

అంగోలాలో ఎఫ్. ఎన్. ఎల్. ఎ. యూనిటాలకు అమెరికా సహాయం చేస్తూండడం వల్లనే సోవియట్ సహాయం ప్రారంభించిందనీ ఆ సమయంలో కోల్బే చెప్పినట్లు టైమ్సు వ్రాసింది. వాస్తవానికి అంగోలాలో అంతర్యుద్ధాన్ని అమెరికాయే విస్తృతం చేసిందని కూడా ఆ పత్రిక వ్రాసింది.

జాతీయభద్రతా సమస్యల పరిశీలనకు 40 మందితో కమిటీ ఏర్పాటు చేయబడిందనీ, విదేశాంగమంత్రి కిసింగర్ కమిటీఅధ్యక్షుడుగా ఉన్న సమయంలో ఎఫ్. ఎన్. ఎల్. ఎ. అధిపతి హోల్డెన్ రాబర్టోకు మూడు లక్షల డాలర్లు రహస్యంగా అందజెయ్యాలని జనవరిలో నిర్ణయించినట్లు ఆ పత్రిక తెలిపింది.

ఎఫ్. ఎన్. ఎల్. ఎ. అధిపతి రాబర్టో 961 నుండి సి. ఐ. ఎ. తో కలిసి పని చేస్తున్నాడని, గూఢచారి సమాచారం సేకరించి అందచేసేందుకు అతడికి సంవత్సరానికి 10 వేల డాలరు యివ్వబడుతున్నాయనీ న్యూయార్క్ టైమ్సు తెలిపింది.

రాబర్టో అధ్యక్షుడు మొబుటూ బావమరిది కావడం కూడా మరొక కారణం.

రహస్యంగా లక్ష డాలర్లు యూనిటా నాయకుడు జొనాస్ సవింబికి చెల్లించవలసిందిగా కమిటీని సి. ఐ. ఎ. కోరింది.

ఇటీవల ఫోర్డు ప్రభుత్వం యిద్దరు నాయకులకు నెలకు రెండు లక్షల డాలర్లు చెల్లించడానికి అధికారం యిచ్చింది.

అయితే పై మొత్తాల చెల్లింపులను 40 మంది సభ్యుల కమిటీ ధ్రువీకరించింది లేనిదీ తెలియలేదు.

కేరళ కాంగ్రెస్ నాయకుల ప్రమాణ స్వీకారం

ఈనెల 26 న మంత్రులుగా

తిరువనంతపురం డిసెంబరు 19

అచ్యుతమీనన్ మంత్రివర్గంలో చేరబోయే యిద్దరు కేరళ కాంగ్రెస్ అభ్యర్థులు ఈనెల 26 న ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఇక్కడ తెలియవచ్చింది.

ఐక్యసంఘటనలో చేరే విషయంపై కేరళ కాంగ్రెస్, ఐక్యసంఘటనలమధ్య జరిగిన చర్చలలో ఇప్పటికే ఒక అంగీకారం కుదిరిన విషయం పాఠకులకు తెలిసిందే.

అంగోలాపై దక్షిణాఫ్రికా దురాక్రమణఖండన

భారత ప్రభుత్వంచే

న్యూఢిల్లీ డిసెంబరు 19

అంగోలాపై దక్షిణాఫ్రికా శ్వేతజాత్యహంకార ప్రభుత్వం జరిపిన దురాక్రమణను భారతదేశం తీవ్రంగా ఖండించింది.

తమ స్వాతంత్ర్యం భౌగోళిక సమగ్రత పరిరక్షణకు అంగోలా వీరయోధులు కొనసాగిస్తున్న సాహసోపేతమైన పోరాటాన్ని బలపరిచేందుకు భారత ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసింది.

సైకిల్ ర్యాలీ

(1 వ పేజీ తరువాయి)

మధ్యాహ్నం భోజన సౌకర్యాలు, ఇరగవరం పార్టీ శాఖచే రాత్రి భోజనాలు ఏర్పాటు చేయబడినవి.

సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఆ రెండు రోజుల్లో అన్ని పిర్కాలకు సంబంధించిన 32 గ్రామాలలో యువజన సమాఖ్య సభ్యులు పర్యటించి, పార్టీ 50 సంవత్సరాల చరిత్ర ప్రాముఖ్యత "20 అంశాల ఆర్థిక కార్యక్రమం" అమలు జరిపించుకొనుటలో ప్రజలకుగల పాత్ర, నేటి విచ్ఛిన్నకర పరిస్థితులనుండి దేశాన్ని రక్షించుకొనుటలో "యువతరం యొక్క కర్తవ్యాన్ని" వివరించారు. పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా తాలూకా స్థాయిలో ఈ నెల 23 వ తేదీ తణుకులో జరుగబోయే ప్రజా ప్రదర్శనలో బహిరంగ సభలో వేలాదిగా ప్రజలు సమీకరింపబడాలని సైకిల్ ర్యాలీ దళం పిలుపు నిచ్చింది.

18 వ తేదీ రాత్రి 9 గంటలకు ఇరగవరంలో తోట రామారావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పద్దాల వెంకటస్వామి తాలూకా ఉద్యమకర్త శ్రీ చింతకాయల చంద్రరావు పార్టీ 50 సం॥ చరిత్ర గురించి, ప్రస్తుత దేశరాజకీయ పరిస్థితి గురించి వివరించారు.

రెండు రోజుల దిగ్విజయ "ప్రచార యాత్ర"ను నిర్వహించిన యీ సైకిల్‌ర్యాలీ దళానికి తాలూకా యువజన సమాఖ్య అధ్యక్షులు, శ్రీ రుద్రరాజు వినగంగరాజు, సహాయ కార్యదర్శులు శ్రీయుతులు భూపతిరాజు అరుణ కుమార్, తాళ్ళపూడి జయరామ్‌లు నాయకత్వం వహించారు. విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు శ్రీ ఎస్. రాజా, శ్రీ ఎస్. రాముడు పాల్గొన్నారు.

అమ్మనబ్రోల గ్రామంలో 1000 మందితో బహిరంగ సభ

ఒంగోలు డిసెంబరు 20

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా అమ్మనబ్రోలు గ్రామంలో యీ నెల 18 వ తేదీన భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవాల సందర్భమున వెయ్యి మందితో బహిరంగసభ జరిగింది.

గ్రామంలోని ముఖ్యమైన వీధుల్లో సుత్తి [illegible] ఎంతో ఉత్సాహంగా అలంకరించారు.

స్వర్ణోత్సవాల సందర్భంగా జరుగుతున్న [illegible] ఓంగోలు దాకా అలంకరించారు.

రాత్రి జరిగిన బహిరంగసభకు [illegible] మారెళ్ళ వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ [illegible] ప్రాముఖ్యతను వివరించి నాయకులను వేదికపైకి ఆహ్వానించారు.

ప్రజా నాట్యమండలి [illegible] శ్రీ [illegible]రావు [illegible] సభా కార్యక్రమం ప్రారంభమైనది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ ఈడ్పుగంటి నాగేశ్వరరావు ప్రసంగిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ 50 సంవత్సరాల చరిత్రను వివరించారు.

రాష్ట్ర ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ అన్నమనేని శ్రీరామమూర్తి తదితరులు ప్రసంగించారు.

శ్రీ సయ్యద్ ఇబ్రహీం వందనసమర్పణ చేశారు.

సభానంతరం శ్రీ నంబీశరెడ్డిచే "భగ్న ప్రేమికుడు" ఏకపాత్రాభినయం, ఒంగోలు ప్రజానాట్యమండలి వారిచే శిథిలాలయం అను నాటికను ప్రదర్శింపబడింది.

అనకాపల్లి తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ సమావేశం

అనకాపల్లి తాలూకా కమ్యూనిస్టుసమితి జనరల్‌బాడీ సమావేశం ఈ నెల 14 వ తేదీన శ్రీ బుద్ధ మీరయ్య అధ్యక్షతన సమావేశమై తాలూకా స్వర్ణోత్సవాల కార్యక్రమాన్ని నిర్ణయించింది.

స్వర్ణోత్సవాల సందర్భంగా రెండు రోజులపాటు పార్టీ పత్రికలకు చందాలు చేర్పించే కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.

21వ తేదీన 30 సంవత్సరాలుగా పార్టీలో పనిచేస్తున్న శ్రీయుతులు బుద్ధమీరయ్య, బి. అప్పలస్వామి, గుడివాడ నరసింహమూర్తి, వి. మాణిక్యం, ఎస్. పరదేశి, కె. నాగేశ్వరరావులను సన్మానించాలని నిర్ణయించారు.

పట్టణంలో, తాలూకాలో బహిరంగసభలు జరిపి, తాలూకాలో కొత్తగా మూడు పార్టీ యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ధాన్య సేకరణకు గిరిజన కార్పొరేషన్ నియామకం

హైదరాబాద్, డిసెంబరు 19

ప్రభుత్వ ధాన్యసేకరణకు ఏజెంటుగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార కార్పొరేషన్‌ను కూడా నియమిస్తూ రాష్ట్ర గవర్నర్ ఉత్తర్వు చేశారు.

స్టేట్‌బ్యాంకుచే రు. 5.5 కోట్ల రుణాలు

పశ్చిమగోదావరిజిల్లాలో

ఏలూరు, డిసెంబరు 19

పశ్చిమగోదావరిజిల్లాలో వివిధ వృత్తుల వారికి స్టేట్‌బ్యాంక్ రు 5.5 కోట్ల రుణాలు మంజూరుచేసిందని బ్యాంకు రీజనల్ మేనేజరు శ్రీ నాల్మన్‌రాజు యీ రోజు ఇక్కడ విలేకరులకు తెలియజేశారు. ప్రస్తుతం ఆయన జిల్లాలో పర్యటిస్తున్నారు.

స్టేట్ బ్యాంక్ [illegible] మేనేజరు శ్రీ యస్. నారాయణ్‌రావ్ తన పశ్చిమగోదావరిజిల్లా పర్యటనను పురస్కరించుకొని [illegible] విలేకరులతో మాట్లాడుతూ ఈ జిల్లాకు 5.5 కోట్ల రూపాయలు అప్పుగా వివిధ వృత్తులవారికి మంజూరు చేశామని చెప్పారు.

14,00 మంది వ్యవసాయ ఖాతాలకు 3.26 కోట్లు, 511 చిన్న పరిశ్రమల దార్లకు 2.05 కోట్లు 497 మంది చిన్న వ్యాపారులకు 0.24 కోట్లు అప్పుగా యిచ్చామన్నారు.

ఈ సందర్భంలోనే 22 మంది చేతివృత్తులవారికి 14 వేల రూపాయలు అప్పుగా మంజూరుచేసి పంపి పెట్టారు. రు 100 లు మొదలుకొని రు. 1600 ల వరకు యిచ్చారు.

నటరత్న శ్రీ నాయుడుకి తెనుగు దర్బార్ సన్మానం

తెనుగు దర్బార్ సంస్థాత శ్రీ నర్రెడ్డి లక్ష్మణరావు, రాయలసీమ నటరత్న శ్రీ డి. డి. యస్. నాయుడుకు సన్మానసభ ఏర్పాటు చేసి వారిని పట్టణ ప్రజలకు, కళాకారులకు పరిచయం చేశారు.

సన్మానానంతరం గయోపాఖ్యానం నాటకాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందారు. (వి. వి.)

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పూర్తి ఆధిక్యత

గుజరాత్‌లో జనతాఫ్రంట్ ఘోరపరాజయం

అహమ్మదాబాదు, డిసెంబరు 19

గుజరాత్ పంచాయతీ ఎన్నికల్లో జనతా సంఘటన కాంగ్రెసు పూర్తి ఆధిక్యత సంపాయించింది.

18 జిల్లాపంచాయతీల్లో 13 జిల్లా పంచాయతీలు కాంగ్రెస్ వశం అయ్యాయి.

182 తాలూకా పంచాయతీలలో దాదాపు మూడింట రెండువంతుల స్థానాల్లో కాంగ్రెసు విజయం సాధించింది.

నేటి రాత్రికి అన్ని ఫలితాలు ప్రకటించారు.

జిల్లా తాలూకా పంచాయతీలకు డిసెంబరు 13 17 తేదీలలో ఎన్నికలు జరిగాయి.

జనతా ఫ్రంట్ నాలుగు జిల్లా పంచాయతీలలో మూడింట ఒకవంతు తాలూకా పంచాయతీలలో మాత్రమే గెలుపొందింది.

వెనుకబడిన పంచమహల్స్ జిల్లా పంచాయతీలో మాత్రం కాంగ్రెసుకూ కానీ, జనతాఫ్రంటుకు కానీ పూర్తి మెజారిటీ రాలేదు.

అయితే కాంగ్రెసుపార్టీయే కొద్దిగా మొగ్గుతో వుంది.

ఈ జిల్లా పంచాయతీలో కాంగ్రెసు 22, జనతాఫ్రంటు 21, ఇండిపెండెంట్లు 4 స్థానాలు సంపాయించుకొన్నారు.

కచ్, భావనగర్, జామ్‌నగర్, అమ్రేలీ, జునాగఢ్, సురేంద్రనగర్, బనస్కాంత, కైరా, బరోడా, బ్రోచ్, సూరత్, వల్సార్ జిల్లా పంచాయతీలలో కాంగ్రెస్ విజయం సాధించింది.

హితేంద్రదేశాయ్ కృతజ్ఞతలు

తమ ఓట్లతో కాంగ్రెస్‌ను పూర్తి మెజారిటీతో గెలిపించిన రాష్ట్ర గ్రామీణ ప్రాంత ప్రజలను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ హితేంద్రదేశాయ్ అభినందించారు.

పంచాయతీ ఎన్నికల్లో పరాజయం పాలు కావడం తమ మంత్రివర్గంపై ప్రజల విశ్వాసం సన్నగిల్లిందనడానికి చిహ్నం కాదా అని జనతా ఫ్రంటు ముఖ్యమంత్రి బాబూభాయ్ పటేల్‌ను ఆయన ప్రశ్నించారు.

సందపాల్ పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిపై దాడి

బరోడా జిల్లాలోని సావలి తాలూకాకు చెందిన సందపాల్ తాలూకా పంచాయతీలో పోటీచేసి గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గోకల్‌భాయ్ మధభాయ్ పటేల్‌తోపాటుగా మరో నలుగురు యాసిడ్ బల్బులవల్ల వచ్చు కాలి గాయాలకు గురైన ఫలితంగా వారిని యిక్కడి జనరల్ ఆస్పత్రిలో చేర్పడం జరిగింది.

ఓటమి పొందిన అభ్యర్థి మద్దతుదారులు కొందరు ఈ [illegible] మొత్తం 8 మందికి గాయాలు తగిలాయి. వారిలో 6 గురు ఆస్పత్రిలో చేర్చబడ్డారు.

ఈ సంఘటనపై దాడిచేసిన వారిపై బరోడా జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని పోలీసులు తెలిపారు.

శ్రీమతి గాంధీ, బరువాల అభినందనలు

రాష్ట్ర వ్యాపితంగా జరిగిన తాలూకా పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ "విజయా"న్ని సాధించినందుకుగాను గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్‌కు ప్రధాని శ్రీమతి గాంధీ, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరువా టెలిఫోన్‌లో తమ అభినందనలు తెలిపారు.

గుజరాత్‌లో మొత్తం నలుగురు కాంగ్రెస్‌వాదుల హత్య

—పంచాయతీ ఎన్నికల దుర్ఘటన

గుజరాత్, డిసెంబర్ 18

ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో జనతా ఫ్రంట్ అనుయాయుల దాడికి గురై గాయాలు తగిలిన కాంగ్రెసు అనుయాయుడు శ్రీ మేఘాభాయ్ నేడు ఆసుపత్రిలో మరణించారు.

దీంతో ఈ పంచాయతీ ఎన్నికల్లో మరణించిన కాంగ్రెసువాదుల సంఖ్య 4 కు పెరిగింది.

కైరాజిల్లాలో ఇద్దరు మృతి

బరోడా డిసెంబరు 19

కైరాజిల్లాకు చెందిన ఆనంద్ తాలూకాలోని కాక్రోల్ గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఇరుపక్షఅభ్యర్థుల మద్దతుదార్లమధ్య జరిగిన ఘర్షణలో గతరాత్రి యిద్దరు వ్యక్తులు మరణించినట్లు ఇక్కడ పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా ఒక ఇల్లు, ట్రాక్టరును తగులబెట్టారు.

పరిస్థితి యిప్పుడు అదుపులో వున్నట్లు పోలీసులు తెలిపారు.

పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులకు ప్రతిపాదన

విజయవాడ డిసెంబరు 19

గ్రామరాజ్ ద్వారా రామరాజ్యాన్ని స్థాపించాలని గాంధీజీ కన్న కలలను నిజం చేసేందుకు గాను పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నట్లు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ యర్. లక్ష్మణదాస్ వెల్లడించారు.

రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమలబోర్డు నేడిక్కడ ఏర్పాటు చేసిన సభలో కృష్ణా, గుంటూరు జిల్లాల కుమ్మరులకు ఆధునిక పద్ధతిలో చేయబడిన చక్రాలను పంపిణీ చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఇలాంటి పరికరాలను యివ్వడం ద్వారా కుటీర పరిశ్రమలకు చెందిన పేదలైన చేతి వృత్తుల వారికి సహాయం చేయాలని ఖాదీ గ్రామీణ పరిశ్రమలబోర్డు నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి ప్రశంసించారు.

అనంతరం బోర్డు చైర్మన్ శ్రీ కె. వై. రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం గ్రామీణ, కుటీర పరిశ్రమల అభివృద్ధికిగాను రాష్ట్రానికి రు 3 లక్షలు మంజూరు అయిందని తెలిపారు.

ఈ సందర్భంగా, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ బుచ్చిరామకేశవయ్య శ్రేష్ఠి, శ్రీ టి. వి. యస్. చలపతిరావు మాట్లాడారు.

గుంటూరు బోర్డు ప్రాంతీయ అధికారి శ్రీ సి. యస్. ప్రకాశరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

కొత్త వేతనాల సాధనకై రాయబారం

హైదరాబాదు డిసెంబరు 19

వచ్చే సంవత్సరానికి కొత్త వేతనాలను సాధించుకోవటానికై యాజమాన్యం వద్దకు చర్చలకు వెళుతున్న ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ నాయకులతో చర్చించటానికి, సూచనలు అందివ్వటానికి ఎంప్లాయీస్ యూనియన్ నగరశాఖ సమావేశం యీనెల 21 22 తేదీలలో కేంద్ర కార్యాలయంలో జరుగుతుంది.

ఈ సమావేశానికి నగరశాఖతోపాటు కరీంనగర్, హైదరాబాదు, వరంగల్, కర్నూలు డివిజన్ల యూనియన్ సభ్యులుకూడా హాజరవుతారు. ఈ సమావేశానికి యూనియన్ సభ్యులందరు హాజరై చర్చలలో పాల్గొనాలని నగరశాఖ కార్యదర్శి శ్రీ కె. వి. యం. రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పార్టీ నిర్మాతలు

కామ్రేడ్ అనుమర్లపూడి

కృష్ణాజిల్లాలో ఆదర్శ ప్రజాసేవకునిగా, రైతు ఉద్యమ నాయకునిగా ప్రసిద్ధి పొందిన కామ్రేడ్ అనుమర్లపూడి సీతారామారావు [illegible] పిర్కా కోడూరులో 1903లో సాంప్రదాయిక పూర్వాచార కుటుంబంలో జన్మించారు.

1921 లో సహాయ నిరాకరణోద్యమ నినాదాన్నందుకొని ప్రభుత్వ కళాశాలను బహిష్కరించి జాతీయ కళాశాలలో చేరారు. కోడూరులో జాతీయ పాఠశాలను స్థాపించి నిర్వహించారు.

అస్పృశ్యతా నివారణకు, సంఘ సంస్కరణకు అవిరళకృషి చేశారు. జమీందార్లకెదురు నిలిచి రైతు ఉద్యమాలకు ప్రోత్సాహం యిచ్చారు. జిల్లాబోర్డు సభ్యుడుగా, జిల్లా రైతుసంఘ కార్యదర్శిగా, అధ్యక్షుడుగా ప్రజాసేవ చేశారు.

కడలూరు జైలులో జరిగిన కాల్పుల్లో 1949 లో మరణించారు.

కామ్రేడ్ ఎం. కె. దాసప్ప

స్నేహశీలి, సేవాతత్పరుడు, అకుంఠితదీక్షాపరుడు, అనంతపురంజిల్లాలో రైతు ఉద్యమ నిర్మాతల్లో ప్రముఖుడు కామ్రేడ్ ఎం. కె. దాసప్ప ఆదర్శ కమ్యూనిస్టు.

మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ దాసప్ప, [illegible] ఉద్యోగం చేస్తూ యువజనోద్యమంతో ప్రభావితుడై 1943లో కమ్యూనిస్టుపార్టీలో చేరారు. కొంతకాలానికి ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ ప్రజా సంఘాల నిర్మాణాన్ని చేపట్టారు.

బుక్కపట్నం ఆ చుట్టుపట్ల గ్రామాలలో భూస్వామ్య దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, అధిక వడ్డీలకు, అక్రమంగా ధరల పెంపుకు వ్యతిరేకంగా, కౌలుదార్ల హక్కుల కొరకు ప్రజల్ని సంఘటితపరిచి ఉద్యమాలు నడిపారు. ఫారెస్టు అధికార్ల దౌర్జన్యం, లంచగొండితనానికి ప్రతిగా పెద్దఆందోళన జరిపారు. బుక్కపట్నం సర్కిల్ 30 గ్రామాల్లో రైతు సంఘాన్ని నిర్మించారు. కమ్యూనిస్టు ఉద్యమానికి కార్యకర్తలను తయారుచేశారు.

1948 లో డిటెన్యూగా నిర్బంధింపబడి 1952 వరకు జైలు జీవితం గడిపారు. అంతకుముందే క్షయవ్యాధికి గురైన కామ్రేడ్ దాసప్ప జైలులో జబ్బు మరికొంత ముదిరి విడుదలైనాక, 1952 లో చనిపోయారు. నాటికి ఆయన వయస్సు 55 సంవత్సరాలు.

కామ్రేడ్ షేక్ కాలేషా

మంచి వక్త, భూస్వామ్య వ్యతిరేక పోరాట యోధుడు, నెల్లూరు జిల్లాలో వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాత కామ్రేడ్ షేక్ కాలేషా.

నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా, అనమసముద్రం గ్రామంలో పేదకుటుంబంలో జన్మించిన కాలేషా స్వయంకృషితో వృద్ధిలోకి వచ్చారు. థర్డుఫారం వరకు చదివి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారు. ఆత్మకూరులో ఉపాధ్యాయుడుగావుండగా ఆయనకు కమ్యూనిస్టుపార్టీతో సంబంధం ఏర్పడింది. 1942 లో నాగులవెల్లటూరులో వుండగా పార్టీ సభ్యత్వం స్వీకరించారు. పార్టీ అభ్యర్థనపై ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ హోల్‌టైమరై బాధ్యత స్వీకరించి, కోవూరు తాలూకాలో వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాణాన్ని చేబట్టారు. అనతికాలంలోనే తాలూకాఅంతటా గుర్తింపు పొందారు. పిచ్చిముంతలకు, వెట్టిచాకిరికి, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తుండగా, యల్లాయపాలెం భూస్వామి కామ్రేడ్ కాలేషాను చెట్టుకి కట్టేస్తే, వ్యవసాయ కార్మికులు ఉప్పెనలా వొచ్చి విడిపించుకు వెళ్ళారంటే ఆ నిరుపేద ప్రజల హృదయాలలో ఆయన ఏర్పరచుకున్న స్థానమేమిటో అర్థమవుతుంది. 1946 లో కోవూరు తాలూకా అంతటా ఉవ్వెత్తున లేచి వ్యవసాయ కార్మికోద్యమాలకు ఈ ఘటనే నాంది.

కామ్రేడ్ కాలేషా 1948 జూన్‌లో అరెస్టు అయినారు. వేలూరు జైలునుండి విడుదలఅయినతర్వాత జిల్లావ్యవసాయ కార్మిక నాయకునిగా నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యునిగా పనిచేశారు. ఆయన 1963 మార్చిలో గుండెజబ్బుతో అసువులు బాశారు.

కామ్రేడ్ కొండేటి రామస్వామి

కామ్రేడ్ కొండేటి రామస్వామి చిన్న వయస్సులోనే విశాఖజిల్లా చిట్టివలస జూట్‌మిల్లులో కార్మికుడుగా చేరారు. 1935 లో చిట్టివలస లేబర్ యూనియన్ నెలకొల్పిన నాటినుండి ఆ సంఘంలో ప్రముఖ కార్యకర్తగా పనిచేస్తూ వచ్చారు. 1939 లో ఆయనకు కమ్యూనిస్టుపార్టీతో పరిచయం ఏర్పడిన నాటినుండి చిట్టివలసలోని జూట్ కార్మికులలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాణానికి పూనుకొన్నారు. 1942 నాటికి ఇతర కామ్రేడ్స్‌తోపాటు తీవ్రంగా కృషిచేసి యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలోకి వచ్చేట్లు చేశారు. నాటినుంచి బలిష్ఠమైన యూనియన్‌ను నిర్మించుటలోనే గాక, కార్మికులు జరిపిన అనేక పోరాటాలలో అగ్రభాగాన నిలబడ్డారు. 1944 లో కామ్రేడ్స్ విజయకుమార్, భద్రంలతోపాటు అరెస్టయి 8 మాసాలు జైలులో నిర్బంధింపబడ్డారు. తిరిగి 1948 సంవత్సరంలో చిట్టివలస కార్మికులు జరిపిన వీరోచిత పోరాటంలో అరెస్టయి సంవత్సరంపాటు శిక్ష అనుభవించిన తర్వాత డిటెన్యూగా కడలూరు జైలుకు పంపబడ్డారు. జైలునుండి 1951 జూన్ ప్రాంతంలో విడుదలై త్వరలోనే మెనెంజైటిస్ వ్యాధికి గురై కొంతకాలం బాధపడి అకాలమరణం పొందారు.

కామ్రేడ్ గంటి రాజేశ్వరరావు

కామ్రేడ్ గంటి రాజేశ్వరరావు శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో 1925 లో జన్మించారు. ఆయన తండ్రి [illegible] సంస్థానం [illegible] బరంపురం. [illegible] కాలేజిలో విద్యాభ్యాసం. 1942 లో [illegible] వ్యతిరేకోద్యమంలో [illegible] పాల్గొని అరెస్టయ్యారు. జైలునుండి విడుదలయ్యాక రహస్యంగా వుంటూ విద్యార్థి సంఘాల నిర్మాణానికై కృషి చేశారు.

1944 లో వీరు పార్టీ సభ్యులయ్యారు. విశాఖలో విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారు. 1946 లో జిల్లా పార్టీ కమిటీ సభ్యులయ్యారు. విజయనగరంలో కార్మికోద్యమాలు నిర్మించారు. తర్వాత శ్రీకాకుళంజిల్లా వెళ్ళి పార్టీ నిర్మాణం సాగిస్తూ ఉండగా అజ్ఞాతవాసానికి వెళ్ళవలసి వచ్చింది. ఆరోగ్యం పూర్తిగా పాడవటం అరెస్టు కావటం జరిగాయి. కడలూరు జైల్లో అనారోగ్యంతో బాధపడుతూ కూడా డిటెన్యూల నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

పెరోలుపై జైలునుండి విడుదలై వచ్చి అజ్ఞాతంగా వుంటూ ఉద్యమ నిర్మాణానికి పూనుకొన్నారు. బెంగుళూరులో కొంత కాలం చికిత్స పొందారు కాని బెంగుళూరు నుండి తిరిగి రాగానే వ్యాధి తిరగబెట్టటంచే 1951 నవంబరు 5వ తేదీన 26 సంవత్సరాల చిన్నవయసులో కామ్రేడ్ రాజేశ్వరరావు కన్నుమూశారు.

నేడే ప్రారంభం

హోటల్ కిన్నెర, ఖమ్మం

హోటల్ 'కిన్నెర' ప్రారంభోత్సవ సందర్భంగా
మా శుభాకాంక్షలు
శ్రీ రేఖాల సత్యనారాయణ
ప్రొ|| విశాద డీలక్స్ థియేటర్ మరియు ఎక్సైజ కాంట్రాక్టరు
ఖమ్మం. ఫోన్ : 434

శుభాకాంక్షలతో
ఆర్. సురేందర్‌రెడ్డి & జె. ఎస్. సి. రాజు
రాఘవమహల్
ఖమ్మం

శుభాకాంక్షలతో
వసీ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్క్స్
ఖమ్మం

శుభాకాంక్షలతో
విజయ ఏజన్సీస్
ఆయిల్ ఇంజన్లు పంపుసెట్లు శానిటరీ ఫిటింగులకు డీలర్లు
ఖమ్మం

శుభాకాంక్షలతో
మద్ది క్లాత్ షోరూమ్
&
పవన్ స్వీట్స్ హౌస్
ఖమ్మం

శుభాకాంక్షలతో
పాటిబండ్ల రాజేంద్రప్రసాద్
ఖమ్మం

శుభాకాంక్షలతో
దాచేపల్లి బ్రదర్స్
మందుల దుకాణం
ఖమ్మం

శుభాకాంక్షలతో
లయన్స్‌క్లబ్
ఖమ్మం

శుభాకాంక్షలతో
కొల్లి వెంకట రామారావు
తెలంగాణా ఏజన్సీస్
ఖమ్మం

శుభాకాంక్షలతో
సప్తగిరి ఎంటర్‌ప్రైజెస్
సువేగా మోపెడ్ డీలర్లు
ఖమ్మం

శుభాకాంక్షలతో
సప్తగిరి చిట్‌ఫండ్స్
దాచేపల్లి బాబూరావు
ఖమ్మం

శుభాకాంక్షలతో
ఆర్. అంజయ్య
ప్రొ|| అరుణా ఐస్‌ఫ్యాక్టరీ & ఎక్సైజు కంట్రాక్టరు
ఖమ్మం

శుభాకాంక్షలతో
వేములు జగన్నాథం
టింబరు మర్చంటు
ఖమ్మం

శుభాకాంక్షలతో
ప్రసాద్ మొజాయిక్ టైల్స్
ఖమ్మం

ఖమ్మం ప్రగతి పథంలో "హోటల్ కిన్నెర"

మనరాష్ట్ర పారిశ్రామికాభ్యున్నతిలో ఎనలేని కృషి అవిరళంగా సాగిస్తున్న ఖమ్మంజిల్లాలో భవిష్యదవసరాల దృష్ట్యా 'హోటల్ కిన్నెర'-టూస్టార్ ఆధునిక హోటల్‌కు మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ప్రారంభోత్సవం చేస్తున్నారు.

స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి వెంచేసియున్న దివ్యక్షేత్రమే ఖమ్మం. మొదలు దీనిపేరు స్తంభాద్రిపురము, 'స్తంభము'నకు ఉర్దూపదము "ఖంభ" కాగా ఇది ఖమ్మంగా సారూప్యమొందింది. ప్రసిద్ధికెక్కిన భద్రాచలం, విశాఖపట్టణంల్కు కొత్తగూడెం మొదలగు పట్టణములకు పోవు ముఖ్య రహదారిపై ఉన్న కేంద్రం ఖమ్మం. ఈ జిల్లాలో బొగ్గు, రాగి, గ్రాఫైట్, గ్రనైట్, గార్నెట్ ఇదితర అమూల్యమైనఖనిజములు విస్తృతమైన ఖనిజసంపద కలిగినజిల్లా అయినప్పటికీ, ఇది పారిశ్రామికముగా వెనుకబడిన ప్రాంతమే. పాల్వంచలోని థర్మల్ స్టేషను, కొత్తగూడెం, ఇల్లందు, మంగూరులలో ఉన్న బొగ్గు గనులు, అశ్వారావుపేటలో 6 000 ఎకరములలో ఉన్న కేంద్ర విత్తనక్షేత్రము ఖమ్మం జిల్లాకు తలమానికములు. ఇప్పటికి ఖమ్మంకు 16 మైళ్ళ ఎగువ వరకు వచ్చిన నాగార్జునసాగరు కాలువ ఇంకొక సంవత్సరములో ఈ పట్టణ దిగువ ప్రాంతములను కూడా సస్యశ్యామలం చేయనున్నది. పారిశ్రామికముగా ఇప్పుడే ముందడుగు వేయుచున్న ఈ ప్రాంతానికి కిన్నెర హోటల్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ చేపట్టిన "హోటల్ కిన్నెర" ఒక వరప్రసాదమే అనవచ్చు. ప్రఖ్యాతిగాంచిన కిన్నెరసానినది నుండి ఆవిర్భవించిన నామమే "హోటల్ కిన్నెర".

19.1 లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, విదేశములలోని భారతీయులనుద్దేశించి, మన పారిశ్రామిక ప్రగతిలో భాగస్వాములు కావలసినదిగా యిచ్చిన పిలుపునకు ప్రేరితులై, ఖమ్మంనివాసి అమెరికాలోని ఓహియో రాష్ట్రంలో, లిస్బన్ పట్టణంలో స్వంతంగా ప్రాక్టీసు చేయుచున్న డాక్టరు ఇటికాల శ్రీనివాసరావు, ఎమ్. డి. తీసుకున్న నిర్ణయ రూపమే యీనాటి "హోటల్ కిన్నెర". డాక్టర్ శ్రీనివాసరావు జనకులు, సాహిత్యవేత్త శ్రీ ఇటికాల నీలకంఠరావు "కిన్నెర హోటల్స్ ప్రైవేటు లిమిటెడ్"కు మేనేజింగ్ డైరెక్టరుగా, శ్రీ యాతవాకిళ్ళరామకృష్ణయ్య డైరెక్టరుగా యీ వెనుకబడిన ప్రాంతానికి పెన్నిధిగా డాక్టరు శ్రీనివాసరావు తలపెట్టిన యీ హోటలు నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. శ్రీ వీరమాచనేని వెంకటరత్నం (హోటల్ అన్నపూర్ణ, హైదరాబాదు) శ్రీ బి. సుందరరావు (తాజ్ మహల్ గ్రూప్‌హోటల్స్, హైదరాబాదు), శ్రీ మొవ్వ వెంకటేశ్వరరావు (అజంతా హోటల్, విజయవాడ)మున్నగు వారి సూచనలతో శ్రీ విలార్డ్ హిల్లియర్ (లిస్బన్ - అమెరికా వారి ఆశీస్సులతో నిర్మాణమైన "హోటల్ కిన్నెర" హోటల్ నిర్వహణలో శిక్షణ పొందిన శ్రీ రమేష్ మేనేజ్‌మెంటులో, ప్రజలకు సకల సౌకర్యాలు సమకూర్చగల శాకాహార మందిరముగా ఖమ్మం పట్టణానికి క్రొత్త శోభను చేకూర్చగలదు. దీని నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు మానేజింగ్ డైరెక్టరు శ్రీ కె. స్వామినాథ రెడ్డిగారికి మేనేజిమెంటు తమ కృతజ్ఞతలు తెలుపుకొంటుంది.



శ్రీ ఇటికాల నీలకంఠరావు
మేనేజింగ్ డైరెక్టరు

వ్యాపార కేంద్రమైన ఈ ఖమ్మం పట్టణంలో బస్‌స్టాండు, రైల్వేస్టేషనుకు, కాలినడక దూరంలోను, కలెక్టరాఫీసు, జిల్లా పరిషత్, కాలేజీ ఇతర ముఖ్యమైన కార్యాలయములన్నింటికి సామీప్యములో "టూ స్టార్ హోటల్" గా టూరిజం శాఖచే గుర్తింపబడిన ఈ "హోటల్ కిన్నెర" విశాలమైన 20 గదులు కలిగి, 2,286 చ|| గ|| స్థలములో నిర్మింపబడినది. ప్రతి గదికి టెలిఫోన్ సౌకర్యము, ప్రత్యేకమైన బాల్కనీ, వేడినీరు, చల్లని నీరు పంపు లున్న స్నానాలగది, సుమధుర సంగీతం వినిపించే సదుపాయం ఉన్నాయి.

చక్కగా గాలి వెలుతురు ప్రసరించే యీ గదులకు ఎయిర్ కండిషను సౌకర్యము కూడా సమకూర్చారు. హోటల్ కిన్నెరలో సుప్రసిద్ధమైన లాంజి, మినీ సమావేశమందిరం, ఎయిర్ కండిషన్డు భోజన ఫలహారశాల ప్రత్యేకఆకర్షణలు. ఎయిర్ కండిషను మరియు సాదా డీలక్సు రూములలో మెత్తని తివాచీలు పరువబడినవి. యాత్రికులకు కావలసినంత కారు పార్కింగ్ స్థలము కలదు చక్కని దుకాణాల కేంద్రం దీనికి అనుబంధంగా అమర్చబడినది. మీరు మెచ్చే ఉత్తరాది దక్షిణాది ఆహారం, రుచికరమైన ఫలహారాలు, ఎస్ప్రెస్సో కాఫీ "హోటల్ కిన్నెర" మీకు అందజేస్తుంది.

కనువిందుగా నివసించడానికి పసందుగా "హోటల్ కిన్నెర"ను శ్రీ కె. ఎ. సిద్దిక్ రూపొందించినారు. దానికి రూపమిచ్చినవారు తాపీమేస్త్రీ శ్రీ మల్లేశం, శ్రీ శ్రీరాములు అధ్వర్యంలో రవి ఎలక్ట్రికల్స్ హైదరాబాదువారి ఎలక్ట్రికల్ ఫిటింగులతో. శానిటరీ మేస్త్రీ శ్రీ బాలయ్య నిర్వహణలో గణేష్ శానిటరీ యింజనీరింగ్ సంస్థ, హైదరాబాదు వారి శానిటరీ ఫిటింగులతో, శ్రీ ప్రసాద్ మొజాయిక్స్, ఖమ్మంవారి సుందరమైన ఫ్లోరింగుతో, శ్రీ ఇక్బాల్ మరియు శ్రీ లక్ష్మయ్యల రంగుల ప్రావీణ్యంతో, శ్రీ కిషన్ తయారు చేసిన ఫర్నిచరు, శ్రీ లక్ష్మణ్ శ్రీ అంబాజీ ఎమ్. ఎమ్. ఫోమ్‌తో తయారుచేసిన కుషను కుర్చీలతో బాదూరు ఇంజనీరింగు కంపెనీ, ఖమ్మం, వీరాంజనేయ ఇంజనీరింగు వర్క్సు, విజయవాడ వారు తయారుచేసిన గ్రిల్లు లతో, యూనిక్‌సైన్, హైదరాబాదువారు అమర్చిన సుందరమైన నియాను సైనుతో ప్లైవుడ్ (ట్రేడర్స్), హైదరాబాదు వారు సరఫరా చేసిన డెకోలామ్ మరియు ప్లైవుడ్‌లతో ఆనంది ఉడ్‌క్రాఫ్ట్ అజమాయిషీలో సాయిరాం ఎయిర్ కండిషన్ కంపెనీ వారు చేసిన ఎయిరు కండిషనింగుతో, సంపూర్ణంగా మన రాష్ట్రంలోని శక్తి సామర్థ్యాలను నైపుణ్యాలను వినియోగించుకొని, శ్రీ తల్లం సత్యనారాయణ, విజయవాడ వారు సరఫరా చేసిన, పరిశుభ్రమైన వంట సామగ్రితో, సర్వాంగ సుందరంగా ఉత్తమ ఆరోగ్య ప్రమాణాలతో సాక్షాత్కరించినదే "హోటల్ కిన్నెర".



శ్రీ జలగం వెంగళరావు
ముఖ్యమంత్రి
ప్రారంభం గావించెదరు

వెనుకబడిన యీ ప్రాంతానికొక నవజీవన వికాసం "హోటల్ కిన్నెర". రాష్ట్ర పారిశ్రామికీకరణోద్యమంలో ఒక క్రొత్తమలుపు "హోటల్ కిన్నెర".



హోటల్ 'కిన్నెర' ప్రారంభోత్సవ సందర్భంగా
మా శుభాకాంక్షలు
గుండ్ల వీరరాఘవులు & కం
బట్టల వర్తకులు
ఖమ్మం

శుభాకాంక్షలతో
సిహెచ్. కృష్ణమూర్తి
ప్రొ|| మోహన్ ట్రేడర్స్
ఖమ్మం

శుభాకాంక్షలతో
కె. భక్తవత్సలరావు జి. పార్థసారథి
కళ్యాణ్ బాంబే డైయింగ్ షోరూమ్
ఖమ్మం

శుభాకాంక్షలతో
కిన్నెర కంగన్ & ఫాన్సీహాల్
ఖమ్మం

శుభాకాంక్షలతో
జి. కిషన్
రాజేష్ ఉడ్ క్రాఫ్ట్స్
ఖమ్మం

శుభాకాంక్షలతో
గిరిధర్‌లాల్ శర్మ
మోహన్ స్వీట్స్ హౌస్
&
మోహన్ వైన్స్
ఖమ్మం

శుభాకాంక్షలతో
రాధాకృష్ణ సాల్వెంట్ ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్స్
ఖమ్మం

శుభాకాంక్షలతో
హోటల్ ప్యాలెస్
నాంపల్లి స్టేషన్ రోడ్
హైదరాబాద్-1 ఫోన్ 52011

---

* శుభాకాంక్షలతో *
ప్లైవుడ్ ట్రేడర్స్
* 'ఇన్‌డెకోర్' లామినేటెడ్ షీట్సు.
* S.I.P.I. బ్రాండ్ కమర్షియల్ ప్లైవుడ్
5-3-992, జవహర్‌లాల్‌నెహ్రూ రోడ్,
హైదరాబాద్ ఫోన్ : 57080

*** శుభాకాంక్షలతో ***
సాయిరాం ఏర్ కండిషనింగ్ కం.,
సెక్రెటేరియట్ ఎదురుగా
హైదరాబాదు — ఫోన్ : 38488

శుభాకాంక్షలతో
యూనిక్ సైన్
3-6-420/1 హిమాయత్‌నగర్.
హైదరాబాద్ - 500029 ఫోన్ 62787

శుభాకాంక్షలతో
తాజ్‌మహల్ గ్రూప్ ఆఫ్ హోటల్స్
హైదరాబాదు

శుభాకాంక్షలతో
హోటల్ అన్నపూర్ణ
నాంపల్లి స్టేషన్ రోడ్
హైదరాబాద్ — ఫోన్ 57431

శుభాకాంక్షలతో
రవి ఎలక్ట్రికల్స్
ఎలక్ట్రికల్ కంట్రాక్టర్సు
హిమాయత్‌నగర్, హైదరాబాదు.

శుభాకాంక్షలతో
డిలైట్ ఎలక్ట్రికల్స్
కాన్వెంట్ స్ట్రీట్ — విజయవాడ

శుభాకాంక్షలతో
గణేష్ శానిటరీ ఇంజనీరింగ్ కంపెనీ
హైదరాబాదు

శుభాకాంక్షలతో
వీరాంజనేయ ఇంజనీరింగ్ వర్క్స్
విజయవాడ-10

శుభాకాంక్షలతో
అజంతా డెకొరేటర్స్
(ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పాల్స్ సీలింగ్)
ఏలూరు రోడ్ — విజయవాడ-2.

శుభాకాంక్షలతో
తల్లం సత్యనారాయణ
స్టెయిన్‌లెస్‌స్టీల్ హోల్‌సేల్ డీలర్లు
విజయవాడ

శుభాకాంక్షలతో
నియాజ్ కార్పెట్స్
తంగెళ్ళమూడి — ఏలూరు

శుభాకాంక్షలతో
విలార్డ్ హిల్లియర్
లిస్బన్
ఓహియోరాష్ట్రం, యు.ఎస్.ఏ.

శుభాకాంక్షలతో
అజంతా హోటల్
ఏలూరు రోడ్
విజయవాడ

శుభాకాంక్షలతో
హోటల్ నటరాజ్
గవర్నరుపేట
విజయవాడ

విశాలాంధ్ర
ఆదివారం అనుబంధం

1925 భారతకమ్యూనిస్టుపార్టీస్వర్ణోత్సవాలు 1975

చరిత్రలో స్వర్ణాధ్యాయాలు

పార్లమెంటుకు మహా యాత్రలు

"ఆకలి బాధచే మలమలమాడే పేద సాదలూ దీనయూ, దుఃఖితులూ జనపదు వదిలి వేల్కొన్నారు.

1973 మార్చి 27 న మన రాజధాని నగరవీధుల్లో గుమి కూడారు. తమకు జరుగుతున్న అన్యాయాలను ఎలుగెత్తి ఖండించారు. పాలకుల ఆచరణలో ఘటించబడే సవాలక్ష వాగ్దానాలను గుర్తుచేశారు. పౌరధరలకు తిండి, బట్ట, ఇళ్ళు, ఉద్యోగాలూ కావాలని డిమాండ్‌ చేశారు. పార్లమెంటుకు కమ్యూనిస్టుపార్టీ, ఎ.ఐ.టి.యు.సి., అఖిల భారత కిసాన్‌సభ, భారతీయ ఖేత్‌మజ్దూర్‌ యూనియన్‌, అఖిలభారత యువజనసమాఖ్య, అఖిలభారత విద్యార్థి సమాఖ్య కలిసి సమర్పించిన మహాజ్ఞాపనపత్రాన్ని బలపరుస్తూ ఆరోజున అయిదు లక్షలమందికి పైగా భారతీయ కష్టజీవులు రాజధాని వీధుల్లో సాగిపోయారు. అపూర్వమైన యాత్ర అది. ఢిల్లీ మహానగరాన్ని అరుణకాంతుల్లో ముంచెత్తిన ప్రదర్శనమది. ప్రజాసామాన్యాన్ని పులకరింపచేసి, ప్రజాశత్రువులను భయభీతులను చేసిన అపూర్వ మహా ప్రదర్శనమది."

1973 మార్చి 27 న భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన మహా యాత్రపై న్యూఏజ్‌ పత్రిక వర్ణనలో ప్రారంభ వాక్యాలివి. మనదేశ ప్రజాతంత్ర ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టమిది. అయితే అటువంటి ప్రదర్శనల్లో యిది మొదటిదికాదు. 1963 సెప్టెంబరు 13 న 1966 సెప్టెంబరు 1 న కూడా ప్రజల డిమాండ్లను పాలకుల దృష్టికి తెస్తూ ఇటువంటి ప్రదర్శనలు జరిగాయి.

భారతీయ శ్రమజీవులు జరిపిన ఆ మూడు మహా ప్రదర్శనలకు సంబంధించి న్యూఏజ్‌ అప్పట్లో ప్రచురించిన వివరాలూ, విశేషాలూ యీ క్రింది పొందు పరుస్తున్నాం.

1963 సెప్టెంబరు 13

బ్రహ్మాండం, అద్భుతం, అపూర్వం, మహత్తరం. మహోత్తేజకరం, - అంతూ దరీ లేనా అన్నట్లు ప్రజా ప్రదర్శనా ఓ మహోప్పెల్లువా అన్నట్లు పార్లమెంటుకు సాగిపోయినమహా యాత్రను గూర్చి వాడబడిన విశేషణాల్లో యివికొన్ని. మహాప్రదర్శనఅగ్రభాగం పార్లమెంటు భవనానికి చేరుకునేసరికి దాని చివర భాగమింకా నాలుగుమైళ్ళ దూరానగల రామలీలా మైదానంలోనే వుంది.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన పార్లమెంటు ముందు జరిగిన యీ మహా ప్రదర్శన భారత రాజధాని నగరంలో జరిగిన ప్రదర్శనల్లోనే అపూర్వమైనది. మిక్కిలి పెద్దది. మహాప్రదర్శన పార్లమెంటుకు చేరుకొండానికి మూడుగంటలు పట్టింది. ఒకానొక కేంద్రాన్ని దాటడానికి, అయిదు వరుసల్లో సాగిన ప్రదర్శనకు రెండుగంటలకు పైగా పట్టింది.

ఢిల్లీ మహానగరం అక్షరాలా ఎర్రబారింది. తెల్లవారేసరికే అన్ని రోడ్లూ ఢిల్లీని చేరుకుంటున్నాయి. ఢిల్లీలో అన్ని రోడ్లూ రామలీలా మైదానాన్ని చేరుకుంటున్నాయి. చిన్న ఊరేగింపులు, పెద్ద "ఊరేగింపులు అంతకన్నా పెద్ద ఊరేగింపులు" అన్ని వేపులనుండి రామలీలా మైదానాన్ని చేరుకొని, మధ్యాహ్నంపూట, పార్లమెంటు భవనం దిశగా ఒక అనల్పమైన మానవ ప్రవాహంగా మారి సాగిపోయాయి.

రామలీలా మైదానంలో అరుణార్ణవం

మహాయాత్ర మధ్యాహ్నం 1 గంటకు బయల్దేరాలన్నది ముందు ఏర్పాటు అయితేనేం, ఉదయం 7 గంటలకే, వేలాది ప్రదర్శకులు పరిసర రాష్ట్రాలనుండి రామలీలా మైదానాన్ని చేరుకోసాగారు. మధ్యాహ్నం దాకా అలా అన్ని వైపుల నుండి జనం వస్తూనే వున్నారు. ఉదయం పది గంటల వేళ తల్కటోరా గ్రౌండ్‌ శిబిరం నుంచి ప్రదర్శకులు మైదానం దిశగా బయల్దేరారు.

మిట్ట మధ్యాహ్నం 12 గంటలకల్లా రామలీలా మైదానం, ప్రదర్శకులు చేతధరించిన ఎర్రజెండాలతో, బెనర్లతో ఎర్ర సముద్రంగా మారిపోయింది. మైదానం అప్పటికే కిటకిటలాడుతోంది. ఢిల్లీ కార్మికులింకా అప్పుడే తమ తమ కర్మాగారాల నుంచి, నివాస ప్రాంతాల నుంచి, ఉద్యోగులైతే తమ అఫీసుల నుండి ఊరేగింపులుగా బయల్దేరారు.

మధ్యాహ్నం గం. 1-30 నిముషాలకల్లా మహాయాత్ర మైదానం నుంచి ప్రారంభమైంది. ప్రదర్శన అగ్రభాగాన, ఎనిమిది మంది, పొడవాటి కర్రలకు తగిలించిన పెద్ద పెద్ద జండాలను చేత ధరించి నిలిచారు. వారి వెనుక "పార్లమెంటుకు మహాజ్ఞాపన పత్రం" అన్న పదాలు కట్టిన ఓ పెద్ద శకటం, దాని మీద లక్షలాది సంతకాలున్న కాగితాల కట్టలున్నాయి. శకటం వెనుక పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యులు అగ్ర పంక్తిలా నిలబడ్డారు.

[illegible] ఢిల్లీనగర ప్రదర్శకులు నిలబడారు. ఢిల్లీ కార్మికులు ప్రదర్శనల్లో పాల్గొంటుండా, వారెవరైనా [illegible]. వారి యజమానులు నానా టంటాలూ పడ్డారు. చేంబర్‌ ఆఫ్‌ కామర్సు, యజమానుల సంఘమూ, కార్మికులకు సెలవివ్వవద్దనీ, మహాయాత్ర రోజున కార్మికులు గైరుహాజరైతే నోటీసివ్వకుండా సమ్మె చేసినట్లుగా పరిగణించి 8 రోజుల వేతనాల నష్టానికి సరిపడ జుల్మానాలు విధింపమనీ తమ తమ యూనిట్లకు సర్క్యులర్లు పంపాయి.

అయితేనేం, ఢిల్లీ కార్మికులు ఈ బెదిరింపులను త్రోసిపుచ్చి వేల సంఖ్యలో ప్రదర్శనలో కలిశారు. వారిలో కంటికి నదురుగా కనిపించింది బ్యాంకు ఉద్యోగులు. ఢిల్లీ ప్రదర్శనల్లో మహిళల శాతం కూడా అధికంగానే వుంది.

ప్రదర్శకులు విరివిగా వాడిన నినాదం "దేశ్‌ కీ రక్షా హమ్‌ కరేంగే, హమ్‌ కరేంగే" (దేశాన్ని మేము రక్షిస్తాం, మేము రక్షిస్తాం) అన్నది. బ్యాంకుల, నూనె కంపెనీల జాతీయకరణను కోరుతూ, ధరలను అదుపులో పెట్టాలని డిమాండు చేస్తూ నినాదాలు మిన్నుముట్టాయి. లాభాలపై పరిమితి విధింపును కోరుతూ, నిర్బంధ డిపాజిట్ల పథకాన్ని, బంగారంపై కంట్రోలు ఆర్డరును, అధిక పన్నులను రద్దుచెయ్యాలని డిమాండ్‌ చేస్తూ నినాదాలు మార్మోగాయి.

ప్రదర్శకులందరూ విరివిగా వాడిన మరో నినాద సారాంశం - పేదప్రజలను దోచి టాటాలూ - బిర్లాలూ తెగ బలుస్తున్నారని. పంజాబ్‌ ప్రదర్శకులు "మనమంతా జనమంతా, ఒక్కటై. మహోజ్వల భవితకై పోరుతాం, సాధించి తీరుతాం" అని అర్థం వచ్చే నినాదాన్ని గేయ రూపంలో ఎలుగెత్తి చాటారు.

కొందరిచేత "కమ్యూనిస్టులచేత ఢిల్లీ ముట్టడి"గా అభివర్ణించబడిన యీ ప్రదర్శనను తిలకించడానికి మార్గమంతటా, యిరువంకలా, జనం బారులు తీరి నిలబడ్డారు. అలా చేరిన ప్రేక్షకుల్లో పలువురు విదేశీయులు కూడా వున్నారు. వారిచేతుల్లో మూవీ కెమేరా లున్నాయి. ప్రజల మహాప్రదర్శనను వారు తమ మూవీ కెమేరాలతో శాశ్వతంగా రికార్డు చేస్తున్నారు. ఒకచోట ముగ్గురు విదేశీ బౌద్ధ భిక్షువులు ఎంతో ఆసక్తితో అంతులేనట్లు సాగుతున్న ప్రదర్శనంతటా చూస్తున్నారు.

అంతర్జాతీయ పుట్టలైన గుత్తపెట్టుబడిదారీ పత్రికల ప్రచారాన్ని నమ్మే ఎవరైనా విదేశస్థుల కారోజున కనువిప్పు కలిగింది. ఇంకేముంది, భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీ పని ఖతమైపోయిందనుకునే వాళ్ళు ఈ జన ప్రవాహాన్ని, వారిలో వెల్లివిరిసే ఉత్సాహోద్రేకాలనూ, క్రమశిక్షణనూ చూసి విస్తుపోయారు. సోంబేరులైన భూస్వాములూ, దోచుకునే పెట్టుబడిదారులూ మినహాయించి, దేశం నాలుగుమూలల నుంచీ వచ్చిన ప్రజలను ఆ ప్రదర్శనలో వారు చూశారు.

మింటో రోడ్డు, కన్నాట్‌ సర్కస్‌, కన్నాట్‌ ప్లేస్‌ మీదుగా ప్రదర్శన పార్లమెంటు వీధిలో ప్రవేశించింది. ప్రదర్శనను చూసేందుకు గాను ప్రజలు పార్లమెంటు వీధిలో పేవ్‌మెంట్లపై క్రిక్కిరిసి నిలబడ్డారు. బ్యాంకు చౌకు దగ్గర ఢిల్లీ బ్యాంకు ఉద్యోగులు ప్రదర్శకులకు స్వాగతం పుష్పవర్షంగా, బ్యాంకుల జాతీయకరణను కోరే డిమాండ్లతో కూడిన బేనర్లు కట్టారు.

బ్యాంకు చౌకుతర్వాత, 60 గజాలవెడల్పు గల పార్లమెంటు వీధి, సర్దార్‌ పటేల్‌ విగ్రహం మొదలుకొని, పార్లమెంటు భవనం ఎదుట గల లార్డు ఇర్విన్‌ విగ్రహం దాకా సభాస్థలిగా మారిపోయింది. ప్రదర్శకులు రోడ్డుపైనే బైఠాయించారు. ఊరేగింపు చివర నున్న వారికి కూర్చునేందుకు చోటు లేక పక్క సందుల్లోకి మళ్ళుకోవాల్సి వచ్చింది.

ఊరేగింపు ఇర్విన్‌ విగ్రహం క్రింద నిర్మింపబడిన వేదికను చేరుకొనే సరికి, ప్రదర్శకులకు స్వాగతం చెప్పేందుకక్కడ కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు సిద్ధంగా వేచియున్నారు. పండిట్‌ నెహ్రూ కూడా పార్లమెంటు భవనంపై నిలబడి అంతులేని ఆ జనసముద్రాన్ని వీక్షించడం కనిపించింది.

1966 సెప్టెంబరు!

దేశ, విదేశీ గుత్తపెట్టుబడి దారులకు మాత్రమే తోడ్పడే ఇందిరాగాంధీ ప్రభుత్వ రాజీ విధానాలకు నిరసనగా వ్యక్తమైన పరిమాణంలో, క్రమశిక్షణలో, వైశిష్ట్యంలో అపూర్వమైన ప్రజాభిప్రాయ ప్రకటనే యీ మహా ప్రదర్శనం. ఈ మహాప్రదర్శనలో ఒకటిన్నర లక్షలమంది పాల్గొన్నారని అంచనా వెయ్యబడింది.

భారతకమ్యూనిస్టుపార్టీ చెయిర్మన్‌ శ్రీ ఎస్‌.ఎ. డాంగే మాటల్లో, పాలకులు తమ ప్రజావ్యతిరేక విధానాలను మార్చుకోవాలనీ, లేకుంటే గద్దె దిగాలనీ తుది హెచ్చరికను అందచేసేందుకే ప్రజలు రాజధానిలో ఆ రోజున సమావేశమయ్యారు.

ఇదేమీ ఉత్త హెచ్చరికకాదనీ, భారతదేశ కష్టజీవులు చేసిన గంభీరమైన హెచ్చరిక అన్న విషయాన్ని మహా ప్రదర్శన గట్టిగానే రుజువు చేసింది.

అయిదు గంటలపాటు రాజధాని నగర వీధుల్లో దీనికి అంతంలేదా అన్నట్లు జన ప్రవాహం సాగింది. ప్రదర్శకులు ఎంతో అలసిపోయినా కూడా తమ నాయకుల ఉపన్యాసాలను వినడానికి మరో రెండు గంటల పాటు హుషారుగా కూర్చున్నారు.

సువిశాల భారతదేశంలో నాలుగు మూలల నుంచీ వచ్చిన ఆ ప్రజల్లో అన్ని మతాలకు చెందినవారూ వున్నారు. అన్ని భాషలు మాట్లాడేవారూ వున్నారు.

పంజాబు, ఆంధ్ర రాష్ట్రాల రైతులున్నారు. దేశమంతటా గల కర్మాగారాల నుంచి పారిశ్రామిక కార్మికులున్నారు. తెల్లచొక్కా ఉద్యోగులున్నారు. అస్సాం, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలకు చెందిన తేయాకు తోటల కార్మికులున్నారు. కలకత్తా, బొంబాయి, మద్రాసు, బెంగుళూరులనుండి వచ్చిన మధ్యతరగతి ఉద్యోగులున్నారు.

ఉరకలేసే మినీ భారతదేశం

మహాయాత్రలో స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండే ఎండలో ఆరుమైళ్ళు నడవడంలో చేయూత కావలసిన ముసలమ్మలున్నారు. గొంతెత్తి నినాదాలిచ్చే యువతులున్నారు. తండ్రి వెంటపడ్డ పిల్లలున్నారు. ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మిక స్త్రీలు [illegible] తొక్కుతూ వచ్చారు. అలాగే బీటలు వారిన భూముల్లో మగవారితోపాటు చెమటోడ్చి పండించే రైతు స్త్రీలొచ్చారు.

వాస్తవానికి అదొక 'మినీ' భారతదేశం. తమ ఆశలను, ఆకాంక్షలను తీర్చడంలో విఫలమైన ఇందిరా ప్రభుత్వం రాజీనామా చెయ్యాలని కోరుతున్న భారతం. జాతి గౌరవాన్ని భ్రష్టుపట్టించి, దేశ ప్రయోజనాలను ద్రోహం చేయడంపట్ల ప్రజలు చేసిన నేరారోపణ అది.

ఆగస్టు 30 వ తేదీ మధ్యాహ్నానికల్లా [illegible] నుండి మొదటి బృందం న్యూఢిల్లీకి చేరుకుంది. అప్పటి నుండి ప్రదర్శకులు ఢిల్లీకి అన్ని పక్కలనుంచి ఏ వాహనం దొరికితే ఆ వాహనం రైళ్ళు, బస్సులు, లారీలు, సైకిళ్ళ పైన, చివరకు కాలి నడకన ఢిల్లీకి చేరుకోనారంభించారు. ఆగస్టు 31 సాయంత్రం నుంచి సెప్టెంబరు 1 ఉదయందాకా అన్ని రహదార్లూ ఢిల్లీకే అన్నట్లుంది పరిస్థితి...

సెప్టెంబరు ఒకటవ తేదీ ఉదయంనుంచీ ప్రదర్శకులు ఎర్రకోట దిశగా కదల నారంభించారు. ఆలస్యంగా వచ్చినవారు ప్రదర్శన శిబిరాలకు కూడా వెళ్ళకుండా నేరుగా ఎర్రకోటకు వెళ్ళారు. ఉదయం పదిగంటలయ్యేసరికల్లా చారిత్రాత్మకమైన ఎర్రకోట ముందరి మైదానమంతా బారులు తీరుతున్న ప్రదర్శకులతో మహా కోలాహలంగా వుంది.

ఎర్రకోట ఉత్తరంగా ముందు ప్రదర్శకుల చేతుల్లోని ఎర్రజెండాలూ, బేనర్లూ కాంతివంతంగా మెరుస్తున్నాయి. కోటపై నుండిచూస్తే ఎక్కడో మధ్య మధ్య కొద్దిమేర పచ్చిక కనిపిస్తోందే తప్ప మిగిలినదంతా సర్వత్రా తెల్ల జెండాలో, నీలం బేనరో మినహాయించి ఎరుపుమయంగా కనిపిస్తోంది.

ఊరేగింపు 11-30 కే - అనుకున్న దానికి ఓ అరగంట ముందే - ప్రారంభమయింది. ప్రదర్శన అగ్రభాగాన "భారత కమ్యూనిస్టుపార్టీ" అన్న పదముంచి రెండు ప్రక్కలా [illegible] బారులు తీరింది ...

పార్టీ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు ప్రదర్శనకు నాయకత్వం వహించారు. ఆయన వెనుక [illegible] జాతీయ సమితి బారులు తీరింది. అటుతర్వాత అక్షరక్రమంలో రాష్ట్రాలవారీగా ప్రదర్శకులు అయిదు వరుసలుగా బారులు తీరారు.

పోరాటాల మధ్యనుండి ప్రదర్శకులు

మొట్టమొదట నీలం రాజశేఖరరెడ్డి, రాజబహాదూర్‌ గౌర్‌, వై.వి. కృష్ణారావుల నాయకత్వాన, ఆంధ్ర విభాగం సాగింది. ఢిల్లీకి సమీప రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్‌, పంజాబు రాజస్థాను, హర్యానాలను మినహాయిస్తే ఆంధ్ర విభాగమే పెద్దది.

అటుతర్వాత, (ఇటీవలనే తిండికోసం పోరాటం జరుపుతున్న ప్రజలపై కాంగ్రెస్‌ ప్రభుత్వం దౌర్జన్యకాండ జరిగిన) అస్సాం రాష్ట్ర కామ్రేడ్సు నిలబడ్డారు. పలువురు పార్టీ నాయకులూ, కార్యకర్తలూ యింకా జైళ్ళలోనే వున్నారు. అయినా కూడా ఆ రాష్ట్రంనుండి [illegible] నాయకత్వాన పెద్దబృందమే వచ్చింది.

బీహారులో ఆగస్టులోనే ఆహారంకోసం జరిగింది. అక్కడి నాయకుల్లో అత్యధిక సంఖ్యాకులూ, కార్యకర్తలూ ఇంకా జైల్లోనే వున్నారు. అటువంటి బీహారు ఇంద్రదీప్‌ సిన్హా నాయకత్వాన గణనీయమైన సంఖ్యలోనే ప్రదర్శకులను పంపింది.

గుజరాత్‌ విషయమూ అంతే. విదేశీ నూనె కంపెనీల జాతీయం కోసమూ, మ్యునిసిపల్‌ స్మారక చిహ్నం విషయంలోనూ జరిగిన పోరాటంలో అక్కడి నాయకత్వమంతా జైళ్ళలోవుంది.

పార్టీ యింకా అరంభదశలోనే వున్న జమ్మూ-కాశ్మీర్‌ రాష్ట్రంనుంచి కూడా ఒక బృందం వచ్చింది, అలాగే పంజాబ్‌ రాష్ట్రం భాషా ప్రయుక్తంగా విభజింపబడగా ఏర్పడ్డ హర్యానా, హిమాచల ప్రదేశ్‌ల నుంచి కూడా బృందాలొచ్చాయి.

కేరళ, మధ్యప్రదేశ్‌, మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌, ఒరిస్సా, పంజాబు రాజస్థాన్‌, తమిళనాడు, త్రిపుర, ఉత్తరప్రదేశ్‌, పశ్చిమ బెంగాలు, చివరకు ఆతిథ్యమిచ్చే ఢిల్లీ. ఈ వరుసన దళాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి.

ఈ రాష్ట్రాల కమిటీలన్నీ యిటీవలనే పెద్ద పెద్ద పోరాటాలు నిర్వహించియున్నాయి. లేక ఇంకా పోరాటాల్లో నిమగ్నమై వున్నాయి. కొన్ని రాష్ట్రాలు, కేరళ బంద్‌, ఆంధ్ర బంద్‌, బెంగాలు ఆహారాందోళనవంటి పోరాటాల కోసం తయారవుతున్నాయి.

చాందినీచౌక్‌, ఫతేపురీ, లాల్‌కువాఁ, అజ్మీరిగేట్‌, థాంప్సన్‌రోడ్డు, కన్నాట్‌ప్లేస్‌, పార్లమెంటు వీధి మీదుగా మహాయాత్ర సాగింది. చాందినీచౌక్‌ ఎర్రజెండాలతోను, బేనర్ల తోను అలంకరింపబడింది. లాల్‌కువాలో ప్రదర్శకులపై పువ్వులు జల్లబడ్డాయి.

ప్రదర్శన సాగిన ఆరుమైళ్ళ పొడవునా దారికిరువంకలా వేలాది ప్రజలు నిలబడి తిలకించారు.

ప్రదర్శకులిచ్చిన నినాదాలకు వారి హృదయాలు ప్రతిస్పందించాయనటంలో సందేహం లేదు.

అత్యంత ఆకర్షణీయంగా, ఉత్తేజకరంగా సాగిన వూరేగింపది. ప్రతి యిద్దరు ప్రదర్శకుల్లోనూ ఒకరి చేతిలో జెండా వుంది. వందలాది బేనర్లు ప్రజల డిమాండ్లను, ప్రతిబింబించాయి. అలాగే ప్లే కార్డులూ, నినాదాలూను.

ప్రదర్శకుల చేతుల్లో కాంగ్రెస్‌ దుష్టపాలనకు సంబంధించిన వివిధ అంశాలను బహిర్గతం చేసే అనేక వ్యంగ్య చిత్రాలు కూడా వున్నాయి.

1973 మార్చి 27

రాజధాని నగరంలో యింతకన్న పెద్ద సమావేశాలే జరిగియుండవచ్చును గాక, కష్టజీవులింతమంది పాల్గొన్న యింత పెద్ద ప్రదర్శన, ఇంతటి విస్తృత ప్రాతినిధ్యం గలిగి, యింత సమరశీలమైన, యింత ఆకర్షణీయమైన ప్రదర్శన ముందెన్నడూ జరిగి యుండలేదు.

మొత్తం జాతి జాతే తరలి వచ్చిందా అనిపించింది. దేశం నలుమూలల నుండి ప్రజలొచ్చారు.

ఫ్యాక్టరీలనుండి, బజార్లనుంచి, గనుల నుండి కార్మికులొచ్చారు. విద్యార్థులు, వ్యవసాయ కార్మికులూ వచ్చారు. మిగిలిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖవ్యక్తులూ వారితోపాటు, తెల్లచొక్కాయిల్లాసంబద్ధ మధ్య తరగతి వారొచ్చారు.

ఉప్పెనగా తోసుకొచ్చే జన సముద్రం 'గరీబీ హటావో' నినాదాన్నీ ఇతర వాగ్దానాలనూ ప్రభుత్వం అమలు జరపాలని, గుత్తపెట్టుబడిదారుల, భూస్వాముల దోపిడిని అరికట్టాలనీ, ఆకాశమంటే ధరలను అదుపులో పెట్టాలని, జాతీయ సంపదను ఉత్పత్తి చేసే శ్రమజీవుల హక్కులను కాపాడాలని నినాదాలిచ్చింది.

ప్రదర్శకుల సంఖ్య అంచనాలన్నింటినీ మించిపోయింది. అయిదులక్షలమందికి పైగా వున్నారని అంచనా వెయ్యబడింది. ప్రదర్శన ఒకానొక కేంద్రం దాటివెళ్ళడానికి అయిదున్నర గంటలు పట్టిందని అంచనా. అనుకూల ప్రాంతాన్ని చేరుకోడానికిగాను నేరుగా సభాస్థలానికి వెళ్ళిన వారూ కొందరున్నారు. మండే ఎండలో ప్రదర్శనలో చివరికంటా పోలేకపోయినవారూ వున్నారు.

రోడ్ల కిరువంకలా వేలాదిగా గుమిగూడిన ప్రదర్శకుల ఉత్సాహంతో ఉత్తేజితులయి అప్పుడప్పుడు తామూ ఊరేగింపులో చేరిపోయిన ఘటనలుకూడా లేకపోలేదు. ఇళ్ళ కప్పులమీద నిలబడి ప్రదర్శనను తిలకించినవారు వేలాదిగా వున్నారు.

ప్రదర్శనలో ఢిల్లీ పౌరులు 40 వేల మందికి పైగా పాల్గొన్నారు. అంచనాలన్నింటినీ తలక్రిందులు చేశారు. రాజధానికిచెంది 5000 మందికి పైగా బ్యాంకు ఉద్యోగులు మధ్యాహ్నంపూట సమ్మె చేసిమహాయాత్రలో కలిశారు.

ఢిల్లీలోనూ, ఢిల్లీ చుట్టుపట్ల ప్రాంతాల్లోనూ వున్న పారిశ్రామిక కార్మికులుకూడా పెద్దసంఖ్యలో ప్రదర్శనలో చేరారు.

ప్రదర్శన సరిగ్గా 12 గంటలకు ప్రారంభం కావాల్సివుంది. కాని అర్ధరాత్రి 12 గంటలకు ముందే ఎర్రకోట ముందరి మైదానం జనంతో కిక్కిరిసిపోయింది.

జనాన్ని బారులు తీర్చడం దాదాపుగా అసాధ్యమే అయింది. కాగా అనుకున్న దానికంటే ప్రదర్శన ఓగంట ముందే బయలదేరాల్సివచ్చింది, అప్పుడిక పొట్లు కాల్చడంతో యూనిఫారాల్లో వున్న వలంటీర్లు పతాకముందువరుసై అడుగుపెట్టారు.

బ్రహ్మాండమైన ఎర్రజెండాలు చేబూని 20 మందికి పైగా వలంటీర్లు ప్రదర్శన అగ్రభాగాన నిలిచారు. ఖాకీ నిక్కర్లూ, ఎర్ర చొక్కాయిలూ ధరించిన పురుష వలంటీర్లూ, తెల్లచీరలూ ఎర్ర [illegible] ధరించిన మహిళా వలంటీర్లూ మూడు వరుసల్లో ముందుకు [illegible] ఆ వెనుక గల మానవప్రవాహానికి అంతమన్నట్లే లేదు.

రాజధాని ప్రజలు మార్చి 27న తిలకించిన ప్రదర్శన అంతటి పెద్ద, సుసంఘటిత, సుశిక్షిత ప్రదర్శనను అంతకు ముందెన్నడూ చూడలేదు. ఈ సందర్భంగా మరో ఆసక్తికరమైన అంశాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలి. ఈ వలంటీర్లందరూ దేశం నలుగుదిక్కుల నుండీ వచ్చినవారు. అంతకు ముందెన్నడూ కలిసి రిహార్సలు వేసుకునే అవకాశంలేని వారు.

బ్యాండు మేళాలు విప్లవ గీతాలను వాయిస్తుండే, ఆ ధ్వనులు, ప్రదర్శన మార్గంలో ప్రతిధ్వనిస్తున్నాయి. ఆ గేయాలు అంతకు ముందెన్నడూ లేనంత విశేషార్థాన్ని, ప్రగాఢ విశ్వాస బలిమిని సంతరించుకున్నట్లు తోచింది. రాజధానిలో పలువురు ఆ విప్లవ గేయాలను తమ జీవితాల్లో ప్రప్రథమ పర్యాయం విన్నారు. ప్రదర్శకులు తమతో తెచ్చుకున్న సంప్రదాయ సిద్ధమైన వేలాది స్థానిక సంగీత సాధనాలను, మద్దెళ్ళనూ, డప్పులనూ వాయించారు.

వలంటీర్ల వెంబడే పార్టీ నాయకులూ, అఖిల భారత రైతు, కార్మిక, యువజన, విద్యార్థి వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులూ వచ్చారు.

వారి తర్వాత కాకలు తీరిన కమ్యూనిస్టుపార్టీ వృద్ధ యోధులు - గంగాధర అధికారి, సోహన్‌సింగ్‌ జోష్‌, ఎస్‌.వి. మిరాజ్‌కర్‌, తదితరులూ చక్కగా అలంకరింపబడిన జీపులో వచ్చారు.

అక్షరక్రమంలో ఆయా రాష్ట్రాలకు చెందినవారు వచ్చారు. ఆతిథ్యమిచ్చే ఢిల్లీ వారు చిట్టచివర నిలిచారు...

మార్గమంతా ఎరుపుమయమే. చిన్న, పెద్ద ఎర్రజెండాలు చిరుగాలికి రెపరెపలాడుతుంటే ఎర్ర సముద్రంలో చిరుతరగలు లేచి పడుతున్నట్లుంది. ప్రదర్శకుల దుస్తులు వివిధ వర్ణాల ఎర్రని భిత్తికమీద చిత్రించబడినట్లు కనిపిస్తున్నాయి. నినాదాలు వ్రాయబడిన వేలాది తెల్లబేనర్లూ, ప్లేకార్డులూ కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ప్రదర్శన సాగిన వీధులన్నింటిలోనూ అడ్డంగా ప్రదర్శన. నినాదాలు వ్రాయబడిన పెద్ద పెద్ద బేనర్లు కట్టబడ్డాయి. ఎర్రజెండాలు అలంకరింపబడ్డాయి.



మండూకోపనిషత్‌

—ఉప్పిరెడ్డి పద్మనాభరెడ్డి

ప్రభూ!
మానవ జాతకలయిక కేవలయు సార్వభౌమా!
ఒక్కసారి వీక్షించండి:
దాలిగుంట నుండి ఆకాశగంగ దాకా
విరబూసిన శతదళంలాంటి
ఈ లోకాన్ని చుట్టివేస్తోన్న
అరుణారుణ రాగ స్థగిత ఆశా
బాహుమయూఖాలు!
యుగాంతాల నుండి దిగంతాలకు సాగిన
ఈ సామ్యవాద [illegible]
గ్రహాంతరాలను పలకరిస్తోందనీ,
విశ్వాంతరాళంలో సమతా
సుమ పరిమళాలు విరజిమ్ముతోందనీ,
సమ సమాజ స్వాదు ఫలరాశికై
[illegible] ఎర్ర పుంఖాంకురితమై
స్వాగతం చెబుతోందనీ,
మీ పెద్దరికాన్ని కాలరాస్తోందనీ,
మీ [illegible] గేలి చేస్తోందనీ,
మీరు కట్టని నూతి లోతుల్లోంచి,
మీరు [illegible] సీటి పూటల్లోంచి.
ఎందుకలా మిర్రి మిర్రి చూస్తారూ?
ఏ వేదాల సాక్ష్యాధారాలతో దాన్ని
నిందిస్తారూ?
ఏ పురాణాల శిక్షాస్మృతుల్లో దాన్ని
బంధిస్తారూ?
మేలినవారి కఠోర ఆజ్ఞాపాలనలా
ప్రేలిన యువకుల గుండెల్లో కుంపటిలా,
ఏ సమస్యలేని మీ రామరాజ్య ప్రాపకంలో
మీ కీర్తిని పెంచే సీతా పరిత్యాగ
వ్యాపకంలా,
మీ కనుసన్నల్లోంచే
బ్రతుకు పేర్చుకొందది.
అహూ హం మీ చూపుపట్టుకు ప్రేళ్ళాడే
అనాధ దేవుళ్ళా,
కేవలం మీ ఆనందం కోసమే అల్లుకొన్న
కోకిలా నిఘంటాల్లా,
మీ అహానికి విరహానికి. విశృంఖలత్వానికీ,
పంజామరలు వీచే పండితమ్మాధుల్లా,
మీ అడుగులకు మడుగులొత్తే
నమ్మకాల ద్వారపాలకుల్లా,
బ్రతికి పిలవొచ్చుకుందది.
కలుగు పడలేని మీ నీడ గుడిసీ,
వెలుగు చూడలేని మీ పుట్టిముడిసి,
ఎంతకూ అరగని మీ అహంకారాన్నీ,
రేపటి మీ కోర్కెల కేటలాగు పెరగటానికి
సమస్త [illegible] మీ
వెకిలితనాన్ని,
చూస్తూ మొదిగింది;
ఈ చీకటి గుయ్యారంలోంచి చిక్కటి
వెన్నెల్లోకి,
చిక్కటి వెన్నెల్లోంచి సంకీర్ణ
విద్యున్మాలికా శ్రేణుల్లోకి,
విద్యున్మాలికా శ్రేణుల్లోంచి నీ కలలతో
చెక్కిన కాంతిసౌధాలపైకి,
స్వేచ్ఛగా క్రాంతి గీతాల్ని పాడుకుంటూ,
[illegible] శాంతి కపోతాల్ని పిలుచుకుంటూ,
[illegible]
కట్టుకుక్కల్ని చేసే సుందరీ జాలాన్ని
ఛేదించి
నిన్నూ నన్నూ చరితార్థుల్ని చేసే;
సమ సమాజానికి యింద్రధనుః
సోపానాల్ని నిర్మించుకొంటూ.

ద్రవ్యోల్బణం అదుపు - నిజానిజాలు

ఆర్థికాభివృద్ధి రేటు, జాతీయాదాయం పడిపోయి నోట్ల చెలామణి పెరిగిపోయినప్పుడు, డబ్బుకు విలువపడిపోతుంది. ధరలు పెరుగుతాయి, నిరుద్యోగం హెచ్చుతుంది. ఈ దుష్ఫలితం పెట్టుబడిదారీ దేశాలన్నింటినీ వెన్నాడుతోంది. పెట్టుబడిదారీ అభివృద్ధిపంథాను అనుసరిస్తున్న భారతదేశానికి ఇందులో మినహాయింపేమీ లేదు.

అయితే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీదేశాలు తమ భారాన్ని బడుగుదేశాలపైకి నెట్టడానికి ప్రయత్నించడం, బడుగు దేశాలు తమ ముడి సరుకులకు గిట్టుబాటు ధర డిమాండు చేయడం చూస్తున్నాం. ఫలితంగా పెట్టుబడిదారీ దేశాలూ, తృతీయ ప్రపంచం అనబడే వర్ధమాన, నవ స్వాతంత్ర్య దేశాలకు మధ్య రోజురోజుకీ వైరుధ్యం పెరుగుతోంది. అమెరికా బెదిరింపులను సైతం ఈ దేశాలు లెక్క పెట్టడం లేదు. ఆ మేరకు వర్ధమానదేశాలు ఐక్యత ప్రదర్శిస్తున్నా, పెట్టుబడిదారీయేతర పంథాను అనుసరించడానికి అందరూ సంసిద్ధం కావడంలేదు. కాని ఈ దిశలో అరకొర చర్యలు తీసుకొంటున్న వారూ లేకపోలేదు.

ద్రవ్యోల్బణ దోరణి "ప్రపంచ వ్యాపిత లక్షణ"మని భారత ప్రభుత్వం గత సంవత్సర మంతా ప్రచారం చేసింది. అంటే తన ఉద్దేశం పెట్టుబడిదారీ ప్రపంచమని వివరణ లిచ్చిన సందర్భాలూ లేకపోలేదు. అత్యవసర పరిస్థితి ప్రకటన దరిమిలా తీసుకున్న తీవ్రచర్యల ఫలితంగా ద్రవ్యోల్బణ దోరణిని వెనక్కు మళ్ళించ గలిగామని ఇప్పుడు ప్రకటిస్తోంది. గణాంకశాల లెక్కలుచూస్తే ఇది నిజమేనన్న అభిప్రాయం కలుగుతోంది. అయితే వాస్తవం ఏమిటి? టోకుధరల్లో తగ్గుదల సామాన్య ప్రజలకు పూర్తిగా అందుతోందా? అన్న విషయాలను పరిశీలించుదాం.

గత 15 సంవత్సరాలలో టోకు ధరలు మూడు రెట్లు పెరిగాయి. టోకు ధరల సూచిక (అన్నిరకాల వస్తువులకు కలిపి) 1960-61 లో 100 గా భావించి లెక్క గడితే, 1970-71 లో 180.6 పాయింట్లకూ, 1974-75 లో 306.3 పాయింట్లకూ పెరిగింది. 1973-74 తో పోల్చితే 74-75 లో 12 పాయింట్లు పెరిగింది. ద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యల ఫలితంగా 1975 అక్టోబరు 18 నాటికి ఇందులో పెరుగుదల గత సంవత్సరంలో పోల్చితే 1.6 శాతం మాత్రమే. ఇది చూడటానికి నిజంగా ఆశావహ పరిణామం కాని ఈ తగ్గుదల ఎంత మేరకు వాస్తవికంగా వుందో పరిశీలిస్తే [illegible] వెల్లడవుతాయి.

వ్యవసాయ ఉత్పత్తుల్ని తీసుకుంటే ఆహార పదార్థాల టోకు ధరలు 1974 అక్టోబర్లో 431.4 పాయింట్లుకాగా 75 అక్టోబరులో 392 పాయింట్లకు తగ్గింది. ఇదే కాలంలో నూనెగింజల టోకు ధరలు 390.6 పాయింట్ల నుండి 293.2 పాయింట్లకూ, నార వస్తువుల ధరలు 267.8 పాయింట్ల నుండి 236.3 పాయింట్లకు తగ్గింది. అంటే ఆహార పదార్థాల టోకు ధరలు 72 పాయింట్లు నూనె గింజల టోకు ధరలు [illegible] పాయింట్లు, నార వస్తువుల ధరలు 41 పాయింట్లు తగ్గింది.

టోకు ధరలు పడిపోయిన దామాషాలో రిటైల్‌ ధరలు తగ్గలేదన్నది మన జీవితానుభవం. అంటే ఈ తగ్గుదలవల్ల లాభపడింది ఎవరు? పండించే రైతా? అంటే కాదని పై అంకెలే రుజువు చేస్తున్నాయి. వాస్తవంలో దీనివల్ల లాభపడింది టోకు వ్యాపారాన్నిఅజమాయిషీ చేసే గుత్త పెట్టుబడిదారులు.

పారిశ్రామిక గుత్త పెట్టుబడిదారులు మాత్రం ఈ కాలంలో నష్టపోయిందికించిత్తు లేదు. దాదాపు పారిశ్రామిక ఉత్పత్తులన్నింటి ధరలూ పెరిగాయని ప్రభుత్వలెక్కలే చెబుతున్నాయి. ఈ లెక్కల ప్రకారం ఒక్క వస్త్రాల టోకు ధర మాత్రం కొద్దిగా - అంటే 248.4 పాయింట్ల నుండి 223.2 పాయింట్లకు తగ్గింది. పంచదార టోకు ధర 1974 అక్టోబరులో 343.3 పాయింట్లుకాగా 1975 అక్టోబరుకు 398.4 పాయింట్లకు పెరిగింది. ఇదేకాలంలో మోటారు వాహనాల టోకు ధర 282.6 నుండి 219.5 పాయింట్లకు, బొగ్గుధర 244.3 నుండి 341.9 పాయింట్లకు, [illegible] ధర 357.3 నుండి 423.4 పాయింట్లకు ఇంధనం, విద్యుచ్ఛక్తి ధర 320.4 నుండి 361.6 పాయింట్లకు పెరిగింది.

వ్యవసాయ ఉత్పత్తుల ధరల్లో తగ్గుదల, పారిశ్రామిక ఉత్పత్తుల ధరల్లో పెరుగుదలను సరాసరి చేసి సగటు ధరలు తగ్గినట్టు ఆర్థికవేత్తలు చూపుతున్నారు. దీన్నబట్టి తెలేదేమిటంటే రైతు పరిస్థితి కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి చందంగా వుంది. సామాన్య మధ్యతరగతి ప్రజలు, శ్రామిక ప్రజలకు నిత్యజీవితావసర వస్తువుల ధరల్లో తగినంత మేరకు తగ్గుదల లభించడంలేదు. ఒక వస్తువు ధర కొంచెం తగ్గితే, ఆ మేరకు మరో వస్తువు ధర పెరిగి కూర్చుంటోంది. ఫలితంగా ప్రజల్లో అసంతృప్తి పెరుగుతూంది. అత్యవసర పరిస్థితి దరిమిలా ప్రభుత్వం తీసుకున్న చర్యలను [illegible] అసంఖ్యాక ప్రజానీకం సైతం ఆందోళన చెందుతున్నారు.

దీనికితోడు ద్రవ్యోల్బణం కొంత తగ్గుముఖం పట్టడానికి మరికొన్ని కారణాలున్నాయి. అవి అదనపు వేతనాల నిర్బంధ డిపాజిట్‌, బోనసు తగ్గింపు వంటి చర్యలు. అదిగాక సామాన్య మానవునిపై అదనపు పన్నుల ద్వారా ప్రభుత్వం వసూలు చేసిన రు 1048 కోట్లు. దీనివల్ల జనసామాన్యమైన ప్రజల కొనుగోలు శక్తి ఆ మేరకు తగ్గింది. ఫలితంగా మార్కెట్లో మాంద్యం పెరుగుతోంది. ఇది రోగమొకటైతే మందొకటిచేసినచందంగావుంది.

విదేశాల నుండి లభించిన రు. 649 కోట్ల సహాయం కూడా ధరల్ని కొంత అదుపులో వుంచడానికి తోడ్పడింది, కాని ఈ సహాయం లభించకపోతే 1974-75 లో తీసుకున్న ద్రవ్యసంబంధమైన చర్యలు చాలా తక్కువ ప్రభావాన్ని కలుగజేసివుండేవి అని రిజర్వు బ్యాంకు పేర్కొన్నది.

భారాన్ని ఒకరిపై నుండి మరొకరిపైకి నెట్టడంద్వారా సంక్షోభాన్ని పరిష్కరించాలని ప్రయత్నించడం బూర్జువావర్గ సహజలక్షణం. కాని ఇది [illegible] పద్ధతి అని అనేకదేశాల పరిస్థితి రుజువు చేస్తోంది.

రాజుల్నికొట్టి, గద్దలకువేసే ఈ పెట్టుబడిదారీ విధానాన్ని విడనాడకుండా తాత్కాలిక పరిష్కారాలతో ఒడ్డెక్కేస్తాం అనుకుంటే అది భ్రమే అవుతుంది.

— సంబ్బారావ్‌

జైకొట్టి ముందుకే సాగిపోదామురా

జైకొట్టి ముందుకే సాగిపోదామురా
పార్టీకి జై యంచు జేజేలు కొట్టరా॥
ముందుగా మనపార్టీ
మూల సిద్ధాంతాలు
స్వర్ణాక్షరముల ఎర్ర
సిద్ధులు వ్రాసిన
అమరశిల్పులు మార్క్సు
అల ఏంగెల్సులకు ॥జై॥

పారిస్‌ కమ్యూనులో
వీరాగా వీధుల్లో
కార్మికుల రక్తములో
తెంపు ఎక్కిన జెండ
మాస్కోలో [illegible]
ఎత్తగా [illegible] ॥జై॥

మారు రష్యా ప్రోవ
జయఘోష మ్రోగించి
ఎనలేని త్యాగాలు
ఎన్నో ఎన్నో చేసి
ఎర్ర నక్షత్రమై
వెలుగొందు చైనుకు ॥జై॥

ఎర్ర నక్షత్రాన్ని
ఏమరక చూపుచూ
నిబ్బరముగ ముందుగా
సాగిపోవుచున్న
సోదర పార్టీల
సౌహార్దముతోడ ॥జై॥

గదరు వీరుల నుండి
కయ్యూరు వరకును
పంట భూముల మధ్య
ఫ్యాక్టరీ మూలలో
ఎర్ర పూవులై
ఎత్తగా మనపేరు ॥జై॥

దున్నువానికే భూమి
కష్టజీవికి తిండి
కావాలి మాకని
కదనములో ఒరిగిన
తెలుగు యోధుల కిదె
తర్పణము కన్నీరు ॥జై॥

పాపమే తమదని
లాభమే పాపియని
పేదవారల మధ్య
ప్రాణాలు వదలిన
అమరవీరుల బాట
[illegible] ॥జై॥

మన పార్టీ కెప్పటికి
మన పార్టీ బలమిది
మనమాట మనబాట
మన ప్రజకు వెలుగా
అరమరలే లేక
అంత ముమ్మందుకే ॥జై॥

[illegible]
మాపార్టీ కీనాడు
[illegible]
[illegible]
[illegible]
[illegible] ॥జై॥

—వి. ఆచార్యులు

మహానగరం

నవల

పూరణ్

జరిగిన కథ

[అదొక మహానగరం. మహోన్నత భవనాలకు, మురికివాడలకు నిలయం. సూరజ్ అనే పత్రికా రచయిత (దయాసాగరంగారి లక్ష్మీపేట) అనే మురికివాడలో తాండవించే దరిలేని దారిద్ర్యాన్ని ఫోటోల్లో బంధించి, అక్షరాల్లో పొదిగి, 'శంఖారావం' పత్రికలో బయట పెట్టాడు.

సూరజ్‌ను వచ్చి తనను కలుసుకోవలసిందిగా దయాసాగరం కబురు చేశాడు. ఆఫీసు కొచ్చిన సూరజ్‌కు పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు పదవిని, నెలకు పద్దెనిమిది వందల జీతం, ఫ్రీ క్వార్టర్స్, ఫ్రీ కారు అంటూ ఆశ చూపాడు దయాసాగరం.

తన భార్య 'ఆశ' పేదతనం భరించలేక పుట్టింటికి వెళ్ళిపోవడం సూరజ్‌కి జ్ఞాపకం వస్తుంది. ఆశతో సంప్రదించి మరి మరుసటిరోజు సాయంత్రంలోగా జవాబు చెప్పమని దయాసాగరం హెచ్చరించడం అవునని కాదని అనకుండా సూరజ్ బయటికి వచ్చేశాడు. 'పరవాలేదు' అనుకున్నాడు దయాసాగరం.

విమానంపై యింటికి బయలుదేరిన సూరజ్ ప్రక్కనే కూర్చున్న ముసలాయనకు గుండెనొప్పి వచ్చింది. మరో సీటువున్న వ్యక్తి ముసలాయన వద్దకువచ్చి ఆయన గుండె నిమురసాగాడు. సూరజ్ అతని సీట్లో పోయాడు. మధ్యలో బెల్టు [illegible] ముసలాయన గుండె ఆగి చనిపోయాడు

సూరజ్‌ను పోలీసులు ప్రశ్నించి విడిచిపెట్టారు.

విమానంలో శ్యామ్ అనే వ్యక్తి సూరజ్‌ని డిన్నర్‌కు ఆహ్వానించాడు

విమానంనుంచి ఓ పెద్ద పెట్టెతో దిగిన జోసెఫ్ దొంగసారా చేరవేసే కార్యక్రమం [illegible] నిర్ణయించుకున్నాడు

పత్రిక ఎడిటరుతోసహా తనను కొనేందుకు ప్రయత్నం జరుగుతోందని సూరజ్ చెప్పాడు.

గంభీరంగా ఆలోచిస్తూ ఫోన్ డయల్ చెయ్యసాగాడు — ఇకచదవండి]

వేధిస్తున్న ప్రశ్న —

ఆ వీధిలో అదొక పెద్ద భవనం. మూడంతస్తుల ఆ భవనంలో క్రింది అంతస్తులో షో రూమ్స్ వున్నాయి. రెండవ అంతస్తులో బ్యాంక్ వుంది. మూడవ అంతస్తులో లాయర్ హరిశ్చంద్ర ప్రసాద్‌గారి నివాసం. అసలాయన వంటి పెద్ద వకీలో లేక పెద్ద డాక్టరో తప్ప ఆ భవనంలో వుండలేరు. లాయరుగారు ఒంటరివారు భార్య చనిపోయింది. ఆయన బట్టతల నిగారింపులో ముఖం చూసుకో వచ్చని స్నేహితులు వేళా కోళం చేస్తుంటారు.

టిఫిన్ చేసి కాఫీ (టీ) ఆయన [illegible] తాగుతున్నారు. ఆయన ముఖంలో తృప్తి తాండవిస్తోంది. ఆ విశాల భవనంలో పెద్ద డైనింగ్ హాలులో ఆయనకు ఒంటరిగా భోజనం చేయటం ఎంతో బాధగా వుండేది. కాని కూతురు ఆశ భర్తతో పోరాడి వచ్చి నప్పటినుండి కొంచెం తృప్తిగా భోజనం చేయగల్గుతున్నారు. అలా అని అల్లుడితో పూర్తిగా తెగతెంపులు చేసుకోవాలని ఆయన అంగీకరించరు. 'పోనీ కూతురును అతని దగ్గరకు పంపిస్తారా' అంటే అక్కడ ఆమె కష్టపడటం సహించలేదాయన పితృ హృదయం. అల్లుణ్ణే వచ్చి వుండమంటే స్వతంత్రాభిప్రాయాలుగల [illegible] అలా వుంటాడా? వుండడయె! ఏమిటీ సమస్యకు పరిష్కారం. ఆయన ఆలోచనను భంగపరుస్తూ ఫోను మ్రోగింది.

రిసీవర్ ఎత్తి "హలో! అవును. ఎవరు కావాలి... ఓహో... ఆశ కావాలా?" అని తల పక్కకు తిప్పి, "ఆశ కావాలనుకొని మనిషి, పెళ్ళాం వస్తే మొగుడూ వుంటాడు" అనుకొని, పైకి "అమ్మా! ఆశా!" అని పిలిచారు.

అంతలోనే 'పెడల్‌పుష్ ప్యాంట్'లో పూవులా వున్న ఆశ వచ్చి నిలబడింది.

"ఏం డాడీ!"

"ఫోన్ నీకే వచ్చింది"

ఆ రాత్రి వేళ ఫోన్ యెక్కడ నుండి వస్తుందో ఆమెకు బాగా తెలుసు. బహా తండ్రిని అభినందించాలని గోముగా గారాబంగా "అబ్బా ఎవరు డాడీ!" అంది ఆశ.

"ఎవరో నీ ఫ్రెండ్ - హరిశ్చంద్రగారు అన్నారో లేదో అందె వేసిన చేయి ఆశ బుంగమూతిపెట్టింది

'నేను మాట్లాడను, ఇక్కడ లేనని చెప్పండి'.

"అలాగే...హలో...ఆశ యిక్కడ లేదని చెప్పమంది" - హరిశ్చంద్రగారు నవ్వారు. ఆశ [illegible]

రెండవ వైపున [illegible] సూరజ్ [illegible] మాట్లాడమా..." "నేను 'సేన్' [illegible] చెప్పండి" - అన్నాడు ముసిముసిగా.

హరిశ్చంద్రగారు అందించారు - "సూరజ్ ఫోన్ చేయలేదని చెప్పమన్నావు" - అన్నారు హాస్యంగా చూస్తూ. ఆశలో కృత్రిమ [illegible]

"హు - అంటూ ఏ సంబంధం" హరిశ్చంద్రగారి రీడింగ్ 'రూమ్'లోకి వెళ్ళిపోయారు

'హలో! మీరేనా!' - ఆమె కృత్రిమ కోపం నటించదలచింది.

'ఆ-ఆశా! ఎలా వున్నావ్!'

"బతికే వున్నాను నేనెలా జ్ఞాపకం వచ్చాను? ఇన్నాళ్ళ తర్వాత యిన్నాళ్ళకి గుర్తు వచ్చిందా?"

"స్వప్రాతిపదికం ప్రమాణం [illegible] ప్రస్తుతం తీరిక దొరికింది నరేటి నిన్ను కలుసుకోవాలని అనుకుంటున్నాను." అన్నాడు సూరజ్

ఆశలో తెచ్చిపెట్టుకున్న కోపమ్ము కరిగి పోయింది. మందహాసం వెల్లి విరిసింది "రండి మీ కోసమే యెదురు చూస్తుంటాను" అంది ముసిముసి నవ్వుతో [illegible]

"ఇంటా రీడింగ్ రూమ్"లో నుండి వింటున్న హరిశ్చంద్రగారు - "భార్యాభర్తల సమస్యలో మధ్యవర్తులు కలగజేసుకుంటే వాళ్ళే అన్యాయమవుతారు" అన్నారు ఆశకు వినబడేలా

ఈ మాటలు విన్న ఆశ ఏమనుకుందో, "సారీ! సూరజ్! నేను క్యాంప్ ఏర్పాటు చేసిన నిందుకు వెళ్ళాలి. -అంది.

"జన్మదినం కలిసేవేళాం -" నీతో నేనొక్క విషయం సంప్రదించాలి టాక్సీలో వస్తాను" అని సూరజ్ ఫోన్ పెట్టేశాడు. ఏం చెప్పడానికి ఆశ ఫోన్ పెట్టేసింది

"ఐయాం సారీ! మారు పేరే ఫ్రీ ఆశా! నీ ప్రవర్తన చూసినప్పుడు నీ [illegible] తేడాలు చేసుకుంటున్నావనుకున్నాను కాని అతను 'ఫోన్' చేస్తే నీలో ఆనందం ఉరకలు వేస్తుంది ఈ కాలంలోని గొప్ప విశేషమిదే నమ్మా! ఈ వివాహ వ్యవస్థలోని విచిత్రత యిదే!" - హరిశ్చంద్ర అన్నారు

'రీడింగ్ రూమ్' నుండి హాలులోనికి వస్తున్న తండ్రి వైపు చూచి "హు" - అంది ఆశ భావమేమిటో కన్న తండ్రి దగ్గిర చెప్పడానికి సిగ్గుపడే అంతరాలు ఆమె అక్షరంలో ఇమిడి వుంటుంది. ఆశ కిటికీ గుండా బయటకు చూడసాగింది.

* * *

ఆమె భర్త సూరజ్ పత్రికా కార్యాలయంలో 'గోడ్స్' వ్రాసి కోటు వేసుకొంటుండగా 'ఆఫీసు బోయ్' పరుగున వచ్చాడు.

'సార్! మీకోసం ఎవరో వచ్చారు'.

వ్యాపార ప్రకటనలు 'అర్జంటు'గా యిచ్చే వారయి వుంటారని సూరజ్ - "మరునాడు రమ్మని కలుసుకోమను' - అని చిరాగ్గా అన్నాడు.

"వాళ్ళు మిమ్మల్నే కలుసుకోవాలట లక్ష్మీపేట నుండి వచ్చామన్నారు."

"లక్ష్మీపేట నుండా! రమ్మను" సూరజ్‌లో ఆ నాటి అనుభవాలు మళ్ళీ మెరిగాయి. లక్ష్మీపేటలో తనను కలుసుకున్నవారే వచ్చారు. అందులో ఒకతనికి బట్టలు సగం కాలి పోయాయి. మిగిలిన వారి బట్టలు మసి బారాయి, 'వారినిమాస్తే ఏదో అగ్ని ప్రమాదం జరిగినట్లు అర్థమవుతుంది. వస్తూనే వాళ్ళు సూరజ్‌కి నమస్కరించారు.

'ఏమైంది!" - సూరజ్ ఆత్రంగా అన్నాడు

"పేట తగలబడి పోయింది"

"కాలి బూడిదైంది"

"నిప్పు యెలా అంటుకుంది!" సూరజ్ ప్రశ్నించాడు.

'అంటుకోలేదు, అంటించారు."

సూరజ్ కనులలో మంటలు కన్పించాయి. హాహాకారాలు చెవులను బద్దలు చేశాయి. ఆర్తనాదాలు మిన్నుముట్టాయి. భూమిని బద్దలుచేసే ఆర్తనాదాల మధ్య అతనికి దయాసాగరం మాటలు విన్పించాయి.

"లక్ష్మీపేట మసయిపోతుంది, అక్కడ పెద్ద పెద్ద భవనాలు లేస్తాయి."

దయాసాగరంపై తను [illegible] ప్రచురించకపోతే వీరి గతి యిలా వుండేదా! నేనే వీరి ఆర్తికి కారణమా!

"రేపే అక్కడ భవనాలు కడ్తారంట"

"మరి మీరేం చేయాలనుకుంటున్నారు?"

"మీరాదుకోండి..." ఒకని అభ్యర్థన.

"దయాసాగరంగారి మనుష్యులు దాడి కొచ్చినప్పుడు 'మీ రెవరొచ్చారు" రెండవ అతని కోరిక.

"మీరే మాకురక్ష" - మరొకరి విన్నపం.

"ఎవరినీ యెవరూ రక్షించలేరు. ఒకరి మీద మరొకరు ఆధారపడడం మంచిదికాదు. తెల్లవారేసరికి పరిస్థితులు మారాయి మను షులు మారారు. అవసరాలు మారుతూనే వుంటాయి" సూరజ్ శూన్యంలోకి చూస్తున్న ట్లున్నాడు. వారు నిరాశగా వెనక్కుతిరిగారు.

"సమిష్టిగా రక్షిస్తా వనుకో వద్దు" గట్టిగా అరిచాడు సూరజ్. వాళ్ళు వెళ్ళిపో యారు.

"ఎవరినైనా యెవరయినా రక్షించగలరా?" అనుకొన్నాడతను అతని ప్రశ్నకు సమా ధాన మిస్తున్నట్లు [illegible] వచ్చిన మమతా రావు. "సూరజ్! విమానంలో మరణించిన ముసలాయనపై నీవు వ్రాసిన వ్యాఖ్యానం బాగుంది. ఫోటో ప్రచురిస్తే బాగుంటుంది." అన్నారు పేపరు చూపుతూ.

* * *

రేడియో ఫోటోలో ఒక ముఖం పడింది. ఆ ఫోటో గ్రూప్ ఫోటోలో నుండి ఎన్లార్జి చేయబడినట్లుంది. అలిసిపోయిన కళ్ళల్లో కోరిక కానవస్తోంది

పోలీస్ స్టేషన్‌లో ఎస్. ఐ ముందు ఫోటో వుంచుతూ కానిస్టేబుల్ - "సార్! ఈ రేడియో ఫోటో వచ్చింది". అన్నాడు.

"ఈ ముఖం చూస్తే యితడు నాలుగు లక్షలు దొంగతనం చేసినట్లనిపించదు". అని ఎస్. ఐ అక్కడున్న ఫోటోల బోర్డు వైపు చూచి "విమానంలో మరణించిన యితడూ, ఈ ఫోటోలో వున్న అతనూ ఒక్క డేనని నా అనుమానం" - అన్నాడు.

ఎస్. ఐ లేచాడు, కానిస్టేబుల్ అనుసరించాడు, అది శవాలుండే గది. జీవితం పుటలు మూసివేయబడిన మానవ గ్రంథాల భాండాగారమది. జీవితకాలంలో యే సుఖ భోగాలు అనుభవించారో కాని అక్కడి శవాలు మాత్రం ఎ.సి. భోగమనుభవిస్తున్నాయి.

చల్లటి వేదికలు చల్లటిశరీరాలు. వాటిపై తెల్లటి ముసుగులు సమానత్వం అమలు జరిగే రాజ్యం ఆ గది.

ఎస్. ఐ ఒక శవంవద్దకు వచ్చాడు. కానిస్టేబుల్ ముసుగుతీశాడు. ఎస్ ఐ. ఆ ముఖం దగ్గిర ఫోటో పెట్టి పరిశీలించాడు. ఒక్కలాగే వున్నాయి రెండూ ఒక్కడే కాని అందులో ఒకటి ఫోటో ప్రస్తుతం బ్రతికి వున్నది. రెండవది అసలు శరీరం. ప్రస్తుతం మరణించినది.

మహానగరాన్ని చూడాలనే తపనతో తెరచిన అతని కనుల నెవరూ మూయలేదు. కంటి చైతన్యము కోల్పోయిన ఆకన్ను కోరికతో ఎదురుచూస్తున్నట్లున్నాయి

* *

పెద్ద పట్టణంలో ఒక బ్యాంకి. బ్యాంక్‌లో యెన్నో కౌంటర్లు, ఒక కౌంటర్‌లో పంచ్యారావు గుమాస్తా. నాలుగు వందల రూపాయల జీతగాడు. అతని చేతిలోంచి రోజూ ఎన్నో లక్షల రూపాయలు మారతాయి.

సంపాదించినవారు భద్రత కోసం బ్యాంకులో వేసుకొనే డబ్బు...అవసరం వచ్చినవారు బ్యాంకునుండి తీసుకొనే డబ్బు. ఎన్నో నోట్ల కట్టలు అతని చేతుల్లో మారు తుంటాయి

ఖజానాలోని డబ్బు మనుష్యుల చేతుల లోనికి పోతుంది వాళ్ళ చేతులలోంచి ఖజానా యెక్కడికో పోతుంది. ఎన్నో భవనాలు కడ్తుంది డబ్బు. ఆనంద జీవితాన్ని ప్రసాదిస్తుంది డబ్బు కాని పంచ్యారావు జీతం నాలుగు వందలకన్నా పెరగలేదు, జీవితంలో ఆనందం నాలుగువందలకే పరి మితమైంది. కాని సంధ్యారావులో ఆశకు పరిధి లేదు, సంపదకు పరిమితి నేర్పరత గల ప్రభుత్వాలు మనిషి ఆశకు పరిమితి విధించలేవు

ఒకనాడు సంధ్యారావు వద్దకు ఒక శేఠ్ వచ్చి నాలుగు లక్షల రూపాయలు 'డిపాజిట్' చేశాడు. ఆ నోట్లు లెక్కపెడుతున్న సంధ్యారావులో నిద్రిస్తున్న దొంగ మేల్కొ న్నాడు.

"ఎంతకాలం పైవాళ్ళ డబ్బు లెక్కిస్తుంటావు? ఈ లెక్కింపు పని మొదలు పెట్టి ఎన్నేళ్ళో అయింది. ఇంకో పదేళ్ళలో చచ్చిపోతావు. ఇంతవరకూ నీవు జీవితంలో యేమి అనుభవించావు? డబ్బుతో మందులు తిని ఆయుర్దాయాన్ని పెంచుకోవచ్చును. ప్రపంచంలో హాయిగా బ్రతకవచ్చును, దానధర్మాలు చేసి పేరు సంపాదించవచ్చును. నీతి - నిజాయితీలు పుస్తకాల్లో వల్లించ డానికే, ఆచరణలో వాటి వల్ల నీవు సుఖించలేవు ఏమిటి! కాని అలా చూస్తున్నావ్? నీ యెదురుగా డబ్బుంది. అది తీసుకొని నీవు యెక్కడికైనా వెళ్ళిపో! హాయిగా బ్రతుకు డబ్బున్న వాడి నెవరూ అను మానించి పట్టుకోలేరు, లే! పట్టుకొని పారి పో! ఊ!" అని మనస్సులోని దొంగ హెచ్చరించాడు.

సంధ్యారావు బుర్ర తిరిగింది, ఆలోచ నాపేటికి బుర్ర చెమటలు గ్రక్కింది. ఆ చెమట తన నేరాన్ని యెవరికీ తెలుప దనుకున్నాడు. కాని అప్రయత్నంగా చెమట తుడుచుకున్నాడు. కాని మనస్సు స్వార్థం వేడికి నల్లబడింది, ఇప్పుడా ముఖం 'ఫోటో'గా పోలీసుల దగ్గరుంది.

* * *

"ఆ ముసలివాడే నన్న మాట! ఈ నాలుగు లక్షలు దొంగిలించిందీ" ఎస్. ఐ. అన్నాడు.

"కాని సార్! అతని కోటు జేబులు వెతికి నప్పుడు పదిరూపాయలూ, చిల్లర డబ్బులూ తప్ప యేమీ లేవు". కానిస్టేబుల్ అన్నాడు.

"ఆ విషయం అతని ప్రక్కనకూర్చున్న యువకుని అడగాలి" అంటూ ఎస్. ఐ. ఫోన్ ఎత్తి నంబర్ డయల్ చేయసాగాడు.

* * *

ఇండియన్ ఏర్‌లైన్సు యింక్వైరీస్ ఆఫీసులో క్లర్కు పని చేసుకుంటున్నాడు.

ఫోన్ బెల్ మ్రోగగానే యెత్తాడు.

"ఐ. ఎ. సి." యెంక్వయిరీస్-సంధ్యారావు ప్రక్కనే కూర్చున్న యువకుని పేరు సూరజ్" - అన్నాడు కాగితాలు తిరగవేసి.

* * *

ఆ సమయంలో సూరజ్ హరిశ్చంద్ర గారి యింటి బయట "కాలింగ్ బెల్" నొక్కాడు. తలుపు తీయడానికి వెళ్తున్న నౌకరునాపి, ఆశ తనే వెళ్ళి తలుపుతెరి చింది. ఎదురుగా భర్త, తను - ఆరాధించే సూరజ్

భార్య లాలన లేని భర్త యెవిధంగా వెలితిగా ఉంటాడో ఆమె కష్టమైంది. ఆమె అతని బాహుపంజరంలో అప్రయత్నంగానే యిమిడింది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు తప్ప ధ్వని లేదు. ఆశ అతని కౌగిలినుండి విడి వడ్తూ - "నేను మీతో మాట్లాడను" - అంది.

"నీవు మాట్లాడక్కర్లేదు. నేనే మాట్లా డాలని వచ్చాను." - అన్నాడు సూరజ్.

"ఆశా!" హరిశ్చంద్ర పిలిచారు.

"డాడీ!"-

"ఎవరువచ్చారు?"

సమాధానానికి బదులు సూరజ్‌తోనే లోనకు వెళ్ళింది. ఆయన పేపర్ చదువు తున్నారు.

"మా డాడీ"-

పేపర్ ప్రక్కన పెడ్తూ." "ఎక్కడో చూసిన జ్ఞాపకముంది. ఏదైనా 'కేస్' కొచ్చారా?" అన్నారు హరిశ్చంద్ర.

ఆయన వేళాకోళానికి అలవాటుపడ్డ సూరజ్ మందహాసంచేసి - "[illegible]" అన్నాడు.

"అయితే 'టైమ్' వృథాకాదు" - అని ఆయన లేచారు. కూతుర్ని, అల్లుణ్ణి వదిలివేస్తూ. ఆయన ఆఫీస్ రూమ్‌లోకి వెళ్ళి పోయారు

ఆశ, సూరజ్‌లు ఆయనవైపు చూసి, ఒకేసారి ఒకరినొకరు చూసుకున్నారు

"బాగా చిక్కిపోయారు, తిండి సరిగా తినటంలేదా? పాలు తాగుతున్నారా?' - ఆశ ప్రశ్నించింది.

"అన్నం పెట్టే భార్య యిల్లు వదిలి వేసింది ఇంక తిండెక్కడిది?" - నిట్టూరుస్తూ అన్నాడు

"ఇప్పుడు పెడతాను తినండి" - అంది.

"అక్కర్లేదు నిన్ను తీసుకు వెళ్ళాలని వచ్చాను మన యింటికి పోదాం పద" అని సూరజ్ గుమ్మంవైపు నడవబోయాడు.

"నా అవసరమేముంది?" ఆశ ప్రశ్న

"ఒక సమస్యను పరిష్కరించాలి"

"మీ సమస్యనుమీరే పరిష్కరించుకునే వాడుగా. ఇవాళ నా అవసరమేమిటి?"

"ఆశా! నీవు లేకుండా యీ సమస్యను నేను పరిష్కరించలేను. ఈ సమస్య మన ఇద్దరిదీ"

ఆశ ఆశ్చర్యంగా భర్త కనులలో కళ్ళు పెట్టిచూస్తూండిపోయింది. అప్పుడు సూరజ్‌కు దయాసాగరం మాటలు గుర్తుకు వచ్చాయి

"నీ భార్య కనులలో కనులుపెట్టి భుజాల మీద చేతులు వేసి అడుగు"

సూరజ్ ఆశ భుజాలపై చేయి వేశాడు సూటిగా చూస్తూ - 'ఆశా! యీ రాత్రి మనకు ప్రధానమైనది. మనం హాయిగా కలిసివుం డడమో. శాశ్వతంగా విడిపోవడమో తేల్చు కోవలసిన సమయమిది" - అన్నాడు,

వేళాకోళానికి కది సమయం కాదని నిశ్చ యించుకున్న ఆశ-" అలా అంటారేమి టండీ! నాకేదో భయంగా వుంది, ఇప్పుడే వచ్చేస్తాను," - అని ఆశ పడగునలోనికి వెళ్ళింది.

సూరజ్ బాల్కనీలోనికి వచ్చి, అద్దాల కిటికీలో నుండి బయటకు చూశాడు,

ఎన్నో కార్లు కాంతిని విరజిమ్ముతూ పరు గెత్తుతున్నాయి. తను అంగీకరిస్తే రేపు యీ సమయానికి తను కూడా కారులో తిరగ వచ్చును, ఆశకు యే కారు యిష్టమైతే ఆ కారే తీసుకోవచ్చును. అతని ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ హరిశ్చంద్రగారు వచ్చారు.

"సూరజ్!"

సూరజ్ పలకలేదు. ఆయన కొంచెం బిగ్గరగా పిలిచారు.

"ఏమిటోయ్! గాలిమేడలు కడుతున్నావ్! అసలు రచయితలే అంత. ఊహాలు తిని బ్రతికేయగలరు. పాములకు వాతాశను లని పేరున్నట్లే మిమ్మల్ని ఊహాశనులు అనవచ్చునేమో! అన్నారు నవ్వేస్తూ,

"అబ్బెబ్బే!" - సూరజ్ తడబడ్డాడు.

"చూడు సూరజ్! రచయితలకు ఊహాలు ఆహారం, లాయర్లకు అబద్ధాలు ఆహారం. ఇది యెంత విచిత్రమో తెల్సా! మీరు వున్న దానిని ఉత్ప్రేక్షిస్తారు. మేము అవసరమై నప్పుడు లేనిదాన్ని ఉత్ప్రేక్షిస్తాం ఆ... ఇప్పుడు ఆశతో నీవు వెళ్ళాలనుకుంటు న్నావ్. ఆమె రానంటుంది. ఈ కేస్ నా కియ్యి నేను"

"ఏం శిక్ష వేస్తారేమిటి!"

"మొగుడు పెళ్ళాన్ని తీసుకువెళ్ళ వేరే శిక్ష యెందుకు? పురుషుడికి స్త్రీకన్నా వేరే శిక్ష లేదు."

ఇంతలో ఆశ వచ్చింది. ఆమె తండ్రి మాటలువిని - "ఏమండీ! యీ లాయర్స్ మాట వినకూడదు" - అంటూ సూరజ్ దగ్గరకువచ్చి - "డాడీ! నేను వెళ్తున్నాను, ఇదిగో మన సంప్రదాయం" - అంది. ఆయన మందహాసం చేశారు.

వారిద్దరూ చేయి చేయి పట్టుకొని వేగంగా వెళ్ళిపోయారు. వాళ్ళనే చూస్తూ హరిశ్చంద్ర - "ఇదే మహాశయుని అద్భుత కల్పన మోకాని, వివాహమనేది జీవితానికి ఒక అర్థం" - అనుకొంటున్న ఆయన వినుకొన్నేటట్లు ఫోన్ మ్రోగింది.

"హలో! నేను ... హరిశ్చంద్రను ... ఆ..."

* * *

ఎస్. ఐ మాట్లాడుతున్నాడు - "సార్! జర్నలిస్టు సూరజ్ మీ యింటికి వచ్చారా?"

"వారితో కొంచెం మాట్లాడాలి"

హరిశ్చంద్రం: అరెరే! పది నిము షాలు ముందైతే అతనిక్కడే దొరికేవాడే! అసలు మీ డిపార్టుమెంటే యింత-దొంగలు పారిపోతేకాని మేలుకోరు. అతను పారి పోయాడు.

ఎస్. ఐ: వాట్!

హరిశ్చంద్రం: ఇద్దరు ఆడవాళ్ళతో పారిపోయాడు.

ఎస్. ఐ: ఆ! ఇద్దరు ఆడవాళ్ళా!!

హరిశ్చంద్రం: అవును...నాకూతుర్నీ అతని భార్యనీ—" అని ఆయన నవ్వుతూ ఫోన్ పెట్టేశారు

* * *

దాదా తన కుర్చీలో కూర్చునే తన వ్యాపారం చేస్తుంటాడు. ఎందరో ఘరానా మనుష్యులకు అతడు రహస్యంగా మత్తు పానీయాలు సరఫరా చేస్తుంటాడు. ఫోన్ మోగింది. దాదా రిసీవర్ యెత్తాడు— "అవును...తప్పకుండా పంపిస్తాను ఇం ముకే పంపిస్తాను. అలాంటి భయమక్కర లేదు." — అని ఫోన్ పెట్టి బిగ్గరగా "జానీ!" అని అరిచాడు అప్పుడే మస్తాలు వేసుకొని బయటకు వెళ్తున్న జానీ దాదా దగ్గరకు వచ్చాడు అతని వేషం చూచి దాదా విస్తు పోయాడు

"ఆశ్చర్యంగా వుందా దాదా?"

"ఇదంతాయేమిటి?"

"పయిర్‌కి పోతున్నాను".

"ఓహో! ఇలియట్స్ రోడ్‌లో 61 నంబరు మేడలో పది 'బాటిల్స్' యిచ్చిపో!"

జానీ అయిష్టంగా కనులెత్తాడు దాదా పాతిక రూపాయలు యిచ్చి - "టాక్సీ ఖర్చు కోసం వుంచు" - అన్నాడు

"టాక్సీకి ఐదు రూపాయలవుతుంది. మిగిలిన యిరవై దాదా. అవునా?"

"అవును".

"నేను యివ్వను లేదే!" -

"జానీ! యేమిటిదా యిది! ఇంతకాలం డబ్బు ముట్టుకోనివాడివి ఇప్పుడిలా ఎందుకు నన్ను హింసిస్తావు - ఇరవై రూపాయలు తక్కువనా?"-

జానీ విసిసించుకోనట్లు చూస్తున్నాడు. దాదాలో సహనం సన్నగిల్లింది.

"[illegible] సమ్మెటవేస్తే రోజుకు నాలుగు రూపాయలు వస్తాయి మరెప్పుడు నీవు చేస్తున్న యీ కష్టానికి ఇరవై రూపాయలు తక్కువనా?"

"దాదా! నా కక్కర్లేదు"

"నా కోసం యీ చిన్న పని చేయలేవా! ఇవాళనుండి ఒక కొత్త బాధ మనకు వస్తోంది వారెదో పార్టీ చేసుకున్నారట."

"నువ్వూ ఆ పార్టీకి వెళ్ళాలి. నాకు 'బాటిల్స్'. పట్టుకు వెళ్ళేందుకు 'టైము' లేదు."-

"మరెవరు తీసుకువెళతారు. నేను కుంటి వాణ్ణి, రోజీ అమాయకపుపిల్ల. అయినా అసిపల్లి నీలాంటి పనులకు పంపించ కూడదు.'

'జానీ వెక్కిరించాడు -"రోజీనీకూతురు. అందుకని దానిని పంపలేవు నేను పరాయి వాణ్ణి ఏ పనికయినా పనికి వస్తాను. దాదా! యివాళ నేను వెళ్ళలేను".

"నాతికేళ్ళుగా నిన్ను పెంచుతున్నాను. నన్నిలా యెదిరించడానికి ధైర్యమెలావచ్చిం దిరా?" నీ బ్రతుకేమిటో జ్ఞాపకం తెచ్చుకో!"

"నా బ్రతుకు తెలిస్తే యిలా యెందు కమేవాడిని? అది తెలీదు కనకనే మీ చేతుల్లో పడ్డాను"- అని ఆవేశంగా కళ్ళ మూసుకున్నాడు జానీ, అతని మదిలో గతం మెదిలింది.

* * *

అది ఒక [illegible]. ఆ బాట వెంబడి ఒకతను కూలు తీసుకువెళ్తున్నాడు అత నికి పసివాడి యేడుపు విన్పించింది అతడు పరుగెత్తాడు పిల్లవాణ్ణి లేవనెత్తాడు. బయ టకు చూశాడు. ఎవరూ లేరు. పిల్లవాణ్ణి యింటికి తీసుకు వచ్చాడు. ఆ పిల్లవాడే జానీగా పెరిగాడు.

* * *

"అందుకే నీవు నా చదువు గురించి పట్టించుకోలేదు. అదే నన్ను కన్న తండ్రయితే" జానీ గొంతుబద్దమయింది. అంతలో కోపంవచ్చింది"

"ఇంతవరకూ నిన్ను పోషించిం దెవరు? నేనురా ... నేను" — దాదా ఒణికాడు

"కాదు" — జానీ గద్దించాడు. దాదా ఆశ్చర్యంగా బిగిసి పోయాడు.

"నిన్నే నేను పోషించాను. టాక్సీల వెనక పరుగెత్తి ... సారా బుడ్లు అలసి సొలిసి — మార్చి, జేబులు కత్తిరించి, యెన్నో నెధవ పనులు చేసి - నేను నిన్ను పోషించాను. కుంటివాడవని దయతలిచి పోషించాను దాదా!" — జానీ కంఠంలో అపహాస్యం తాండవించింది.

దాదా ఉడిగిపోయాడు.

"చాలు ... నన్నింకా బాధపెట్టకు. అదిగో చూడు" — అని అలమారు తెరిచి చూపాడు. దాదా వయస్సులో వున్నప్పటి కర్మాగారంలో పనిచేస్తున్నప్పటి ఫోటోలు న్నాయి. అతని చేతిలో క్రికెట్ బాటీవుంది అతనికి వచ్చిన మెడల్సూ, కప్పులూ, షీల్డులూ అలమారులో వున్నాయి. జానీ చూస్తుండిపోయాడు.

"ఇవి అంతర్కర్మాగార క్రీడోత్సవాలలో నాకు వచ్చిన బహుమతులు. ఎక్కడ ఆటల పోటీలు జరిగినా నేను వుండేవాణ్ణి! బాగా ఆడ్తానని అందరూ నన్ను అభినందించే వారు. క్రీడా కర్మాగారం నా చేతిలోవుందనే వారు. ఒక సంవత్సరం అంతర్కర్మాగార క్రీడోత్సవాలకు 'కెప్టెన్'గా పని చేశాను. ఆ సంవత్సరమే నా జీవితంలో పెద్దమార్పు వచ్చింది

* * *

మిషను దగ్గర దాదా పనిచేస్తున్నాడు. అతని కాలు అకస్మాత్తుగా మిషనులో యిరుక్కుపోయింది. హాస్పిటల్‌లో చేర్పిం చారు, కాలు తీసేశారు.

"మిస్టర్! నీ చేతిలో విద్యుత్తు — వున్నట్లు మిషన్లు నడిచేవి నీ కంటి చూపులకే అవి పరుగెత్తేవి. కాని నిన్ను కర్మాగారంలో వుంచుకోలేను. నీ సేవకు ప్రతిఫలంగా యీ వేయి రూపాయలు వుంచు" — అని యిచ్చాడు ఆయన ఫ్యాక్టరీ మానేజర్. దాదా ఆనందమో విషాదమో చెప్పలేని ముఖంతో ఫ్యాక్టరీ వైపు చూచి, టక టక నడిచి వస్తు న్నాడు

* * *

"అదే నా కరుణ గాథ!"

జానీ నిర్లక్ష్యంగా నవ్వాడు. అతడిలో సానుభూతి లేదు.

నా చేతుల్లో విద్యుత్తుందన్న ఆయన నా కడుపుమంట చల్లార్చలేకపోయాడు. నా చూపుల్లో మిషన్లు తిరుగుతాయన్న వాడు నా ఆకలికి విశ్రాంతినివ్వలేక పోయాడు శక్తి వున్నప్పుడే బాగా సంపాదించాలి. అదే ఈ యుగపు నీతి. అందుకే యీ వ్యాపారం మొదలు పెట్టా".

జానీ పగలబడి నవ్వి. "ఏ వ్యాపారంతో నన్ను పెట్టుబడిగా వాడుకున్నావ్!" అన్నాడు.

* * *

పరుగెడుతున్న టాక్సీ వెనక పదేళ్ళ కుర్రాడు పరుగెడుతున్నాడు కొంతదూరం వెళ్ళి మలుపు తిరిగి టాక్సీ ఆగింది, కుర్రా డక్కడకు చేరాడు టాక్సీలోంచి పూలగంప బయటకు వచ్చింది. దానిని కుర్రాడు తల కెత్తుకున్నాడు. టాక్సీలోంచి ఒక చెయ్యి అతనికిఅయిదుకాగితమందించింది. కుర్రాడు హుషారుగా యీలవేసుకొని బయటదేరాడు

* * *

ఆ కుర్రాడే యివాళ జానీగా యెదిగాడు. ఆ జానీయే యివాళ దాదాను కర్కశంగా [illegible] చూస్తున్నాడు.

"జానీ! జీవితాన్ని ఆడాలని ప్రయత్నిం చాను. ఎందరినో క్రికెట్ బంతులవలె కొట్టా లనుకున్నాను కాని యివాళ జీవితమే నాతో ఆడుకుంటోంది. 'ఎందరో నన్ను బంతిగా ఆడుకుంటున్నారు" - దాదా దుఃఖంగా చూశాడు.

లక్ష్యపెట్టని జానీ బయటకు వెళ్ళాలని నడిచాడు.

"జానీ!"...ఆ పిలుపులో యిదివరకు ఆజ్ఞ నాట్యమాడేది. ఇవాళ ప్రార్థన పలికిస్తుంది జానీ వెనక్కు చూశాడు.

"ఎక్కడికు వెళుతున్నావ్?"

"ఏ మురికి సందులో నుండి నన్ను తెచ్చావో అక్కడికే". జానీ కటువుగా అన్నాడు. దాదా వైపు చూశాడు. లజ్జా భారంతో దాదా తల దించుకున్నాడు

"నీ దగ్గరే వుంటే ఈమురికి కూపంలో నుండి నేను బయట పడతానా?", అని జానీ చర చర వెళ్ళిపోయాడు.

దాదా బిగ్గరగా అరవాలనుకొని మానే శాడు.

* * *

అందంగా అలంకరించుకున్న రోజీ బయట నిలబడివుంది విసురుగా వెళ్తు తున్న జానీ కెదురుగావచ్చి నిలబడింది. ఆమె స్కర్టు వేసుకొంది పోనీటెయిల్ కట్టుకుంది. హైహీల్స్ వేసుకొంది

"ఆదేమిటి! బొమ్మలా తయారయావ్!" - జానీ అసహ్యంగా అన్నాడు.

"ఏం బాగాలేదా? నీతో షికారుకు వద్దా మని"- రోజీ అమాయకంగా అంది.

"నిన్ను తీసుకువెళ్తాననేనా?"

"ఆ —"

"పిచ్చిపిల్లా! ఇంకా బుద్ధి పెరగాలి. అప్పుడు"— అని రోజీ తలమీద మొట్టాడు."

"మరెప్పుడు?"

ఈ 'ఫ్యాన్సీ డ్రస్' తీసేసి వెళ్ళి చదుకో' అని జానీ తన తలమీద 'హ్యాట్' సరిచేసుకుంటూ వెళ్ళిపోయాడు

రోజీ అతన్ని ఆపుకోవాలనుకొంది. కాని జానీ వేగంగా వెళ్ళిపోయాడు రోజీ కిటి కీలో నుండి బయటకు చూడసాగింది

బయట అంతా కటికచీకటి, చీకటిలో సముద్రం ఘోష వినిపిస్తోంది

దయలేని సాగర తటంమీద కెరటాలు తలలు బద్దలు చేసుకుంటున్నాయి

(సశేషం)

ఆనందభైరవి — అసావేరి

ఔరంగజేబు — జాగ్రఫీపాఠం

మొన్న విజయవాడ రైల్వే స్టేషన్ కెళితే అక్కడ ఇద్దరు మాజీ లెక్చరర్లు కనిపించారు ఎకనమిక్స్ లెక్చరర్ ఒకరు,మరొకరు హిస్టరీలెక్చరర్. వాళ్ళతో పైకిమాత్రం యమ లౌక్యంగా మాట్లాడుతున్నానే కానీ వాళ్ళని చూస్తోంటే నాకోవైపు తెగ నవ్వు ముంచుకొస్తోంది. వాళ్ళు వ్యక్తిగతంగా చాలా మంచివాళ్ళు. మరి నవ్వు మాంచి వాళ్ళమీద ఎందుకంటే చెప్తా ముందో అనుబంధకథ చిత్తగించండి. అయితే గియితే ఈ కథకు చారిత్రక ఆధారాలు వున్నాయో లేవో ఖచ్చితంగా చెప్పలేను. కానీ మొత్తం మీద దీనికిఅకడమిక్ సర్కిల్స్‌లో ముఖ్యంగా టీచర్ ట్రెయినింగ్ సర్కిల్స్‌లో మాత్రం మంచి ప్రచారమే ఉంది.

ఇది ఏదో ఆనోటా ఈనోటా సర్క్యులేట్ అవుతున్నది మాత్రమేకాదు. ఈ కథ బి. ఇడి. డిగ్రీకి సంబంధించిన ఓ పుస్తకంలో అచ్చు రూపంలో కూడా ఉంది. శంఖులో పోస్తేతప్ప తీర్థం కానట్టు మరి అచ్చులో వుంటేతప్ప మనకి నమ్మబుద్ధి కాదుగా. అకడమిక్ పుస్తకాల్లో వుంటే మరీ అధారిటీ. దానికిక తిరుగులేదు. పక్కా కట్టులా చలామణి అవుతుంది.

ముస్లిం పాలకుడు శ్రీమాన్ ఔరంగజేబు గారొనాడూ తనకు పిల్లప్పుడు చాలాకాలం చదువు చెప్పిన టీచర్ని కొలువు కూటానికి పిలిపించాడట. ఆయన రాగానే గౌరవంగా లేచి ఓ కుర్చీలో కూచోవలసిందిగా కోరా డట. ఈ టీచర్ కేదో ఈరోజు మూడిందని దర్బారులోని వాళ్ళంతా శ్రద్ధగా బిక్కు బిక్కుమంటూ టీచర్ వేపూ, ఔరంగజేబు వైపూ చూస్తున్నారట.

అప్పుడు ఔరంగజేబు టీచర్ వేపు చూస్తూ ఇలా అందుకున్నాడట 'అయ్యా మీరు నాకు మొత్తంమీద చదువు సరిగా చెప్పలేదు. దానికి నేను బాధపడడంలేదు నా బాధల్లా నాకు ఏ అంశంలోనైతే అంతో ఇంతో జ్ఞానం వుండాలో ఆ అంశాన్ని గురించి అసలు చెప్పనేలేదు ఇప్పుడు ఆచరణలో అది నాకు చాలా ఇబ్బంది పెడుతోంది. ఇదిగో అసలు విషయానికొచ్చేస్తున్నా. మీరు నాకుభూగోళశాస్త్రం (జాగ్రఫీ) గురించి అసలు చెప్పలేదెందుకని? నేను ఈ [illegible] ఏలబోయే ప్రదేశం ఎక్కడ ఏమూలలో వుందో ఆ ప్రాంతాల్లో జెల్లున్నాయా? చేమలున్నాయా? సివంగులున్నాయా? నదులున్నాయా? వర్షపాతం తక్కువా? ఎక్కువా? ఫలానా ప్రాంతం ప్రజల ప్రత్యేకతలేమిటి? వస్త్రాల విషయాలు [illegible] కూడా చెప్పకుండా మీరు నాకు పెద్ద అన్యాయం చేశారు? భౌగోళిక [illegible] నేను ఆచరణలో అను దినమూ సమస్యల నెదుర్కొంటున్నాను. కనీసం ఇకనుంచైనా పిల్లలకు ఇలా అన్యాయం చేయకండి అంతో ఇంతో భౌగోళిక పరిస్థితుల గురించి పిల్లలకు పాఠాలు చెప్పండి. అంతే ఇక మీరు వెళ్ళొచ్చు'

ఔరంగజేబు డైలాగ్ అయిపోయింది, దర్బారులోని ప్రేక్షకులు ఊపిరి పీల్చారు

ఔరంగజేబుకు ఆయన టీచర్ అన్యాయం చేసినట్లే నాకూ మా లెక్చరర్లంతా చాలా అన్యాయం చేశారు. అందుకే వాళ్ళని చూడ గానే నాకు అంతగా పెళ పెళ నవ్వు ముంచుకొచ్చింది.

వాళ్ళు నాకు తలాతోకాలేని అర్థశాస్త్ర సూత్రాలన్నీ చెప్పారే కానీ బండెడు ఎక్సర్‌సైజు పుస్తకాలనిండా నోట్సులూ రాయించారు కానీ ఈ సమాజంలో వర్గాలున్నాయని కానీ, లేనివాడు ఉన్నవాళ్ళని దోపిడీ చేస్తున్నా డనికానీ దోపిడీకి మూలకారణాలు ఇవని కానీ ఆర్థిక, సామాజిక వ్యవస్థలు ఫలానా ఫలానా పరిస్థితుల కారణంగా ఇత్తున్న మయ్యాయని కానీ పైన చెప్పిన దుర్గతు లన్నిటినీ నయం చేయవచ్చునని కానీ ఆయన, అంటే మా అర్థశాస్త్రాధ్యాపకులు కనీసం ప్యాకేట్‌గా కూడా చెప్పలేదు. నిరు ద్యోగ భూతం ఎందుకు పుడుతుందో చెప్ప లేదు ఏదో కొన్నాళ్ళు వానలు కొన్నాళ్ళు ఎండలు వున్నట్లు కొన్నేళ్ళ ఆర్థిక సంక్షో భాలు మరికొన్నేళ్ళ ఆర్థిక సంక్షోభాలు అలా సైకిల్ చక్రం తిరిగినట్లు అప్పుడప్పుడు [illegible] అనేవాడు.

బి. ఏ లో కార్ల్‌మార్క్స్‌మీద దయతల్చి పాపం పది పేజీలు కేటాయించారు. కానీ "ఇదిగో అబ్బాయి సర్‌ప్లస్ వాల్యూ గురించి నా ధోరణి నేను చెప్తున్నా మీ మొహం మీ కర్మం చావదు ఎలాగూ జోలెకు చాయిస్ వుంటుంది క్వెశ్చన్ పేపర్‌లో రెండిచ్చి ఒకటి ఎరుకొమ్మన్నట్లు మొత్తం పది ప్రశ్నలిచ్చి ఆరింటికేగా ఆన్సర్ రాయమంటారు అందుచేత సరదా సర్ ప్లస్ వాల్యూమీద తప్పనిసరి ఓ పెద్ద ప్రశ్న యిచ్చినా దాన్ని రాయగా వదిలేసి పక్క నున్న ప్రశ్నని ఎట్టుకోండి. అసలు మూడు ముప్పాతికవాట్లు దానిమీద ప్రశ్న యివ్వరు అంటూ మార్కుల భరోసా యిచ్చేవాడే కానీ దానిగురించి రాస్త బోధద్దామని ప్రయత్నిం చింది గుర్తు లేదు. [illegible] చెప్పినంతట్లు.

అయినా ఏవో భాగాలు జవాబుపై చూస్తూ అన్నట్లు మార్కుల కోసం పాఠాలు చెప్పేవాడు మార్క్స్ గురించి చెప్తాడని కోవడం మన బుద్ధితక్కువే.

ఇక హిస్టరీ లెక్చరర్. ఆయన పాఠం చెప్పేతీరే [illegible] వుండేది.

జులైలో సింధు నాగరికత. ఆగస్టులో బుద్ధుడు, సెప్టెంబరులో అశోకుడు. అక్టోబర్ కొన్నాళ్ళు ఆ పీరియడు యీ పీరియడ్ అంటూ ఒక్క ఉదుటన ముస్లిం పీరియడ్ లోకి దూకేవాడు.

తీరా సంవత్సరాంతంపరీక్ష లొచ్చేసరికి "అన్ని పీరియడ్లూ అయిపోయి మనకు స్వతంత్రం కూడా వచ్చేసింది అన్నాడు. రేపో ఎల్లుండో ఐక్యరాజ్యసమితి ప్రాము ఖ్యత గురించి నోట్సు ఇచ్చేస్తా అంతటితో మీ చరిత్ర పాఠం ఫినిష్" అన్నాడు.

ఉత్పత్తి సంబంధాలు, ఉత్పత్తి శక్తులు పెరిగి ఉత్పత్తి విధానం గురించి కానీ చారి త్రకంగా ఉత్పత్తి విధానం పరివర్తనచెంది నూతన సామాజిక వ్యవస్థలు ఆవిర్భవించిన సంగతి కానీ, అందుకోసం వివిధ రూపాల్లో జరిగిన వర్గపోరాటాల గురించి కానీ ఆ మహాశయుడు కనీసం చూచాయగానైనా చెప్పలేదు నిజం, ఔరంగజేబు మీద ఒట్టు! చెప్పనేలేదు. అందుకే వాళ్ళని చూస్తే నాకంత మంట

అయితే అప్పటి విద్యార్థికీ ఇప్పటి విద్యార్థికీ ఓ తేడా వుంది. ఆనాడు ఔరంగ జేబు బాగా పెద్దవాడయ్యాక తనకు టీచర్లు జాగ్రఫీ చెప్పలేదన్న చైతన్యం కల్గింది. నేటి యువతరం విద్యార్థులు మాత్రం ఆ దుస్థితిలోలేరు. వీళ్ళకి విద్యార్థి దశలోనే ఈ విద్యావిధానం డొల్ల అని తెలిసిపోతోంది. ఎందుకూ కొరగాని ఈ విద్యావిధానాన్ని [illegible] నేటి విద్యార్థి ఆందో ళన చేస్తున్నాడు. అన్నంపెట్టని చదువుకి పనికిరాని డిగ్రీకి సలాం కొట్టడు. నేటి పరి స్థితులకు అనుగుణమైన నూతన విద్యా విధాన రూపకల్పన పోరాటానికి పిలుపి స్తున్నాడు

పనికొచ్చే ముక్క

[illegible]

ఈమధ్యనే శాస్త్రీయ దృక్పథంలేని చదువుకున్న వాళ్ళ గురించి యీ శీర్షికలో ముచ్చటించుకున్నాం మళ్ళీ అదే విషయం ప్రస్తావించవలసి వచ్చింది. దీనికి తక్షణ కారణం తాజాగా వచ్చిన ఒక వార్త. అదీ గాకుండా ఒక్కసారి అనుకోగానే పరిష్కార మైపోయే విషయంకాదు యిది. కాబట్టి మరోసారి అనుకునే చూద్దాం

ఇంతకీ ఆ వార్త యిది. కొత్తగా పట్ట భద్రులైన వాళ్ళొక అరడజను మంది బెంగ లూరు విశ్వవిద్యాలయ విద్యార్థులు స్నాత కోత్సవసభ ఆ సమయంలో జరక్కూడదని అభ్యంతరం తెలిపారట. కారణం యేమి టంటే రాహుకాలం ప్రవేశించడమట! ఈ విషయాన్ని ఆ యూనివర్శిటీ వైస్-ఛాన్స లరుగారే తెలియచేశారు విద్య - సైన్సు విద్యతోనహా - ఒక శాస్త్రీయ దృక్పథాన్నీ, హేతువాద దృష్టినీ కలిగించలేక పోతోం దని ఆయన అన్నారట

పాపం, ఆ విద్యార్థులెవరోగాని, తాము పుట్టడమే యీ పెట్టుబడిదారీ వ్యవస్థవున్న రాహుకాలంలోనని తెలుసుకుంటే బాగుండును. అప్పుడు యీ సంఘం అనే చంద్రుణ్ణి కబళిస్తున్న రాహువుని దుమ్ము దులుపుదురు. అంతేకాని యీ గుంటలోనే అమృతయోగాలకోసం వెదకటం వృథా. గొంగళిలో అన్నం తింటూ వెంట్రుకలేరితే యెలా?

ఇదే ఆ వైస్ ఛాన్సలర్‌గారి ఆవేదనగా వుంది. శాస్త్ర విజ్ఞానం కూడా శాస్త్రీయ దృక్పథాన్ని, హేతువాద దృష్టిని కలిగించలేకపోతోందంటే కారణం ఏమిటో ఆ సిలబసు చూస్తే తెలుస్తుంది. "దేవుడి దయవల్ల మనకి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని అందించాడు" అనే ధోరణిలో విద్య చెబుతూవుంటే ఇక శాస్త్రీయదృక్పథం ఎలా అలవడుతుంది!

ఇతిహాసకాలంలో వరాలు ఏర్పడ్డాయని చెప్పే పెద్దమనిషి,యింటికెళ్ళగానే జంధ్యం మార్చుకుని, ఇతర వర్ణస్థులని తగిలానని ఆ బట్టలు మార్చుకుంటూంటే శాస్త్రీయదృక్పథం యెలా అలవడుతుంది? షెడ్యూల్డ్ కులాల వారికి యిస్తున్న ప్రోత్సాహానికి చదువు కున్నవారిలోనే యెంత కంటకింపు వుంది! బహుశా యిది పల్లెటూళ్ళలోని మొరటు [illegible] ఆగ్రహం కంటే ఎక్కువే వుంటుందేమో! ఆ కులాలవాళ్ళ హాస్టళ్ళ నిర్వహణకి విముఖత్వం చూపించేవాళ్ళు చదువుకున్న వాళ్ళల్లోనే యెక్కువ! వాళ్ళ గ్రాంట్ల డబ్బుకొట్టెయ్యడానికి మాత్రం బాగా ముందుకివస్తారు. డబ్బుకి కులం లేదుగా!

జీవపరిణామ శాస్త్రాన్నీ, భౌతిక శాస్త్రాన్నీ ఆపోశన పట్టా మనుకుంటున్న మహామేధావులంతా బాబాల చుట్టూనూ, అమ్మల చుట్టూ ప్రదక్షిణంచేస్తూవుంటే, కొత్తగా పట్టాపొందిన కుర్రవాళ్ళని తప్పు పట్టి ప్రయోజనమేమిటి? వాళ్ళకి శాస్త్రీయ దృష్టి హేతువాద దృక్పథం అలవడాలంటే ఎలా? రోగ నిర్ధారణ సరిగాచేసి మందు వెయ్యాలిగాని,యెన్ని మందులు వాడినా రోగం నయంకాలేదని మొత్తుకుని లాభంలేదు.

చదువుకీ జీవితానికీ యెడం వున్నంత కాలమూ అశాస్త్రీయ దృష్టి వుంటూనే వుంటుంది. చదువు జీవితాన్నీ, ప్రకృతినీ అర్థం చేసుకోవడంలో భాగమవాలి. ఆ సమ గ్రతని వుద్దేశించాలి. అంటే డార్విన్ సిద్ధాం తం వుందనుకోండి ప్రపంచమూ, మను షులూ, యీ ప్రాణికోటీ ఆవిర్భవించిన స్థితిని గురించిన అవగాహన డార్విన్‌కి ముందు యెలా వుండేది? డార్విన్ తన సిద్ధాంతం ద్వారా యెలా మార్చు తెచ్చాడు? ఆదృష్టి కలిగించాలి. మరిమనకి యెదురయ్యే విషయం యేమిటి? "ఆపరిణామ సిద్ధాంతం అంతా నిజమేననుకో, కాని ఆ పరిణామం చెందే జీవకణం ఎలా వచ్చింది? అది దేవుడు సృష్టించింది కాదూ?" అనే పద్ధతి విద్యాబోధన. యీ పరిస్థితుల్లో యెంత విజ్ఞానం పెరిగినా, ప్రకృతిని అర్థం చేసు కొంటూ యెన్ని మెట్లు పైకి వెళ్ళినా అక్కడో వెంకటేశ్వరస్వామి యెదురు తగులుతూనే వుంటాడు! అంచేత విద్యాబోధనలో భౌతిక వాద దృష్టి పెంచాలి. ఓగ్లాసులో వేడికాఫీ చల్లార్చకుండా యింకోగ్లాసులో పోసి యిచ్చి నట్లు, ఒట్టినే ఆదేముడి పటమే ముందు పెట్టుకుని శాస్త్ర విజ్ఞానాన్ని బోధిస్తే రాహు కాలాలు తప్పవు మరి.

అంచేత మన సిలబస్ దృష్టిమారాలి. చదువుకీ జీవితానికీ అంతరం ఉండకూడదు. అప్పుడే చంద్రమండలంలోకివెళ్ళి [illegible] చదువుకునే దుర్దశ తప్పుతుంది.

‘దొంగల్లో మొనగాడు’ చిత్రంలో స్నేహలత, శివాజీగణేశన్

చిత్ర సమీక్ష

దొంగల్లో మొనగాడు

ఎవరూ కావాలని దొంగగా నో, దగుల్బాజీగానో తయారుకారు పరిస్థితులను బట్టి, వాటిని తట్టుకునే మనస్తత్వాలనుబట్టి మనిషి మార్గం మారుతుంటుంది అందుకే పరిస్థితులవల్ల దొంగలుగా చెలామణి అయ్యే వారిలోనూ మంచివాళ్ళూ, మొనగాళ్ళూ వుంటారు మరి. అలాంటి ఒక మొనగాడే జయా అండ్ రాజ్ కంబైన్ ‘దొంగల్లో మొనగాడు’ చిత్రం కథానాయకుడు.

తండ్రిపోలీసుఉద్యోగి, తాతపోలీసుఉద్యోగి కర్తవ్య నిర్వహణతోపాటు కొడుకు గొప్పవాడు కావాలని తండ్రి, ఆ తండ్రితండ్రి యిద్దరూ ఆశలు పెంచుకున్నారు. అహోరాత్రులు నీతి తప్పకుండా, లంచాలకు, వంచనకు తలవంచకుండా నిజాయితీగానే బ్రతికారు. తాత ఆశ నెరవేరింది. కాని తండ్రి కోర్కె తల్లకిందులైంది.

ఆ తండ్రి కొడుకు దొంగయ్యాడు. హంతకునిగా తన చేతుల్లోనే శిక్ష అనుభవించాల్సి వచ్చింది. అసందంగా కర్తవ్యాన్ని పాటించినా, ఆశ చచ్చిందని అశ్రువులు రాల్చాడు. కాని ఆ పరిస్థితులే తిరిగి ఆశను మొలకెత్తించాయ్. పగుల వంచనే తన ఆశను దిగజార్చిందని, కొడుకులో మంచితనాన్ని మానవత్వాన్ని చూడగల్గినందుకు తన ఆశను కొడుకుకు అర్పించగా యిచ్చి ఆనందంతో తుదివీడ్కోలు పొందాడు.

పోలీసు అధికారి (తండ్రి)గాను, దొంగరూపంలో వున్న కొడుకు గాను శివాజీ గణేశన్ నటనా చాతుర్యం, వైవిధ్యం ప్రేక్షకులనుర్రూత లూపుతుంది ఒక పాత్రలో అమితమైన తీవి, ఆత్మాభిమానం, మరో పాత్రలో చలిపితనం, చలాకీతనం మూర్తీభవిస్తాయ్. ఆ నటనముందు చెలియగా మంజుల, చెలిగా రోజారమణి పరిమితం యీ చిత్రానికి బలంచేకూర్చాయి

అద్భుతమైన సెట్స్ ఔట్‌డోర్ లొకేషన్స్ చిత్రీకరణ, చక్కని సెంటిమెంటు యీ చిత్రాన్ని క్రయం చిత్రాల జాబితాలో చేర్చనవసరం లేనంతగా ఆకర్షిస్తాయ్.

చిత్రపరిశ్రమలో మంచి అనుభవం గడించిన శ్రీ గుమ్మళ్ళ లక్ష్మణరావు సమర్పించిన ఈ రంగుల రమణీయ చిత్రానికి సత్యం సంగీతం, రాజశ్రీ మాటలు సమకూర్చగా, పి. వి. రాజేంద్రన్ దర్శకత్వం వహించారు.

ఆంధ్రలో నిర్మలాఫిలిం డిస్ట్రిబ్యూటర్సు ఈనెల 20 న విడుదల చేస్తున్న ఈ చిత్రానికి నిర్మాత శ్రీ గుండు సత్యనారాయణమూర్తి. ఇటీవలే ఈ చిత్రాన్ని పత్రికల వారికి ప్రత్యేకంగా చూపారు.

—వీరా

మాయింటి దేవుడు’ చిత్రంలో ఫణి

‘పెద్దన్నయ్య’

అప్పు, తప్పు చెయ్యనివాళ్ళు లోకంలో అరుదుగా ఉంటారు. అలా తప్పు చెయ్యకుండా అప్పు ఇవ్వకుండా బ్రతకడం వాసు సిద్ధాంతం. ఉన్నంతలో సంతృప్తిగా బతకాలంటాడు. ఈ పద్ధతి ప్రకారమే తమ్ముడ్ని చెల్లెళ్ళి పెంచాడు. తీర్చి దిద్దాడు. ఎన్ని ఇబ్బందుల్ని ఎదుర్కొన్నా తన సిద్ధాంతాల్ని విడనాడకుండా తల్లీ తండ్రీ అయి వారిని సాకాడు.

అప్పుచేసే ఆనందంగా బతుకుతానని తమ్ముడు, ధనవంతుడిని ప్రేమించి అన్నను వదిలేసి చెల్లెలూ వెళ్లిపోయారు. తన క్రమశిక్షణా సిద్ధాంతం ఆత్మవిశ్వాసం తనమీదే తిరుగుబాటు చేసినప్పుడు వాసు స్థితి ఏమిటి

జీవితంలో తప్పు చెయ్యకుండా, అప్పు చెయ్యకుండా ఎవరు నీతి, నిజాయితీతో బతుకుతాడో వాడే గొప్ప మనిషిగా పరిగణింపబడ్తాడు. యీ ప్రాతిపదికమీద నిర్మాణం అవుతున్న చిత్రం పాండురంగ ప్రొడక్షన్స్ “పెద్దన్నయ్య.

పెద్దన్నయ్యగా జగ్గయ్య ఆయన అర్ధాంగిగా సంగీత చెల్లెలు - తమ్ముడుగా ప్రభ చంద్రమోహన్ నటిస్తున్నారు.

రంగనాథ్, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి రాజబాబు రావి కొండలరావు కాంత, నూతన నటి ప్రవీణ, మధుబ్బాదిని ప్రముఖ పాత్రధారులు.

ఈ చిత్రానికి - మాటలు ఎస్. ఆర్. నంది, పాటలు : దాశరథి గోపి, సంగీతం : సత్యం, ఆర్ట్ : కళాకర్, కూర్పు : నరసింహారావు కెమేరా : మహదేవ.

సహనిర్మాత ఎస్. ఉమామహేశ్, నిర్వహణ : ఎం. డి. బాండ్‌బాషా,

నిర్మాత : టి. అప్పుదాస్, దర్శకత్వం : పి. డి. ప్రసాద్.

ఇంతవరకు ఐదురీళ్ళు పూర్తిఅయాయి డిసెంబరు 15 నుండి 30 వరకు జరిగే షెడ్యూళ్ళతో మరో నాలుగు రీళ్ళు పూర్తి అవుతాయి

పిచ్చి మారాజు సంక్రాంతి విడుదల

జగపతి ఉద్యోగుల అసంస్థ చేసిన సేవలను వారి సంక్షేమం నిమిత్తం, నిర్మాత, దర్శకుడు శ్రీ వి. బి. రాజేంద్ర ప్రసాద్. జగపతి స్టాఫ్ ఎంటర్‌ప్రైజెస్ పతాక క్రింద తలపెట్టిన ‘ఈస్ట్‌మన్ కలర్’ చిత్రం ‘పిచ్చి మారాజు’ నిర్మాణం పూర్తి చేసుకొని అన్నపూర్ణాఫిలిమ్స్ద్వారా సంక్రాంతికి విశాలాంధ్రఅంతటా విడుదలకు సిద్ధంగా వుంది.

‘పిచ్చి మారాజు’ కుటుంబంలోని ప్రతి ఒక్కరి కొరకు రూపొందింపబడిన చిత్రం.

కథానాయకుడుగా శోభన్‌బాబు అతడి జంటగా మంజుల, జతగా రాజబాబు నటించిన ఈ చిత్రంలో అంజలీదేవి, యస్. వరలక్ష్మి, ధూళిపాళ, అల్లురామ లింగయ్య, రావు గోపాలరావు కె వి చలం సాక్షి రంగారావు, జయమాలిని, హలం క్రొత్త తరహా పాత్రల్ని నిర్వహించారు.

మాటలు; సత్యానంద్, పాటలు; ఆత్రేయ

సంగీతం ; మహాదేవన్ ; కళ, యస్. కృష్ణారావు, ఛాయ; యస్. వెంకటరత్నం : నృత్యాలు, హీరాలాల్ ; కూర్పు: సంజీవి.

దర్శకుడు ; వి. బి. రాజేంద్రప్రసాద్ బి. యస్. పి.

నిర్మాతలు : పి యస్. రెడ్డి: యస్ ఎస్ రామమూర్తి,

విడుదల ; అన్నపూర్ణా ఫిలిమ్స్.



“పిచ్చిమారాజు” చిత్రంలో ఒక సన్నివేశం



“వేములవాడ భీమకవి” చిత్రంలో బాలకృష్ణ, రామారావు

జె జెవాణి ఆర్టు పిక్చర్స్‌వారి ప్రొడక్షన్ నెం-1

జె జెవాణి ఆర్టు పిక్చర్స్‌వారు సమర్పించు ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించు చారిత్రాత్మక చిత్రం నవంబర్ 28 వ తేదీన కర్పగం స్టుడియోలో ప్రారంభింపబడినది. ప్రసిద్ధ కథా రచయిత, నటుడు నిర్మాత యం. బాలయ్య క్లాప్‌కొట్టగా ఆంధ్రుల అభిమాన నటుడు రామకృష్ణ స్విచ్ ఆన్ చేశారు. పరిశ్రమలోని ఎందరో వచ్చి నిర్మాత, దర్శకులను అభినందించారు. పదు రోజులు జరిగిన షెడ్యూలులో ‘ఒక విశిష్ట, విభిన్న పాత్రలో’ బాలయ్య పాల్గొన్నారు. ఈ షెడ్యూలులో మూడు శ్లోకాలు, పలుత్వ సన్నివేశాలు చిత్రీకరింపబడినవి. ఈ షెడ్యూలుతో దాదాపు 4 రీళ్ళు పూర్తి అయినవి. ‘డిసెంబరు 14 నుండి 24 వ తేదీ వరకు జరుగనున్న షెడ్యూలుతో 10 రీళ్ళు పూర్తి అవుతుంది. ఈ షెడ్యూలులో ప్రభాకరరెడ్డి ఊర్వశి శారదా, బాలయ్య మరియు 500 మంది జూనియర్ కళాకారులు పాల్గొన్నారు.

కాసీషా చాంబర్, దర్బార్‌లలో జరుగనున్న చిత్రీకరణలో మూడు పాటలు హృదయాన్ని ఆహ్లాదకరంచేసే సరికొత్త పక్కీలో ఒక నృత్యం చిత్రీకరింపబడతాయి రామాయణ మహాగాథలో చరిత్రను సమన్వయం చేసి, కొన్ని అపురూప వాస్తవాలను వెలికి తెచ్చి రామాయణ మహాకావ్యానికి మరో మహోన్నత రూపకల్పన జె జేవాణీ ఆర్టు పిక్చర్స్”, ప్రొడక్షన్ నెం-1.

సుప్రసిద్ధ విమర్శకులు, మహాకవి శ్రీ॥ శ్రీ॥ తాపీ ధర్మారావు నాయుడుగారి శిష్యుడు రెండున్నర శతాబ్దములకాలం రచయితగా టెక్నీషియన్‌గా పరిశ్రమలో శ్రమించిన తోట రామ్మోహనరావు యీ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వంబాధ్యతలు చేపట్టారు. యీ చిత్రంలో ఆంధ్రుల అందాల నటుడు రామకృష్ణ, రామునిగా కనిపించడం ఒక ప్రత్యేకత.

ఈ చిత్రానికి మాటలు మోహన్ కృష్ణ, సంగీతం మాస్టర్ వేణు కెమెరా షణ్ముగం, ఆర్ట్ ఆర్. బాబు, కూర్పు సుందరం, ప్రొడక్షన్ లక్ష్మణరెడ్డి.



‘యవ్వనం కాటేసింది’ చిత్రంలో బాల తారలతో కృష్ణంరాజు

జె జె వాణి ఆర్టు పిక్చర్స్ “ప్రొడక్షన్ నెం-1” షూటింగ్ సందర్భంగా రామకృష్ణకు పూలమాల వేస్తున్న తోట రామ్మోహనరావు

అతి త్వరలో “అమ్మా-నాన్న”

నవంబరు 20 వ తేదీన విశాలాంధ్ర అంతటా విడుదల కావలసిన రవీంద్ర ఆర్టు పిక్చర్స్‌వారి ‘అమ్మా నాన్న’ చిత్రాన్ని అనివార్య కారణాలవలన రిలీజ్ ఆపుచేయటం జరిగింది.

అన్ని అలంకరణలతో అత్యద్భుతంగా నిర్మింపబడిన ఈ సరికొత్త సాంఘిక చిత్రాన్ని అతి త్వరలోనే అఖిలాంధ్ర కళాప్రియులకు అందజేయాలని చిత్ర నిర్మాత శ్రీ తమ్మారెడ్డి కృష్ణమూర్తి సంకల్పించారు.

కృష్ణంరాజు, రాజబాబు ప్రభ, రమాప్రభ, బేబీరోహిణి, నిర్మల, గోకిన రామారావు, ముక్కామల, చంద్రమోహన్, ప్రముఖ తమ పాత్రలను కడు సమర్థవంతంగా నటించి మెప్పించారు. ఆయుధ శృంగారం, రౌడీల ముష్టియుద్ధాలు నేత్రానందకరమయిన ఫొటోగ్రఫీ కళానైపుణ్యం, క్లయిమాక్సుకు సంబంధించిన సన్నివేశం ముఖ్యంగా శ్రీ టి. లెనిన్ బాబు అపూర్వమైన దర్శకత్వం ఈ చిత్రానికి ప్రత్యేకాకర్షణలుగా చేకూరాయి

అమ్మానాన్నలపిలుపులోనే మాధుర్యమైన మమత వుంది, ఆ తియ్యని బంధానికి రూపకల్పనగా మృదుమధురంగా రూపొందింపబడిన ఈ “అమ్మా నాన్న” చిత్రాన్ని లక్ష్మీఫిలింస్‌వారు విడుదల చేస్తారు.

సురేష్ ప్రొడక్షన్స్ ఉద్యోగులకు కాలనీ

‘సోగ్గాడు’ గోష్ఠిలో అధినేత శ్రీ రామానాయుడు ప్రకటన

సురేష్ సంస్థలో చాలా కాలంగా పని చేస్తున్న ఉద్యోగుల కోసం ఒక కాలనీ కట్టి ఉచితంగా యివ్వాలనే ఉద్దేశంతో అందుకు కావలసిన స్థలం కూడా సేకరించడం జరిగిందని శ్రీ డి. రామానాయుడు ‘సోగ్గాడు’ విడుదల సందర్భంగా జరిగిన ఇష్టాగోష్టిలో మాట్లాడుతూ ప్రకటించారు.

విజయవాడ మనోరమ హోటల్‌లో జరిగిన యీ సమావేశంలో శ్రీ డి. రామానాయుడుతోపాటు, రచయితలు శ్రీ బాలమురుగన్, శ్రీ మోదుకూరి జాన్సన్, ఎడిటర్ శ్రీ మార్తాండ్ పాల్గొన్నారు.

‘తెలుగు చిత్రాలను హిందీ చిత్రాల స్థాయిలో నిర్మించి - తెలుగు చిత్రాలకు ఉన్నత స్థానం కల్పించిన రామానాయుడు గారు అభినందనీయులు. తెలుగు పల్లె వాతావరణం కోసం సోగ్గాడుచిత్రాన్ని ఒక్క వీధులను కూడా సెట్టుచేయకుండా అధిక వ్యయంతో, శ్రమతో ఆంధ్రదేశంలో నిర్మించడం వారి పట్టుదలకు నిదర్శనం అని స్వాగతం చెబుతూ శ్రీ కాట్రగడ్డ నరసయ్య అన్నారు

సభాధ్యక్షులు శ్రీ రెంటాల మాట్లాడుతూ శ్రీ రామానాయుడు మంచి అభిరుచిగల నిర్మాత అనీ, సోగ్గాడు మంచి హుషారైన చిత్రం అనీ అన్నారు.

కథా రచయిత శ్రీ బాలమురుగన్ తమిళంలో మాట్లాడుతూ ‘శ్రీ నాయుడుగారి యూనిట్‌లో తనకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

శ్రీ జాన్సన్ - “శ్రీ నాయుడు గారు తనకిచ్చిన అవకాశానికి, ప్రోత్సాహానికి ఆయనకి ఋణపడి వుంటాను.’ అన్నారు.

శ్రీ రామానాయుడు మాట్లాడుతూ - జనవరిలో “సెక్రెటరీ” చిత్రం ప్రధమంగా హైదరాబాదులో, శ్రీ అక్కినేని స్టూడియోలో ప్రారంభ చిత్రంగా నిర్మిస్తున్నానని, 1976 లో ప్రయోగాత్మక చిత్రం ఒకటి నిర్మిస్తానని, పౌరాణిక చిత్రం తీసే ప్రతిపాదనవుంది కానీ - అది 1976 లో మాత్రం సాధ్యం కాదని పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ అన్నారు.

గాయనికి రు. 500 బహుమతి !

ఈ కార్యక్రమం ముగింపులో పాటపాడి అందరినీ ముగ్ధులను చేసిన అంధయువతి మాంటిస్సోరి పాఠశాల సంగీతం టీచరు కుమారి సుభద్రకు శ్రీ రామానాయుడు వాయిద్యాలను కొనుక్కోడానికిగాను రు. 500/- బహూకరించారు.

ఈ సభకు పత్రికా విలేకరులతోపాటు, ఔత్సాహిక కళాకారులు, ప్రముఖులు విచ్చేశారు. శ్రీ దత్తాత్రేయ శర్మ (ఆంధ్రప్రభ) శ్రీ నాయుడుగారి ప్రతిభను ప్రశంసిస్తూ వచన గేయం చదివారు,

ప్రారంభంలో స్వాగతం పలికి. జీవితం, సినిమా, స్క్రిప్టు అనే వ్యాసాన్ని శ్రీ కె వరసయ్య చదివారు.

ఓ మంచి నాటిక ప్రదర్శన “వాస్తవం”

ఇటీవల విజయవాడ రోటరీ క్లబ్ ఆడిటోరియంలో ప్రదర్శింపబడిన “వాస్తవం” నాటకం శిల్పసమన్వితమైన సంభాషణలు సంఘటనలు బాగావున్న ఓ మంచి ప్రదర్శనే అని చెప్పొచ్చు.

అందులో విషయంకూడా సమకాలీన రాజకీయ. సాంఘిక పరిస్థితులు, పరిణామాలకూ అవసరమైనదే. అయితే నాటిక, (నాటక రచన చేసినప్పటికీ) నేటికీ మధ్య వచ్చిన మార్పుల దృష్ట్యా కొన్ని కొత్త మార్పులు అవసరం. అవగాహనలో మరింత స్పష్టత అవసరమనిపిస్తుంది

ఈ నాటక రచనలో సిద్ధహస్తుడైన ఆత్రేయ రచనకు తోడు, ప్రశస్తం పెరిగిన టెక్నిక్‌ను అందుకోగల యువ దర్శకుడు శ్రీ సి హెచ్. కబీర్‌దాస్ దర్శకత్వంలో ప్రదర్శన పరుగులు తీసింది. ప్రధాన పాత్రధారులయిన పురుషోత్తము పాత్రుడు, వెంకటపతిరాజు, హృదయ రాజు, బి. బాబూరావు, డా॥ సుబ్బరాజు చాలా పాత్రోచితంగా నటించి మెప్పించారు,

కోటయ్య (క్లారినెట్), జయరాజ్ (తబలా) సహకారంతో ప్రేమ్‌జీ సంగీత సారథ్యంలో ఆంథోసీసిస్కో నేపథ్యగానం ప్రదర్శనకు నిండుతనం యిచ్చింది.

ఇంకా శ్రీయుతులు పి యస్. వి. ప్రసాద్, సీతారామరాజు, కె వి. కృష్ణారావు, రాధాకృష్ణరాజు, మురళీకృష్ణ రామారావు, చలం నటించిన యీ నాటకం మంచి ప్రదర్శన సౌలభ్యంకూడా వున్నదే

శ్రీ టి వెంకటపతిరాజు నిర్వహణలో యీ మంచి నాటకాన్ని ప్రదర్శించిన ముత్యాలంపాడు ప్రజానాట్యమండలి దళం కొద్ది మార్పులతోనైనా మరింత నేర్పుగా ఓర్పుగా మరిన్ని ప్రదర్శనలిచ్చి పేరు సార్థకం చేసుకుంటుందని ఆశిద్దాం.

—వీరా

“కొత్త మలుపు”-ఒగ్గు కథ ప్రదర్శనలు

తెలంగాణా జానపద కళారూపం

వరంగల్‌జిల్లా ప్రజా నాట్యమండలి యువ కార్యకర్త శ్రీ జి. యాదగిరి “కొత్తమలుపు” అనే పేరుతో రచించిన ఒగ్గు కథ యిటీవల జనగామ ప్రజా నాట్యమండలి శాఖచే జనగామలో ప్రదర్శింపబడి మన్ననలందుకున్నది.

తెలంగాణా ప్రాంతంలో మంచిప్రాశస్త్యమందుకున్న జానపద కళారూపాలలో ఒగ్గు కథ ఒకటి.

గ్రామీణ ప్రాంతాలలో ధనాఢ్యవర్గాల దౌర్జన్యాలు. బలహీనవర్గాల స్థితి గతులు చిత్రిస్తూ 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రభావాన్ని తెలియజెప్పే యీ రూపం జనగామలో పంచాయతీరాజ్ దినోత్సవం, తెలుగు సప్తాహం, అంతర్జాతీయ మహిళా సంవత్సర ఉత్సవం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యాన 10 రోజులు జరిగిన సాంస్కృతికోత్సవాలలో ప్రశంసల నందుకున్నది. గిర్నిగడ్డ, సీబులబజారు, నెహ్రూ విగ్రహం, మున్సిపల్ గ్రౌండ్సులో ప్రదర్శింపబడింది.

ప్రధాని హైదరాబాద్ వచ్చిన సందర్భంలో స్థానిక యూత్‌కాంగ్రెస్, ప్రజానాట్యమండలిశాఖ సమైక్యంగా లారీమీద మైకుపెట్టి హైదరాబాదులో యీ ప్రదర్శన నిచ్చాయి.

మహ్యాలపేటలో ఆంధ్రప్రదేశ్ గీతకార్మిక మహాసభ జరిగిన సందర్భంగా బహిరంగ సభానంతరం ప్రజానాట్యమండలిశాఖ యీ రూపాన్ని ప్రశంసనీయంగా ప్రదర్శించింది. ఈ ప్రదర్శన తిలకించిన జనగామ మున్సిపల్ కమిషనర్ ప్రజానాట్యమండలికి ప్రత్యేకంగా నటరాజ విగ్రహాన్ని బహూకరించుతూ సాంఘిక సమస్యను ‘ఒగ్గు కథ’గా చిత్రీకరించి ప్రజాచైతన్య ప్రదర్శనకు కృషి చేస్తున్న ప్రజానాట్యమండలిశాఖను హృదయపూర్వకంగా అభినందించారు.

ఈ కళారూపాన్ని శ్రీయుతులు జి.యాదగిరి, కాసి సత్తయ్య, కె. రాంనర్సయ్య, కాశ మీనయ్య ప్రదర్శించారు.

“నవజీవనము” నృత్య నాటిక ప్రదర్శన

విశాఖ వ్యవసాయ పారిశ్రామిక ఎగ్జిబిషనులో నాట్యాచార్య శ్రీ కోరాడనరసింహారావు బృందం “నవజీవనము” నృత్య నాటకాన్ని ప్రదర్శించారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమంపై ఇది రూపొందింపబడినట్లు కేంద్ర ప్రభుత్వ ఫీల్డ్ పబ్లిసిటి ఆఫీసర్ శ్రీ ఎం. వెంకటేశ్వర్లు సంక్షిప్తంగా తెలియజేశారు.

శ్రీ అడుసుమిల్లి చంద్రశేఖర్, శ్రీ కోనాడ, కామూరి విజయలక్ష్మి, ఆయా ప్రాంతాలలో మిక్కిలి నైపుణ్యముతో అభినయించి ప్రేక్షకుల మన్ననలను అందుకొన్నారు. శ్రీ కిల్లాడసత్యం, శ్రీ సుకుమార్ కొమ్మూరి స్వరూపరాణి, శ్రీమతి నాగమణి బుద్దదేవ్ అమయొక్క హావభావ విన్యాసముతో మిక్కిలి భావోద్రేకముతో నర్తించి ప్రేక్షకుల హృదయములకు హత్తుకొనునట్లు చేశారు. శ్రీ బుద్దదేవ్ సంగీత సారథ్యము వహించారు.

శ్రీ యం. భాస్కర్ తన సహజ శ్రీ గాత్రముతో వీనుల విందు చేశారు.

చిన్నప్పుడు :

శేఖరంమాష్టారు అంటే నాకెంత కోపమో చెప్పలేను. అందుకు కారణం లేకపోలేదు.

నేను ఎలిమెంటరీ స్కూల్లో చదువుతూ ఉన్నపుడు ఆయన మా క్లాసు మాష్టారు.

నేను అయిదోక్లాసు ప్యాసయి ఆరోక్లాసులోకి వెళ్ళాను ఆయన బాధ తప్పిపోయిందనుకున్నాను. కాని మాష్టారుకూడా అయిదో క్లాసునుంచి ఆరోక్లాసు టీచరు అయినారు అయిదో తరగతినుంచి, ఎనిమిదో తరగతి వరకూ నేను ఎలిమెంటరీ స్కూల్లో ఉన్నంత కాలం నన్ను వెంటాడి నానాబాధలూ పెట్టారు ఆయన.

ఆడపిల్లలముందు నాచేత గుంజీలు తీయించేడు. చింతబెత్తంతో వీపు చిటకొట్టేడు. రూళ్ళకర్రతో మండలు విరగ్గొట్టేడు

నేను జవాబులు చెప్పకపోతే, ఆడపిల్లల చేత జవాబులు చెప్పించి వాళ్ళచేత నా చెంపలు వాయగొట్టించేవాడు

వజ్రకాంతం అనే అమ్మాయి నా గూబ గుయ్ మనేలాగ ఎంతగట్టిగా కొట్టిందనుకున్నారూ ! ఆ దెబ్బ యిప్పటికీ నేను మర్చిపోలేదు

నేను అప్పుడే నిశ్చయించుకున్నాను.

నేను పెద్దయినాక, నాన్నగారిలాగా మంచి ఉద్యోగం చేస్తున్నప్పుడు ఈ మాష్టార్ని రోడ్డుమీద నించోపెట్టి ఆ చెంపా యీ చెంపా ఎడా పెడా వజ్రకాంతంకంటే గట్టిగా కొట్టాలి అని !

మొదటిరోజు చెంపలు వాయించేస్తాను రెండోరోజు గట్టిగా మొట్టికాయలు మొట్టేసి, మూడోరోజు చింతబెత్తంతో దబదబా బాదేస్తాను.

ఇప్పుడు చిన్నవాణ్ణి కాబట్టి యీ మాష్టారు యింతలా కొడుతున్నాడు కాని రేపు నేను కూడా నాన్నగారి అంత పెద్దవాడినయి పెద్ద ఉద్యోగం చేస్తుంటే ఏం కొట్టగలడూ ?

నేను పెద్దవాడినయ్యాక మాష్టారిమీద పగతీర్చుకోకుండా ఉంటానా ?

పెద్దయ్యాక :

నేను పెద్దవాడినయ్యాను, నాన్నగారి కంటే పొడుగ్గా బలంగా తయారయ్యాను, హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నాను

ఇన్నిరోజుల తర్వాత యిప్పుడు మళ్ళీ మా స్వంత వూరువచ్చాను.

ఊరంతా చాలా మారింది నా చిన్నతనంలో ఉన్నంత ప్రశాంతత యిప్పుడు కనిపించడం లేదు.

ప్రొద్దుట బజారుకెళ్ళి యింటికి వస్తున్నప్పుడు వజ్రకాంతం కనిపించింది. ముందు పోల్చుకోలేకపోయాను, ఆమే పలకరించింది. చింపిరి జుత్తూ, చింకిచీరా, జాకెట్టు అవీ బాగా మాసిపోయి వున్నాయి. చిన్న పిల్లను ఎత్తుకుంది అమె వెంట మరో యిద్దరు పిల్లలు ఉన్నారు.

“ఈ పిల్లలెవరూ ?” అని అడిగాను.

వజ్రకాంతం చెప్పలేక నవ్వింది. నాకు అర్థమై నవ్వేను. ఇంతకీ వాళ్లు వజ్రకాంతం పిల్లలే !

“చంటిదానికి జ్వరం వస్తోంది హాస్పటల్‌కు తీసుకు వెళ్తున్నాను” అన్నది

ఆమెను చూస్తే జాలి వేసింది. జేబులోనుంచి అయిదు రూపాయల కాగితాన్ని తీసి ‘పిల్లకేమైనా కొనిపెట్టు” అని యిచ్చాను,

వజ్రకాంతం ముందు తీసుకోలేదు. బలవంతంమీద పుచ్చుకొని “మీరు ఇంకో అయిదు రూపాయలు బాకీ వుంటారు.” అంది

నేను ఆశ్చర్యపోతూ “ఎందుకూ ?” అని అడిగను.

“చిన్నప్పుడు స్కూల్లో మీ రెండు చెంపలు వాయించాను గుర్తుందా? యిప్పుడు అయిదు రూపాయిలే యిచ్చారు. రెండో చెంపకు మరో అయిదు రూపాయలు ఇవ్వాలిగ !” అంది నవ్వుతూ.

నేను నవ్వకుండా ఉండలేక పోయాను “ఆ దెబ్బలు మరోసారి యిచ్చుకుంటాలే” అని ముందుకు సాగను.

నేను చిన్నప్పటి సంగతులు తలుచుకుంటూ నడిచి వస్తున్నాను.

ఇంతలో ఓ కుర్రాడు గబగబా పరుగెత్తుకుంటూ వచ్చినన్ను గభాలున గుద్దేసి. అగనయినా ఆగకుండా పారిపోయాడు.

“ఏమిటా” అని ఇటు చూద్దునుగదా ! శేఖరం మాష్టారు కనిపించారు.

‘మాష్టారూ !’ అని కేకేసి గబగబా వెళ్ళి “నమస్కారమండీ: బావున్నారా? అని పలకరించాను

ఆయన నన్ను పోల్చుకోలేకపోయారు, వంగి కాలు చూసుకుంటున్నారు.

“ఏమయిందండీ ” అని అడిగేను.

“ఎవరో కుర్రాడు రాయి విసిరేసి పారిపోయాడు తలకు తగిలేదేకాని తప్పి కాలికి తగిలింది” అన్నారు.

“ఎవరండీవాడు ?”

“ఎవరో బళ్ళో చదువుకునే కుర్రాడే ! ఏదో గుంజీలు తీయించానో చింతబెత్తంతో కొట్టాననో కోపంవచ్చి, యీ విధంగా సాధించాడు. పర్వాలేదులే అదే పోతుంది’ అంటూ ఆయన యింత మట్టి తీసి గాయంమీద పోశారు.

నన్ను నేను పరిచయం చేసుకున్నాక గుర్తుపట్టి “ఎంతవాడివయ్యావ్ ?” అన్నారు అప్యాయంగా.

ఆయన్ని చూస్తుంటే చిన్నప్పటినా కోపమంతా ఏమయిందోగాని చాలా జాలివేసింది.

చింకిపంచా, చింకి చొక్కా. వేసుకున్నారు. కోటూ, చెప్పులూ, లేవు కళ్ళద్దాలు మాత్రం ఉన్నాయి

“రండి, కాఫీతాగుదాం !” అని పిలిచాను

నా బలవంతంమీద హోటల్‌కి వచ్చేరు మాష్టారు.

“టిఫిన్ తీసుకుంటారా ?”

“వద్దులే !- పోనీ. నీ యిష్టం !” అన్నారు. టిఫినూ కాఫీ తీసుకున్నాం !

మా చదువులకీ యిప్పటి చదువులకీ బాగా తేడా వచ్చేసిందండీ మాష్టారూ ” అన్నాను.

“చదువులమాట ఎలా వున్నా పిల్లలలో బాగా మార్పువచ్చిందయ్యా ! అప్పుడు మిమ్మల్ని ఒక్కపూట పాఠం చదువుకోక పోతే ఎంతగట్టిగా కొట్టేవాణ్ణి ! అయినా మీరు నోరుమెదిపేవారా ? ఇప్పుడు చూడు గట్టిగా తిడితేనే తన్నడానికి సిద్ధమవుతున్నారు. వీళ్ళు ఏంచేసినా మాష్టారుగా, నా కర్తవ్యం నేను నెరవేర్చకతప్పదుగదా !” అన్నారు.

పాపం ! యిన్ని సంవత్సరాలనుంచీ యిన్నివేలమంది పిల్లలకు చదువులు చెప్పి వాళ్ళని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే మాష్టారుకు మిగిలేవి వాళ్ళచేత తిట్లూ, దెబ్బలూనా ? ఆయన సంపాదించింది చింకి బట్టలా ?

మాష్టారువద్ద సెలవు తీసుకుని యింటికి వచ్చాను

చిన్నప్పుడు, మీలాగే మాష్టార్ని తిట్టినందుకు మనసులో చాలా బాధపడ్డాను

నిర్వహణ : గీతా సుబ్బారావ్



‘ఏరా...హోంవర్క్ నిండా ఇన్ని తప్పులు వచ్చాయ్?...’

‘ఏం చెయ్యనుసార్... మా అమ్మ ఊళ్లో లేదు! మా నాన్న అలాచేసి యిచ్చాడు...’

పిల్లలూ ! మీరు కూడా పెద్దవాళ్ల అయ్యాక నాలాగే తప్పకుండా బాధపడతారు. ఆ బాధనుంచి తప్పించుకునే కిటుకు మీ చేతిలోనేవుంది

చిన్నారిలోకంలో

15 ఏళ్ళలోపు బాలబాలికలు రాసే కథలకు మాత్రమే ఎక్కువ అవకాశం ఇవ్వబడుతుంది. సం॥

ఈ వారం గేయం

అమ్మా నాకు
బొమ్మా వద్దు
తమ్ముకావాలే!
బొమ్మా నాతో
బువ్వా తినదు
తమ్ముా కావాలే!
ఆటా నాతో
ఆడా లేదు
తోడూ రాలేదే!
పాటా నాతో
పాడా లేదు
పాడు బొమ్మే!
తమ్ముా నాకు
తోడూ వచ్చు
తమ్ముా నివ్వవే!
తమ్ముా నాతో
కబుర్లు చెప్పు
అమ్మా ఇవ్వవే!
తమ్ముా నేను
కొమ్మా ఎక్కి
కాయా కోయాలే!
బొమ్మా వద్దు
తమ్ము నాకు
అమ్మా ఇవ్వవే!

పరిషత్, సమితుల అధికారాలు తగ్గించేందుకు త్వరలో ఆర్డినెన్స్?

హైదరాబాద్, డిసెంబరు 19

జిల్లా పరిషత్ అధ్యక్షులకు, పంచాయతీ సమితి అధ్యక్షులకు అప్పగించిన కొన్ని అధికారాలను ఉపసంహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో ఆర్డినెన్సు జారీచేయవచ్చునని తెలుస్తున్నది

జిల్లా పరిషత్ పంచాయతీ సమితుల అధ్యక్షుల, సభ్యుల ప్రస్తుత పదవీకాలాన్ని మరొకసారి పొడిగించడం సాధ్యం కాదు. కనుక ప్రస్తుత పదవీ కాలం ముగియగానే ఈ సంస్థల నిర్వహణకై రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఆఫీసర్లను నియమించాలనుకుంటున్నది.

సమితి అధ్యక్షుల పదవీ కాలం వచ్చే నెల 10 వ తేదీతో ముగుస్తుంది. పంచాయతీ అధ్యక్షుల, సభ్యుల పదవీకాలం వచ్చే జూన్ ఆఖరు నాటికి ముగుస్తుంది. పరిషత్ల పదవీకాలం వచ్చే ఫిబ్రవరి నాటికి ముగుస్తుంది.

టీచర్ల బదిలీల విషయంలోనూ, మరి కొన్ని ఇతర విషయాలలోనూ సమితుల అధ్యక్షులు తమ అధికారాలను సక్రమంగా వినియోగించుకోలేదన్న అభిప్రాయం ప్రభుత్వానికి కలిగినందున అధికారాల ఉపసంహరణకు ఆర్డినెన్సు జారీచేయబోతున్నదని తెలుస్తున్నది

అద్దెకు కావలెను

విజయవాడలో గవర్నరు పేటలోగాని, సూర్యారావుపేటలోగాని అధునాతనముగా నిర్మించిన మేడగాని, డాబాగాని నివాసమునకు కావలెను. అద్దె వివరములతో ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి

పోస్టుబాక్సు నెం 1001
విశాలాంధ్ర
విజయవాడ-4

వివాహములు

మీ పిల్లల వివాహము ఒక సమస్యా? దానిని మాకు వదిలేయండి మా సంస్థలో సభ్యులుగా చేరండి వివరములకు

Marriage Links. Patamata,
Vijayawada-6 Phone : 86-358

తెల్లమచ్చలు

మా మందులు వాడినందువలన అతి తక్కువ కాలమైన 3 రోజులలోనే తెల్లమచ్చలు మామూలు రంగుగా మారిపోతాయి ఒక షిప్ మందు ఉచితంగా ఇవ్వబడుతుంది అడ్రసు పంపి పూర్తి కోర్సును పొందండి. మీ పూర్తి చిరునామా ఇంగ్లీషులో వ్రాయండి.

Kanchan Ausdhalaya (v)
P. O. Katrisarai (Gaya)

దీర్ఘవ్యాధులకు ఉత్తమసిద్ధవైద్యం

హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి శక్షమునపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పుష్టి ద్వారా కూడా వైద్యం చేయబడును వరిబీజం (బుడ్డ,) మూత్ర వ్యాధులు. ఆపరేషన్ లేకుండా రండి, డా॥ దేవర, ఫోన్ 551 మార్వాడి గుడివద్ద, తెనాలి బ్రాంచి : 9-డి శివాజీస్ట్రీట్ . మద్రాసు-17

బెల్లం ఉత్పత్తిచేసే పవర్ క్రషర్లకు లైసెన్సులు

హైదరాబాదు, డిసెంబరు 19

రాష్ట్రంలో బెల్లం తయారుచేసే పవర్ క్రషరు అన్నీ లైసెన్సు పొందాలని ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది.

పంచదార ఉత్పత్తిని అధికం చేయాలనే జాతీయ స్ఫూర్తికి అనుగుణంగా ఈ చర్య చేపట్టినట్లు వ్యవసాయశాఖామంత్రి శ్రీ జె. చొక్కారావు నేడిక్కడ సచివాలయంలో పత్రికా సమావేశంలో వెల్లడించారు

రాష్ట్రంలో 1973 లెక్కల ప్రకారం మొత్తం 7 వేల పవర్ క్రషర్లు వున్నాయని తెలియజేశారు.

ఈ ఉత్తర్వును నవంబరు 7 వ తేదీ జారీ చేశారు.

ఈ ఉత్తర్వు ప్రకారం ప్రస్తుతం నెలకొల్పబడి వున్న పవర్ క్రషర్లు మొత్తం లైసెన్సుల కొరకు చెరకు కమిషనరుకు దరఖాస్తులను పెట్టుకొనవలసి వుంటుంది.

ఉత్తర్వు నవంబరు 7 వ తేదీనుండి అమలులోకి వచ్చినప్పటికీ పరిస్థితులదృష్ట్యా లైసెన్సు లేదనే పేరుతో పవర్ క్రషర్లకు సరఫరా చేసే విద్యుత్తును నిలిపి వేయరాదని మంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలియజేశారు.

ఉత్తర్వు సీజన్ మధ్యకాలంలో జారీచేసినందున ఈ సీజను వరకు పై అవకాశం కల్పించినట్లు శ్రీ చొక్కారావు వివరించారు.

పవర్ క్రషర్లను క్రమబద్ధం చేయడానికి వ్యాపార సరళిలో కొనసాగిస్తున్న క్రషర్లను అదుపులో పెట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యకు ప్రధానోద్దేశ్యాలను ఆయన చెప్పారు.

రైతులు గానుగులతో తిప్పుకొనే విధానానికి ఈ లైసెన్సు విధానం వర్తించదని ప్రకటించారు.

పంచదార ఫ్యాక్టరీలకు అవసరమైన చెరకు సరఫరా జరిగే విధంగా ప్రస్తుత పవర్ క్రషర్లకు లైసెన్సు మంజూరుపద్ధతి వుంటుంది మంజూరు చేసిన లైసెన్సు సెప్టెంబరు 1 వ తేదీ నుండి 12 మాసాల వరకు అమలులో వుంటుంది.

పంచదార ఫ్యాక్టరీలకు సరఫరా చేసే చెరకుకు పదిహేను రోజులలోపు డబ్బు చెల్లించని యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా అధికారులను ఆదేశించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తెలియజేశారు

ఒకవేళ డబ్బు చెల్లింపు ఆలస్యం జరిగే పక్షంలో దాదాపు 15 శాతం వడ్డీ కూడా దానిపై చెల్లించడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఎల్. ఐ. సి. వ్యాపారం 11 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ డిసెంబరు 19

ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబరు వరకుగల మొదటి 8 నెలల్లో ఎల్. ఐ. సి. వ్యాపారం దాదాపు 11 శాతం పెరిగింది.

విదేశీ వ్యాపారంతోసహా రు. 834.1 కోట్ల నుంచి రు 936.84 కోట్లకు ఎల్. ఐ. సి. వ్యాపారం పెరిగింది

ఈ కాలంలోనే పాలసీల సంఖ్య 57,345 నుంచి 9.45 లక్షలకు పెరిగింది.

సమ్మెల నిషేధం

మద్రాసు డిసెంబరు 20

భారత రక్షణ నిబంధనల క్రింద నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్లో ఆరు నెలలపాటు సమ్మెలు నిషేధించింది

తమిళనాడు ప్రభుత్వం ఈ విషయాన్ని గజిట్లో ప్రకటించింది

నెలాఖరు వరకూ సబ్సిడీ రేటుకే కాఫీపొడి అమ్మకం

న్యూఢిల్లీ డిసెంబరు 20

స్పెషల్ బ్లెండ్ కాఫీపొడిని సబ్సిడీ రేటు క్రింద అమ్మడం ఈ నెల 31 వ తేదీ వరకూ కొనసాగుతుంది.

కిలోకు రు. 16.50 ఖర్చయ్యే కాఫీ పొడిని రు 11 70 కే అమ్ముతున్నామని కాఫీబోర్డు ఛైర్మన్ శ్రీ హెచ్. వి. ఆర్. రెడ్డి చెప్పారు. వచ్చే ఏడాది కూడా సబ్సిడీ కొనసాగించాలని వారు భావిస్తున్నట్లు శ్రీ రెడ్డి చెప్పారు.

మూడు జిల్లాలకు అదనంగా పోచంపాడు ప్రాజెక్టు జలాలు

గోదావరి జలాల ఒప్పందంద్వారా లభించగల అవకాశం

హైదరాబాద్, డిసెంబరు 19

పోచంపాడు ప్రాజెక్టు జలాలను నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు సరఫరా చేసేందుకు గల అవకాశాలను పరిశీలించుటకు ఒక ప్రత్యేక సెల్లును ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ఈ రోజు ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్, కర్నాటక, ఒరిస్సా మధ్యప్రదేశ్, మహారాష్ట్రల ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాలపై ఒప్పందం జరిగిన అనంతరం ఈ ప్రత్యేక సెల్ ఏర్పాటు [illegible] భావిస్తున్నారు.

నల్గొండలో గత బుధవారం రాత్రి జరిగిన బహిరంగసభలో కూడా ముఖ్యమంత్రి ఈ విషయాన్ని సూచనప్రాయంగా చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టు క్రింద దక్షిణ కాల్వను పొడిగించితే నల్గొండ, వరంగల్ ఖమ్మం జిల్లాలకు గోదావరి జలాలు అందజేయ వచ్చునేది నిర్వివాదాంశంగా నిపుణులు భావిస్తున్నారు.

చాలా కాలం క్రిందటే ఈ కాల్వను పొడిగించటానికి గల అవకాశాలను పరిశీలించారు అది సాధ్యమేనన్న భావం కూడా ఏర్పడింది. అయితే మన రాష్ట్రం వంతుకు ఎంతమేరకు గోదావరి జలాలు లభిస్తాయన్నది తెలియక పోవడంవల్ల అది అలా నిలిచి పోయింది

ఈ విస్తరణలో నూనెరు డామ్ ప్రధాన పాత్ర వహిస్తుంది దక్షిణ కాల్వ మానేరుకు చేరగలదని భావిస్తున్నారు.

మంత్రివర్గ విస్తరణపై అచ్యుతమీనన్ వివరణ

కొట్టాయం, డిసెంబరు 19

కేరళ కాంగ్రెస్ మంత్రివర్గంలో చేరిన తరువాత, మరే యితర పార్టీలు ఐక్య సంఘటనలో చేరినా మంత్రివర్గం మరింత విస్తరణ జరగబోదని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడిక్కడ తెలియజేశారు.

ఐక్యసంఘటన విధానం, కార్యక్రమంతో ఏకీభవించే పార్టీలు ఐక్యసంఘటనలో చేరడానికి ఆహ్వానించబడతాయని, అయితే మంత్రివర్గాన్ని విస్తరించే ప్రశ్నలేదని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన తెలిపారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రివర్గ విస్తరణకు ముందు ఈ విషయాన్ని ప్రధానితో, కేంద్ర నాయకులతో చర్చించేందుకు తాను ఢిల్లీ వెళ్ళే ఆలోచన లేదని ఆయన చెప్పారు.

జనవరిలో జాతీయ ఎపెక్స్ బాడీ సమావేశం

న్యూఢిల్లీ డిసెంబరు 19

రాష్ట్రస్థాయిలో ఎపెక్స్‌బాడీల ఏర్పాటుపై ఆయా రాష్ట్రాలు సాధించిన పురోగతిని సమీక్షించే నిమిత్తం జనవరి 10, 11 తేదీలలో ఇక్కడ జరగనున్న జాతీయ ఎపెక్స్ బాడీ సమావేశానికి అన్నిరాష్ట్రాల కార్మిక మంత్రులు హాజరౌతారు

రాష్ట్ర స్థాయి ఎపెక్స్ బాడీలు సమర్థవంతంగా పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలు అందులో క్రియాశీలంగాపాల్గొనాలని నవంబరు 20 న ఢిల్లీలో జరిగిన జాతీయ ఎపెక్స్‌బాడీ సమావేశం రాష్ట్రాలను కోరింది.

కేంద్ర కార్మికశాఖ అనేకమారు విజ్ఞప్తులు చేసినప్పటికీ చాలా రాష్ట్రాలు రాష్ట్రస్థాయి ఎపెక్స్ బాడీలను ఏర్పాటు చేయలేదని. ఏర్పాటు చేసిన రాష్ట్రాలలో కూడా అవి సమర్థవంతంగా పనిచేయడంలేదని కేంద్ర కార్మిక మంత్రికి ఫిర్యాదులు అందుతున్నందున జనవరి సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

మద్యనిషేధ కార్యకర్తల శిబిరం ప్రారంభం నేడే

హైదరాబాద్, డిసెంబరు 20

మద్యనిషేధ కార్యకర్తల రాష్ట్ర స్థాయి శిబిరం హైదరాబాద్ సమీపంలోని యాదగిరి గుట్టలో డిసెంబర్ 21 న జరుగుతుంది.

మద్యనిషేధానికి సంబంధించి 12 అంశాల కార్యక్రమం చర్చిస్తారు.

అఖిలభారత మద్య నిషేధ మండలి అధ్యక్షులు డా॥ సుశీలానయ్యర్, కార్యదర్శి శ్రీరాం చందోక్ హాజరవుతారు

ఆంధ్ర ప్రదేశ్‌నుండి దాదాపు 1 0 మంది కార్యకర్తలు హాజరవుతారని భావిస్తున్నారు.

బారువాకు సేఠీ ఆహ్వానం

న్యూఢిల్లీ, డిసెంబరు 19

మధ్యప్రదేశ్‌లో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో సాధించిన పురోగతిని తెలుసుకోవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి కె బారువాను ముఖ్యమంత్రి శ్రీ పి సి సేఠీ కోరారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్ బి చావన్ కూడా శ్రీ బారువాను కలుసుకొన్నారు.

మహిళా వైద్యుల సదస్సు నేడే

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 20

రేపు ఇక్కడ జరుగనున్న రాష్ట్ర మహిళా వైద్యుల సదస్సు సందర్భంగా వైద్యవృత్తిలో అద్వితీయమైన మహిళలను సన్మానించనున్నట్లు రాష్ట్ర మహిళా వైద్యుల సంఘం నేడు ప్రకటించింది.

నేడిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో సంఘ అధ్యక్షులు, రాష్ట్ర వైద్యశాఖ అదనపు డైరెక్టరు డాక్టర్ రమణి పై విషయం చెప్పారు

సన్మానితులలో పద్మశ్రీ డాక్టర్ [illegible] (భారతదేశంలో వైద్యురాలుగా నియమింపబడిన ప్రథమ మహిళ), డాక్టర్ వి. యస్. నాయుడు డాక్టర్ శాంతాబాయి డాక్టర్ గిరిజ, డాక్టర్ [illegible] ప్రభృతులు వున్నట్లు ఆమె తెలిపారు

1918 లో ఏర్పడిన భారతీయ మహిళా వైద్యుల సంఘం రాష్ట్ర శాఖను పునరుద్ధరించి సభ్యత్వం చేర్పించాలని కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ రాష్ట్రంలోని మొత్తం 81 450 మంది వైద్యులలోనూ 16,334 మంది మాత్రమే మహిళావైద్యులని అన్నారు.

ప్రభుత్వ సర్వీసులోవున్న 4 వేలమంది డాక్టర్లలో వెయ్యిమంది మహిళలుంటారని అన్నారు.

అంతర్జాతీయ మహిళాసంవత్సరం సందర్భంగా వైద్యవృత్తిలో విజయాలు సాధించిన మహిళలను గౌరవించడం, సమాజాభివృద్ధికి మహిళా వైద్యులు చేయగల కృషిని గురించి చర్చించడం ఈ సదస్సు ఉద్దేశమని అన్నారు. సదస్సుకు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సన్మానితులకు మెమెంటోలు బహూకరిస్తారు. ఈ సందర్భంగా ఒక సావనీర్‌ను "శిశువుల మనస్తత్వ సమస్యలపై" డాక్టర్ శ్రీమతి జమునాగార్డన్ ఇంగ్లీషులో వ్రాసిన గ్రంథాన్ని ఆవిష్కరింపజేస్తారు.

భువనేశ్వర్ డిసెంబరు 20

ఒరిస్సాలో 58 745 మంది పేదలకు 91 వేల ఎకరాలు పంచారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు 1 70 లక్షల ఎకరాలు పంచాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

క్రీడారంగం

విజయవాడలో అలిండియా వాలీ బాల్ టోర్నమెంట్స్

విజయవాడ, డిసెంబరు 18

వచ్చే జనవరి 4 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు విజయవాడ మునిసిపల్ స్టేడియంలో 3 వ అలిండియా వాలీబాల్ టోర్నమెంట్స్ నిర్వహించబడతాయి 8 పురుషుల జట్లు అయిదు మహిళల జట్లు ఇందులో పాల్గొననున్నాయి

రాజమండ్రిలో షటిల్ పోటీలు

రాజమండ్రి డిసెంబరు 19

జనవరి 1 నుండి 4 వరకు రాజమండ్రి లోని ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్స్ లిమిటెడ్ స్టాఫ్ క్లబ్ ఇన్డోర్ కోర్టులో అంతర్ జిల్లా బాడ్మింటన్ (షటిల్) పోటీలు నిర్వహించబడతాయి.

ఒంగోలు కాలేజీ టీమ్‌కు వాలీబాల్ బహుమతి

ఒంగోలు, డిసెంబర్ 19

ప్రకాశంజిల్లా ఒంగోలులోని నేలం వెంకటేశ్వర్లు, మంగమ్మకాలేజీ ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి కాలేజీటీమ్ల వాలీబాల్ పోటీల్లో ఒంగోలు [illegible] కాలేజీ టీమ్‌కు ప్రథమ స్థానం చీరాల వి ఆర్ యస్ అండ్ వై. ఆర్ యన్. కాలేజీ టీమ్లకు ద్వితీయ స్థానం లభించాయి.

తృతీయ స్థానం మచిలీపట్నం నోబుల్ కాలేజీకి వచ్చింది.



Latest SOVIET BOOKS

	AUTHOR	TITLE	AMOUNT Rs. Ps.
1.	L. I. Brezhnev	The CPSU in the Struggle for Unity of All Revolutionary and Peace Forces	4-00
2.	„	Our Course : Peace and Socialism	1-00
3.	I. Benediktov	Bonds of Friendship	1-00
4.	A. A. Gromyko	Along the Road Charted by the October Revolution-Towards New Victories for Communism and the Cause of Peace	0-15
5.		History of the Soviet Union in Artists' Drawings	0-50
6.		Marxists on Maoism	0-80
7.		Soviet Sport Questions & Answers	0-30
8.		The Individual and the Work Collective	0-25
9.		25 Council for Mutual Economic Assistance	0-40
10.	Noary Simonia	Socialist - Oriented Development and National Democracy	0-30
11		How the Party came into Being	0-35
12.	M. Korolyov, M. Stepichev	Dynasty of Workers	0-45
13.	R. Tuzmuhamedov	How the National Question was Solved in Soviet Central Asia	3-50
14.	N. P. Fedorenko	Optimal Fuctioning System for a Socialist Economy	4-40
15.	Vladimir Mshvenieradze	Ant-Communism today	1-00
16.	V. Solodovnikov V. Bogoslovsky	Non-Capitalist Development An Historical Outline	5-20
17.		From Russian Prose	5-00
18.		The Soviet Way of Life	5-00
19		Soviet Byelorussia	2-60
20.		Soviet Kuban	4-00
21.		Music Education in the Modern World	8-00
22		The Chilean Junta Exposed and Condemned	0-60
23.	M. Shaginyan	Retracing Lenin's Steps	4-00
24		Stronger than death	7-40
25		Russian Language for Foreign Students	2-70
26.		English - Russian Dictionary	6-30

POSTAGE EXTRA

Available with all Leading Book-sellers

PLEASE CONTACT FOR FURTHER PARTICULARS:

VISALAANDHRA PUBLISHING HOUSE,
Eluru Road :: Vijayawada-2

VISALAANDHRA BOOK HOUSE,
Sultan Bazaar :: Hyderabad

బందరు రేవుకు 10 నౌకలు

కేటాయింపు : మంత్రి శ్రీ మునుస్వామి వెల్లడి

బందరు, డిసెంబరు 20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన సిఫార్సుల మేరకు బందరు రేవుకు 10 నౌకలను సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని మత్స్యశాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి నిన్న సాయంత్రం ఒకసభలో తెలియజేశారు

కోస్తా ప్రాంతంలో వాణిజ్యం అభివృద్ధికి ఈ నౌకలు అవసరమని ఆయన అన్నారు.

బందరు రేవు అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి ఆయన వివరించారు

రేడియో

సోమవారం డిసెంబరు 22
శక 1897 ⁂ పుష్య 1

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె).

6.00 వందే మాతరం: 6.10 భక్తి రంజని - ఎస్. పి. రాజశేఖరం కృతులు; 6.55 చైతన్య రథం; 7.15 జానపద గేయాలు; 7.30 చిత్ర సీమ : మహాకవి కాళిదాసు, వాదేవీడు, జయభేరి; 8.30 షేక్ హుస్సేన్ సాహెబ్ : క్లారినెట్; 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ఎస్. ప్రభావతి : గానం; 12.20 హిందీ పాఠం: 1.00 చిత్రసీమ: రామయతండ్రి, గాంధీ పుట్టిన దేశం, రాం-రహీం: 2.10 హైస్కూళ్ళకు; 5.30 సంస్కృత పరిచయం : కేశవపంతుల నరసింహశాస్త్రి; 6.30 బాలవిహార్: 7.45 ఈనాటి విషయం, 8.00 మళ్ళీ విందాం; 9.15 స్పాట్‌లైట్: 9.30 సంగీతోత్సవం (మద్రాసు నుండి): 11.00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కి. హె)

6.00 వందే మాతరం, శుభోదయం ప్రసార విశేషాలు: 6.05 భక్తి రంజని - తిరుప్పావై - సప్తపది, కృష్ణ కర్ణామృతం, నాటియాకలాం,: 6 55 ప్రబోధం: 7.15 జానపద గేయాలు: 7.30 సంగీత శిక్షణ (జానిమర్ల సు): 7.45 పద్యపఠనం: 8.30 ముప్పవరపు విద్యావతి: గానం; 11 45 ఉన్నత పాఠశాలలకు; 1 00 [illegible]: 1.05 చిత్రతరంగిణి; 1.30 ముప్పవరపు విద్యావతి: గానం; 2.10 హైస్కూళ్ళకు; 5.30 సంస్కృత పరిచయం (హైదరాబాదు నుండి) 5.45 కర్ణాటక సంగీతం 6.30 బుర్రకథ; 7.45 హైదరాబాదు వలె; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.40 "దీక్ష" -టి పరిస్థితిపై చిన్న నాటిక; 9.30 సంగీతోత్సవం (మద్రాసునుండి): 11.00 ప్రసార సమాప్తి

మార్కెట్ ధరలు

విజయవాడ. డిసెంబరు 20

విజయవాడ అసిస్టెంట్ డైరెక్టరు ఆఫ్ మార్కెటింగ్ నేడు అందజేసిన 19 12.75 నాటి టోకు ధరలు (క్వింటాల్‌కు సంచి ఖర్చులు, పన్నులు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కుళ్ళు
విజయవాడ (కొత్తవి)	92.00	83.00

బియ్యం

విజయవాడ (పాతవి)	187 00	155.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	140.00	183. 0
రాజమండ్రి	—	—
గుంటూరు	135 00	180 00
	పెసలు	శనగలు
విజయవాడ	123.00	190.00
రాజమండ్రి	140 00	—
గుంటూరు	120.00	160.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	580.00
నంద్యాల	232.50	53 .00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	151.00	144.50
తాడేపల్లి గూడెం	166.00	133.00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	1450.00	1375.00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	225.00	190.00

బొంబాయి

బంగారం స్టాండర్డ్	10 గ్రాములు	640
వెండి	(కేజీ)	1115

పిల్లలు ఆరోగ్యంగా వుండాలంటే పుష్టికరమైన ఆహారాన్నివ్వాలి. అట్లాగే పైరు మొక్కలకు నత్రజని, భాస్వరం, పొటాష్‌లతో కూడిన పోషక పదార్థాలు అందజేయాలి. అప్పుడే పంటదిగుబడులు బాగుంటాయి, రాబడి ఎక్కువౌతుందికూడా.

ప్రస్తుతం ఎరువుల ధరలు పెరిగిపోయిన మాట వాస్తవమే. అందుచేత ఖర్చులు తగ్గించుకోడానికి పైర్లకు యూరియా మాత్రమేవేస్తే సరిపోదాఅని మీలో కొందరు అనుకోవచ్చు. కాని యూరియా మాత్రమే వేస్తే...పైరు మొక్కలలో చీడలు, తెగుళ్ళ నిరోధక శక్తి తగ్గిపోతుంది. అంతేకాదు పైరు నీటి ఎద్దడిని తట్టుకునే శక్తిని కూడా కోల్పోతుంది. భూసారం కూడా క్రమేణా తగ్గి పంటదిగుబడులు క్షీణించిపోతాయి.

భాస్వరం, పొటాష్‌లు వాడినపుడే మొక్కలు నత్రజనిని గ్రహించుకోగలుగుతాయి. ఈ మూడు పోషక పదార్థాలు వాడితే పైరు మొక్కలు బాగా ఎదిగి, అధికరాలుబడి, అధిక లాభాలు వస్తాయి. ఈ విషయాన్ని రుజువుచేసిన పరిశోధనా ఫలితాలను పరిశీలించండి.

వరిపంట

వేసిన పోషక పదార్థాలు	ఎకరాకు దిగుబడి (75 కిలోల బస్తాలు)	ఎకరాకయ్యే సాగుబడి ఖర్చు రూ.	ఎకరాకు రాబడి రూ.
50 కిలోల నత్రజని	20	1080	1500
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం	29	1255	2175
50 కిలోల నత్రజని + 25 కిలోల భాస్వరం + 25 కిలోల పొటాష్	32	1305	2400

పై వివరాలనుబట్టి చూస్తే నత్రజనితోపాటు వరి పైరుకు భాస్వరం పొటాష్‌లను కూడా వేయడంవల్ల అదనంగా అయ్యే ఖర్చు ఎకరాకు రూ. 225/-. అయితే దీనివల్లవచ్చే రాబడి ఒక్క నత్రజనిని మాత్రమేవేస్తే వచ్చిన రాబడికన్నా రూ. 900/- ఎక్కువ. ఇదే విధంగా యితర పైర్లకు కూడా విజయ్ 17-17-17 వాడినట్లయితే అధిక దిగుబడి అధిక లాభాలు పొందవచ్చు.

విజయ్ 17-17-17 లో నత్రజని, భాస్వరం, పొటాష్ పోషక పదార్థాలు సమపాళ్లలో వున్నాయి.

పొటాష్ ఎక్కువగావున్న భూములకు అనువైన ఎరువు విజయ్ 24-24-0.

విజయ్ కాంప్లెక్సులతో బాటు పైరుమీద చల్లడానికి విజయ్ యూరియా చాలా అనువైనది.

విజయ్ ఎరువులనువాడండి — అధిక లాభాలను పొందండి.

VIJAY
MADRAS FERTILIZERS

విజయ్ ఎరువులను గూర్చి విపులంగా తెలుసుకోవాలంటే యీక్రింది చిరునామాకు వ్రాయండి. తగిన సలహాలను, కరపత్రాలను ఉచితంగా మీకు అందజేస్తారు.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతినగర్ కాలనీ
హైదరాబాద్-500 028

MFL-1074

అతిత్వరలో!
మా సంక్రాంతి శుభకానుక!
తానాడింది ఆటగా - పాడింది పాటగా
తనమాటయే తేనెలూలుకు తెలుగువేటగా
తిట్టుకవితలో దిట్టగా తెలుగువారి అదృష్టరేఖగా
వెలసిన చిరకవిరాయని కమనీయ గాథ!

బాలకృష్ణ నటించిన
రామకృష్ణా సినీ స్టూడియోస్ వారి

వేములవాడ భీమకవి

కథ-స్క్రీన్‌ప్లే
యన్.టి.రామారావు బి.ఏ.
దర్శకత్వం
యోగానంద్

ఆడది మగవాడ్ని గుప్పెట్లో కాదమ్మా పెట్టుకోవాల్సింది, గుండెల్లో పెట్టుకోవాలి - మాటలతో కాదమ్మా కట్టేయాల్సింది, మనసుతో కట్టేయాలి - హక్కులకోసం కాదమ్మా పోరాడాల్సింది, బాధ్యతలకోసం పోరాడాలి - బరువు, బాధ్యతలతో బయట తిరిగే మగాడు లక్షా తొంభై సమస్యలతో ఇంట్లో అడుగుపెట్టగానే, ఏమండీ! యింట్లో ఉప్పులేదు, పప్పులేదు, కుర్రాడికి జబ్బు చేసింది, నాకు తల నొప్పి వచ్చింది. మీరు ఎందుకింత ఆలస్యంగా వచ్చారు? దేంతో తిరిగారు అని అడిగితే ఆ మగాడు ఏమవుతాడు? ఆ సంసారం నరకం కాక ఏమౌతుంది. అలాగని మగాడు ఎలా తిరిగినా, దేంతో తిరిగొచ్చినా, దానికి ఆడదే బాధ్యురాలా, అని అడిగితే, అసలు ఆడదే ఆ అవకాశం యివ్వకపోతే - మగాడు దేనితోనైనా ఎలా తిరిగి రాగలడమ్మా - అలా అని తప్పు చేసిన మగవాడ్ని సమర్థిస్తున్నాననుకోకు. నిజాన్ని తెలుసుకోవాలి, సమయం చూసి నిలదీసి అడగాలి. అతని తప్పు అతనే తెలుసుకొని మారేటట్టు చెయ్యాలి - మారకపోతే మారే వరకు ఓపిక పట్టాలి. యింటికీ, యిల్లాలికీ కాదని దేనితోనో తిరిగే మగాడు తిరిగి తిరిగి ఏదో ఒక రోజు కుక్కలా ఆ యింటికి రాకపోడు ఆ యిల్లాలి చేతికూడు తినక పోడు.

నాలుగు వారాలు ఫుల్ - 5 వ వారం

స్వర్గం-నరకం

"స్వర్గం—నరకం" చిత్రంపై-వ్యాసరచన పోటీని నెల్లూరు ఫిలిం (క్లబ్స్) అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నారు. వివరములకు నెఫ్కా—నెల్లూరు వ్రాయండి.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు; ఎడిటర్ : సి. రాఘవాచారి; ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ—520004. R. No. 1138/57